తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

30-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 210 పేజీలు :12 వెల : 5.00



ముంబయి...

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి ముంబయిలోని దాదర్ రైల్వే స్టేషన్ సహా నగరంలోని అధికశాతం ప్రాంతాలు వరద ముంపులోకి జారిన దృశ్యం



హైదరాబాద్..

మంగళవారం హైదరాబాద్‌లో పలుమార్లు కురిసిన భారీ వర్షానికి ట్యాంక్‌బండ్ ప్రాంతం తడిసి ముద్దయిన దృశ్యం

గల్ఫ్ నుంచి తలాక్


ఆడపిల్ల పుట్టిందని ఓ భర్త దుర్మార్గం

'సుప్రీం' నిషేధించినా ఆగని తలాక్

అత్తమామలు, ఓ మంత్రగాడి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ముస్లిం మహిళలకు ఊరట కలిగిస్తూ ట్రిబుల్ తలాక్‌ను సుప్రీం కోర్టు నిషేధించినా వారి కష్టాలు ఇంకా ≫2


ఆసుపత్రుల్లో మీ కిడ్నీలు పదిలమేనా?



హైదరాబాద్‌లో పేట్రేగుతున్న మెడికల్ మాఫియా

అక్రమ ఔషధ పరీక్షలు, సరోగసి స్కాం సద్దుమణగక ముందే..

విదేశీయుల సహకారంతో కిడ్నీ రాకెట్ వెలుగులోకి



కాంటినెంటల్ ఆసుపత్రిపై కేసు నమోదుతో వెలుగు చూసిన విస్తుపోయే వాస్తవాలు

2014 కిడ్నీ రాకెట్‌లో శ్రీలంక వైద్యుల పాత్రపై ఎటూ తేల్చని పోలీసు శాఖ

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మెడికల్ మాఫియాకు కేరాఫ్‌గా మారుతోంది. ఇటీవల వెలుగు చూసిన అక్రమ ఔషధ పరీక్షలు, సరోగసి స్కాం వ్యవహారం ఇంకా సద్దుమణగకముందే తాజాగా కిడ్నీ రాకెట్‌కు సంబంధించి మరో గోల్‌మాల్ వెలుగు చూసింది. నగరంలోని పేరెన్నిక గల ఆసుపత్రుల్లో ఒకటిగా వున్న కాంటినెంటల్ ఆసుపత్రిలో అక్రమంగా మూత్ర పిండాల మార్పిడి జరిగినట్లు అందులో పనిచేసిన ఓ వైద్యుడే పోలీసులకు ఫిర్యాదు చేయడ ంతో దీనిపై కేసు నమోదయ్యింది. కాగా 2014లో హైదరాబాద్‌లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్‌కు తాజాగా కంటినెంటల్ ఆసుపత్రిలో రట్టయిన అక్రమానికి సంబంధం వుందని పోలీసులు అనుమానిస్తూ ఆ దిశగా విచారణ చేబట్టారు. తాజాగా బట్టబయలైన కిడ్నీ రాకెట్ వ్యవహారంలో ధాతలతో పాటు అవయవ మార్పిడి చేసుకుం టున్న వారు కూడా విదేశీయులే వుండడం గమనార్హం. మరోవైపు మూడేళ్ల నాటి మూత్ర పిండాల రాకెట్ కేసులో నిందితులుగా వున్న శ్రీలంక వైద్యుల పాత్రపై పోలీ సుల పాత్రపై పోలీసులు ఇంకా ఎటూ తేల్చక పోవడం విశేషం. హైదరాబాద్ నగరం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం ఎలావున్నా అన్ని రకాల నేరాలు మాత్రం ఇక్కడే ఎక్కువగా జరుగుతుండడం ఆందో ళన కలిగించే అంశంగా చెప్పాలి. ఇతర నేరాల విషయం ఎలావున్నా మెడికల్ మాఫియా హైదరాబాద్‌లో రెచ్చి పోతుండడం, ఇందుకు కొందరు వైద్యులు, వైద్యరంగ నిపుణులు ≫2

మండలానికో రిజిస్ట్రార్



మంగళవారం ప్రగతిభవన్‌లో రెవెన్యూశాఖపై సమీక్ష నిర్వహించిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు మహమూద్ అలీ, హరీష్, పోచారం తదితరులు

కొత్త వాటిల్లో ఎమ్మార్వోకే అదనపు రిజిస్ట్రార్ బాధ్యతలు

భూ రికార్డుల ప్రక్షాళనపై 31న కలెక్టర్ల సమావేశం

ఇక భూ వివాదాలపై కలెక్టర్ కోర్టు ఒక్కటే..!

రెవెన్యూ అంశాలపై ప్రగతి భవన్‌లో కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29: భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరగాల్సి న కార్యక్రమాలపై మార్గనిర్దేశనం చేసేందుకు ఈనెల 31న జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించాలని టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశం రోజంతా కొనసాగుతుంది. సెప్టెంబర్ 1 నుంచి రైతు సమన్వయ కమిటీల నియామకం జరగాలని, సెప్టెంబర్ 15 నుంచి భూరికార్డుల పరిశీలన ప్రారంభించాలని చెప్పారు. భూరికార్డుల ప్రక్షాళన, రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులు, పహాణి పత్రాల్లో మార్పులు, రిజిస్ట్రేషన్ విషయంలో సంస్కరణలు తదితర అంశాలపై విధి విధానాలకు ≫2



వరల్డ్ నంబర్ వన్ నా లక్ష్యం

-పివి సింధు

త్వరితగతిన 'సీతారామా'

డిసెంబర్ నాటికి ఉదయసముద్రం

-మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ ఆగస్టు 29, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ≫2

ఇంటర్మీడియెట్ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: నగరంలోని ఓ కార్పొరేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి హాస్టల్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో మృతిడి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు కాలేజిలో చదువుతున్న నాగసాయి మృతికి కాలేజి యాజమాన్యమే కారణమని బంధువులు ఆరోపించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.







సబ్సిడీతో రైతులకు యంత్రాలు

మంత్రి పోచారం

హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రైతులకు వ్యవసాయ యంత్రాలను సబ్సిడీ ధరలపై అందిస్తామన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బిస్వాపూర్ పాఠశాలలో అదనపు తరగతి గదులు, గ్రామ పంచాయితీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యంత్రీకరణకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులకు సబ్సిడీతో యంత్ర పరికరాలను అందిస్తున్నామని తద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులను సాధించవచ్చని చెప్పారు. రైతులు అప్పులు ఊబి నుండి బయటపడాలన్నారు. రాష్ట్రంలో 10,800 రెవెన్యూ గ్రామాలను 3,600 యూనిట్లుగా విభజించి సెప్టెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకూ గ్రామ రైతు సమన్వయ సంఘాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు ప్రతీ సమన్వయ సంఘంలో 1/3 వంతు మహిళలు ఉంటారన్నారు. సెప్టెంబర్ 10నుండి 14లోపుగా మండల రైతు సమన్వయ సంఘాలను ఏర్పాటు చేస్తామని వివరించారు.

త్వరితగతిన 'సీతారామా'

ఉదయసముద్రం ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో అధికారులతో ఈ రెండు ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. 6లక్షల ఎకరాలకు సాగునీరందించాలని చేపట్టిన సీతామారామా పనులు ఆశించినంత వేగంగా జరగకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మలతో కలిసి ఈ ప్రాజెక్టుపై సమీక్ష జరిపిన ఆయన మరో 15రోజుల్లో మరోసారి సమీక్ష జరుపుతానని తెలిపారు. మొత్తం 8 ప్యాకేజీలలో ప్రస్తుతం మూడు ప్యాకేజీల పనులే ప్రారంభం అయ్యాయని, మిగిలిన 5 ప్యాకేజీల పనులను కూడా వెంటనే అగ్రిమెంట్ చేసుకుని ప్రారంభించాలన్నారు. రెండు పంప్ హౌజ్‌ల్లో ఒక దాని పనులే ప్రారంభం అయ్యాయని మరో దాని పనులు మొదలుపెట్టాలన్నారు. మూడు పంప్‌హౌజ్‌ల పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ప్రణాళిక రూపొందించి 15రోజుల్లోగా తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. డిజిపిఎస్ సర్వేను 10రోజుల్లో పూర్తిచేయాలని చెప్పారు. భూసేకరణ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోషిని ఆయన కోరారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అటవీ, పర్యావరణ అనుమతులను పొందాలని సలహాదారు సుధాకర్‌ను ఆదేశించారు. 13వ కిలోమీటర్ నుంచి 30కి.మీ.వరకు కెనాల్స్ తవ్వకాల కోసం వన్యప్రాణి పరిరక్షణ బోర్డు ద్వారా అనుమతి తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అటవీ భూమిని సేకరించినప్పుడు ప్రత్యామ్నాయ భూమిని కూడా వెంటనే అటవీశాఖకు స్వాధీనం చేయాలని చెప్పారు. 24గంటల పాటు నిర్విరామంగా పనిచేస్తేనే ఉదయసముద్రం ప్రాజెక్టు డిసెంబర్ నాటికి పూర్తవుతుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలన్నారు. డిసెంబర్ నాటికి పూర్తి చేసి 50వేల ఎకరాలకు దీని ద్వారా సాగునీరందించాలని చెప్పారు. దీని ద్వారా 60 చెరువులను నింపాలన్నారు. డిండి బ్యాలన్స్ రిజర్వాయర్, పెండ్లిపాకల రిజర్వాయర్ పనులను ఆయన సమీక్షించారు.



మంగళవారం పట్టాలు తప్పిన దురంతో ఎక్స్‌ప్రెస్ దృశ్యం

పట్టాలు తప్పిన దురంతో

నాగపూర్- ముంబై ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం

ఇంజన్ సహా పట్టాలు తప్పిన 9 బోగీలు

చిన్న చిన్న గాయాలతో బైట పడ్డ ప్రయాణీకులు

ముంబై, ఆగస్టు 29: గత 10 రోజులుగా జరిగిన మూడు వరుస రైలు ప్రమాదాలు మరువక ముందే తాజాగా మంగళవారం తెల్లవారు ఝామున నాగపూర్- ముంబైల మధ్య నడిచే దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఇంజనుతో పాటు తొమ్మిదికోచ్‌లు ముంబైకి వెళ్లే వాసిద్, ఆశంగావ్ మధ్య ఉదయం 6.30 నిమిషాలకు పట్టాలు తప్పాయని రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే రెస్క్యూ టీంలతో పాటు రైల్వేకి చెందిన పలు అబులెన్స్‌లు ఘటనా స్థలాన్ని చేరుకున్నట్లు అధికారులు వివరించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణీకులు చిన్నచిన్న గాయాల పాలయ్యారని వీరందరినీ సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయించామని చెప్పారు. రైలు పూర్తిగా నిలచి పోవటంతో ప్రయాణీకులకు అసౌకర్యం కలుగకుండా, బస్సు మార్గం ద్వారా వారి ప్రాంతాలకు పంపినట్లు చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఆపరేషన్ మాన్యువల్స్

నీటిపారుదల, మిషన్ భగీరథ సమన్వయంపై కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఆపరేషన్ మ్యాన్యువల్స్ రూపొందిం చాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు ద్వారా ఏ ప్రాంతం నుంచి ఎన్ని నీళ్ల మిషన్ భగీరథకు ఉపయోగిస్తారో మదింపు చేయాలని, రాష్ట్రం యూనిట్‌గా గుర్తించి యావత్ తెలంగాణ అవసరాలను తీర్చడం కోసం 'డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల నుంచి ఏ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఎన్ని నీళ్ల కావాలో లెక్కలు వేసి, వాటి వినియోగానికి సంబం ధించి 'పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కోరారు.వ్యవసాయం, నీటిపారుదల, మిషన్ భగీరథ,రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్షా సమావేశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళవారం ప్రగతి భవన్‌లో నిర్వహిం చారు. గోదావరి,కృష్ణా నదుల ద్వారా అందుబాటులోకి వచ్చే జలాలను మంచినీరు,సాగునీరు, విద్యుత్,పారిశ్రామిక అవస రాల కోసం సమర్థంగా వాడుకునే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి పలు సూచనలు చేశారు.

'గోదావరి, కృష్ణా నదులపై అనేక ప్రాజెక్టులు కడుతున్నాం, ఈ రెండు నదుల నీటితో రైతులకు సాగునీరు అందించడంతో పాటు మంచినీరు పరిశ్రమలకు నీరు, విద్యుత్ ఉత్పత్తికి నీరు సరఫరా చేస్తున్నాం. ఈ నేపథ్యంలో తెలంగాణలోని ప్రాజెక్టుల వారీగా కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ తయారు చేయాలి. ప్రాజెక్టు నుంచి సాగునీరు ఎంతివ్వాలి? మంచినీరు ఎంతివ్వాలి? విద్యుత్ కేంద్రాలకు ఎంత నీరు ఇవ్వాలి? పరిశ్రమలకు ఎంతివ్వాలి? అనే విషయాల్లో స్పష్టత ఉండాలి. ప్రాజెక్టుల్లో నీరు చేరిన దాన్ని బట్టి కూడా ప్రాదాన్యతలను నిర్ణయించి నీటి విడుదల జరపాలి. దీని కోసం ప్రత్యే ్యక విధానం అమలు చేయాలి. కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ వెంటనే తయారు చేయాలి. నీటి విడుదలకు సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర రాజధాని నుంచి వచ్చే సూచనలు,ఆదేశాలను పరిగణలోకి తీసుకోవాలి. మిషన్ భగీరథ అధికారులు కూడా ఏ ప్రాజెక్టు నుంచి ఎన్ని నీళ్లు తీసుకుంటున్నాము? ఏఏ ప్రాంతాలకు ఎక్కడి నుంచి నీరు సరఫరా చేస్తున్నాము? అనే విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. సాగునీటి ప్రాజెక్టుల నుంచి వాడుకునే నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని బట్టి వ్యవహరించేందుకు డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఫర్ తెలంగాణను నెలకొల్పాలి. ఇదే విధంగా పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను కూడా ఏర్పాటు చేయాలి. వారు కూడా ఏ ప్రాజెక్టు నుంచి ఏ విద్యుత్ కేంద్రానికి ఎన్ని నీళ్లు కావాలో? అవి ఎలా పొందాలో? స్పష్టమైన అంచనాకు రావాలి. పరిశ్రమలకు కూడా ఇదే విధమైన ఏర్పాటుండాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు. నీటిపారుదల, మిషన్ భగీరథ, విద్యుత్, పరిశ్రమల శాఖల అధికారులు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకుని నదీ జలాల వాడకంపై అవగాహనకు రావాలని సిఎం ఆదేశించారు.

'ప్రాజెక్టుల నీటిలో మంచినీటికి అధిక ప్రాధాన్యమిస్తాం. ఇందుకోసం అన్ని రిజర్వాయర్లలో 10శాతం నీటిని మంచినీటికి రిజర్వు చేశాం. ఈ నీటిని సమర్థంగా వాడుకోవాలి. వచ్చే ఏడాది నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అందుబాటులోకి వస్తాయి. కాళేశ్వరం ద్వారా పాత వరంగల్, కరీంనగర్, మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,నల్లగొండ, ఖమ్మం,రంగారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందుతుంది. కాబట్టి మిషన్ భగీరథ అధికారులు రెండు రకాల ప్రణాళికలను సిద్దం చేసుకోవాలి.' అని సిఎం సూచించారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు మంచినీటి సరఫరా కోసం ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులను ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్‌కు నీటిని వదలాలని, నాగార్జునసాగర్ నుంచి అక్కంపల్లి ద్వారా ఉదయ సముద్రానికి నీరు వదిలి నల్లగొండ జిల్లాకు మంచినీరివ్వాలని నీటిపారుదల శాఖమంత్రి హరీష్‌రావు, ఈఎన్సీ మురళీధర్ రావును ఆదేశిం చారు. సింగూరు నుంచి హైదరాబాద్‌కు అక్కంపల్లి నుంచి ఉదయ సముద్రానికి మంగళవారం రాత్రి నుంచే నీటి విడుదల జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, మంత్రులు తన్నీరు హరీష్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె జోషి, బిఆర్ మీనా, ముఖ్యకార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు, సీనియర్ అధికారి వాకాటి కరుణ, నీటిపా రుదల ఈఎన్సీ మురళీధర్, సిఎంఓ అధికారులు పాల్గొన్నారు.

మండలానికో రిజిస్ట్రార్

తుది రూపం ఇచ్చి కలెక్టర్ల సమావేశంలో వెల్లడించాలని సిఎం చెప్పారు. అదే రోజు(31న) హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయాధికారుల సమావేశం జరుగుతుంది.భూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాలు, రైతు సమన్వయ సమితిల నిర్మాణం,రైతు వేదికల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరు గుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభోపన్యాసం చేస్తారు. ఇదిలా ఉండగా, వ్యవసాయ భూముల రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఉన్నత స్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. మండలా నికో రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి,రెవెన్యూ కారా ్యలయాల్లో ఐటీ అధికారుల నియామకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటిపారుదల,మిషన్ భగీరథ,రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్షా సమావేశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళవారం ప్రగతి భవన్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రతి మండలానికో రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్‌ను ఆదేశించారు.

ఇప్పటికే ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రార్లను యధావిధిగా కొనసాగిస్తూ రిజిస్ట్రార్ కారా ్యలయాలు లేని మండలాల్లో కొత్తవి నెలకొల్పాలని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసే రిజిస్ట్రార్ కార్యాలయాలకు రిజిస్ట్రార్లుగా మండల రెవెన్యూ అధికారికే అదనపు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. అవినీతికి, జాప్యానికి ఏమాత్రం అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ విభాగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలోనే రిజి స్ట్రార్ కార్యాలయం ఉండటం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కోర్ బ్యాంకింగ్ విధానం లాగానే ఇకపై భూముల రిజిస్ట్రేషన్లు,క్రయ విక్రయాల వివరాలన్నీ ఇకపై ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అవుతాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కారా ్యలయాల్లో భూ రికార్డుల నిర్వహణ కోసం, కోర్ బ్యాంకింగ్ తరహాలో భూముల క్రయ విక్రయాల వివరాల నమోదు వెయ్యి మంది ఐటీ అధికారులను నియమించాలని సిఎం ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన రోజే మ్యుటేషన్ కూడా పూర్తి కావాలన్నారు.

'గతంలో భూమి శిస్తు వసూలు చేసే వారు, దానికి అనుగుణంగా పహాణీలు తయారు చేశారు. కానీ ఇప్పుడు భూమి శిస్తు వసూలు చేయడం లేదు. పైగా ప్రభుత్వమే ఎకరాకు రూ.8వేల చొప్పున పెట్టుబడి ఇస్తున్నది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం పహాణీలో ఉన్న 31 కాలమ్స్ అవసరం ఉందా లేదా అనే ఆలోచన చేయాలి. కేవలం రైతుల ఖాతాల వివరాలు మాత్రమే ఉంచి, మిగతావి తొలగిస్తే సరళంగా ఉంటుంది. గ్రామాల వారీగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ భూము లు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న భూముల రికార్డులను ప్రత్యేకంగా నిర్వహించాలి. భూ వివాదాలకు సంబంధించి కూడా ఇన్ని కోర్టులు అవసరం లేదు.

కలెక్టర్ కోర్టు ఒక్కటే ఉండాలి. మిగతావి రద్దు చేయాలి, పట్టాదారు పాస్ పుస్తకాల్లో, పహాణీల్లో వాడే భాష సరళంగా, అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. అర్థం కాని పదాల బదులు అందరికీ అర్థమయ్యే తెలుగు భాషను వాడాలి, పహాణీలను కంపూ ్యటర్లో డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు ఉండాలి. వ్యవసాయ శాఖకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రత్యేకమైన బడ్జెట్ రూపొందిస్తున్నాం. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి, విధి విధానాల ఖరారు చేయాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు.

వారం - వర్జ్యం

30-8-2017 బుధవారం

హేవళంబి నామ సంవత్సరం

దక్షిణాయనం, భాద్రపదమాసం శుక్లపక్షం

నవమి తె. 4.11

జ్యేష్ఠ రా. 2.19

రా. మ. 12.00-1.30

వ. ఉ. 5.57-7.43

వర్జ్యం లేదు

గల్ఫ్ నుంచి తలాక్

తీరడం లేదు. కేవలం మూడుసార్లు తలాక్ అని చెబుతూ ముస్లిం మహిళలకు వారి భర్తలు ఉన్న పళంతా విడాకులు ఇస్తున్న దాష్టికం హైదరాబాద్‌లో ఇంకా కొనసాగుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. గర్భవతిగా వున్న తన భార్యకు కొడుకు పుట్టాలని ఓ మూర్ఖపు భర్త మంత్రగాడి వద్దకు పంపి తాంత్రి వైద్యం చేయించినా కూడా కుమార్తె పుట్టడంతో తలాక్ పేరిట విడాకులు ఇచ్చాడు. ఈ క్రమంలో ఆ మహిళను అత్తమామలతో పాటు ఇతర కుటుంబ సభ్యులు వేధించగా బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా అందరిపై కేసులు నమోదు చేసిన పోలీసు అత్తమామలతో పాటు మంత్రగాడిని కటకటాల్లో నెట్టడంతో పాటు దుబాయ్‌లో వున్న భర్తను ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు చేబట్టారు. దక్షిణ మండల డిసిపి సత్యనారాయణ దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. నాంపల్లికి చెందిన హబీబా ఫాతిమా (19)ను మొగల్‌పురాకు చెందిన మహమ్మద్ మన్సూర్‌తో 2016 ఆగస్టు నాలుగవ తేదీన జరిగింది. వివాహం సమయంలో ఫాతిమా కుటుంబ సభ్యులు అత్తింటి వారికి ఐదు లక్షల రూపాయల కట్నంతో పాటు 10 తులాల బంగారు, 25 తులాల వెండి నగలు ఇచ్చారు. దీని తరువాత మన్సూర్ తన భార్యతో రెండు నెలల పాటు కాపురం చేసి ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. అయితే అతను దుబాయ్ వెళ్లిన తరువాత ఫాతిమా గర్భవతి అని తేలింది. దీని తరువాత ఫాతిమా అత్తమామలు మహమ్మద్ సాదిక్, సమియా సుల్తానాలు అదనపు కట్నం కోసం వేధించసాగారు. మరో పది లక్షల రూపాయల కట్నం తేవాలని కోరారు. లేకుంటే ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఒత్తిడి చేశారు. ఇదే సమయంలో గర్భవతిగా వున్న కోడలు ఫాతిమాను అదే ప్రాంతం లోని మంత్రగాడు షేక్ అబ్దుల్ రహీం (68) వద్దకు తీసుకువెళ్లారు. ఫాతిమాకు కుమారుడు పుట్టాలని సాదిక్, సమియాలు కోరగా మంత్రగాడు అలాగే జరుగు తుందని వారిని నమ్మించి కొంత డబ్బు గుంజి ఫాతిమ తల వెంట్రుకలతో తాంత్రిక పూజలు చేశాడు. అనంతరం నూనె ఇచ్చి ఫాతిమా తలకు కడుపుకు రాయాలని కోరాడు. ఇది నిజమని నమ్మిన ఫాతిమా కుటుంబ సభ్యులు అలాగే చేశారు.



మంగళవారం పోలీసులను ఆశ్రయించిన తలాక్ బాధితురాలు

అయితే గత మే నెల 17వ తేదీన ఫాతిమా ఆడబిడ్డకు జన్మ నివ్వడంతో అత్తింటి వారు ఆగ్రహం చెందారు. ఇదే విషయాన్ని ఫాతిమా భర్త దుబాయ్‌లో వున్న మన్సూర్‌కు చెప్పడంతో అతను హైదరాబాద్‌లోని ఒక న్యాయవాది సహాయంతో తన భార్యకు విడాకులు ఇస్తున్నట్లు నోటీసులు ఇచ్చాడు. దీనిపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన మొగల్‌పురా పోలీసులు ఫాతిమా అత్తమామలు సాదిక్, సమియాలతో పాటు మంత్రగాడు షేక్ అబ్దుల్ రహీంలను మంగళవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో నిందితుడుగా వున్న ఫాతిమా భర్త ను దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. కాగా ఇదే కేసులో ఫాతిమా ఆడబిడ్డలు సాబా, షిబాతో పాటు మరో కుటుంబ సభ్యుడు సైఫ్‌ల పైనా పోలీసులు కేసులు నమోదు చేశారు.

మీ కిడ్నీలు పదిలమేనా?

తమవంతుగా సహకరిస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియాలో అన్ని రకాల వైద్య సేవలు చవకగా వుండడం ఒక ఎత్తయితే హై దరాబాద్‌లో ఇది మరింత చవకగా వుండడం మరో ఎత్తు. ఈ కారణంగానే ఎంతో ముఖ్యమైన గుండె వ్యాధులు, కాలేయ వ్యాధులు, మూత్ర పిండాల వ్యాధులు, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్స్, న్యూరో వ్యాధుల విషయంలో దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌కు మంచి ఆదరణ వుంది. ఈ కారణంతో దేశ విదేశాల ను ంచి ఏటా లక్షలాది మంది హైదరాబాద్‌లో తక్కువ ధరలకు మెరుగైన వైద్యం చేయించుకుంటున్నారు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు వున్న అంశం. రెండవ వై పు వున్న అంశం మెడికల్ మాఫియా ఇష్టా రాజ్యంగా వ్యవహరించడం. మెడికల్ మాఫియా దాష్టికాల గురించి ఎంత చెప్పినా తక్కువగానే వుంటుంది. అక్రమంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు, చట్ట వ్యతిరేకంగా ఔషధ పరీక్షలు, సరోగసి స్కాం ఈ కోవలోకి చెందినవే. మూడు నెలల క్రితం ఔషధ తయారీ కంపెనీ అక్రమంగా జరిపిన పరీ క్షలకు వరంగల్‌కు చెందిన ఓ వ్యక్తి మరణించగా నెలన్నర క్రితం నగరంలో వెలుగు చూసిన సరోగసి స్కాం కారణంగా అద్దె గర్భం దాల్చిన వంద మంది మహిళలు ఇ బ్బందుల్లో పడ్డారు. మెడికల్ మాఫియా చాలాకాలం క్రితమే హైదరాబాద్‌లో పాగా వేసింది. జంట నగరాలలో 2000లోనే అక్రమ కిడ్నీ రాకెట్ వెలుగు చూసింది.

అప్పట్లో నగరంలో పేరు గాంచిన కిడ్నీ మార్పిడి ఆసుపత్రిగా వున్న ఓ బడా ఆసుపత్రిపై అప్పట్లో కేసు నమోదయ్యింది. దీని తరువాత ఇదే క్రమంలో మరిన్ని ఆసుప త్రులపై అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సాక్షాలు సరిగ్గా లేక పోవడంతో నిందితులు సులభంగానే తప్పించుకున్నారు. దీని తరువాత హైదరా బాద్ కేంద్రంగా పలుసార్లు కిడ్నీ రాకెట్ వెలుగు చూసినా ఇవన్నీ చిన్నా చితక కేసులే కావడం గమనార్హం. 2014లో వెలుగు చూసిన ఓ స్కాం దేశ వ్యాప్తంగా సంచల నం రేకెత్తించింది. ముంబాయికి చెందిన ఓ వైద్యుడు దేశ వ్యాప్తంగా అనేక నగరాలకు చెందిన నిరుద్యోగులకు గాలం వేసి వారి కిడ్నీలను కాజేయడం ఇందులోని ము ఖ్యాంశం. ఈ స్కాంకు శ్రీలంక రాజధాని కొలంబో వేదిక కావడం విశేషం. ఇండియాకు చెందిన యువకులను శ్రీలంకకు పర్యాటక వీసాలపై తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను కాజేయడం ద్వారా కిడ్నీ రాకెట్ ముఠా కొత్త రకం నేరానికి తెరలేపింది. నగరానికి చెందిన దినేష్ కుమార్ అనే యువకుడు శ్రీలంకలో కిడ్నీ ఆపరేషన్ చేస్తు న్న సమయంలో చనిపోవడంతో ఈ స్కాం రట్టయింది. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ముంబాయి వైద్యుడితో పాటు పలువురిని అరెస్టు చేశారు. ఇ దే సమయంలో నల్లగొండ, గుంటూరు, ఢిల్లీ, ముంబాయికి చెందిన వంద మంది వరకు నిరుద్యోగులు ఈ మాఫియా చేతిలో ఇరుక్కుని కిడ్నీలు పోగొట్టుకున్నట్లు తేలి ంది. ఇందులో కిడ్నీలు పోగొట్టుకున్న కొందరు ఆ తరువాత దళారులుగా మారి మరి కొందరు యువకులను ఇందులో లాగి వారి కిడ్నీలను కాజేయడంలో కీలక భూ మిక వహించారని పోలీసులు తేల్చారు. ఇలా దళారులుగా వ్యవహరించిన వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ స్కాంలో ఆపరేషన్లు చేసిన శ్రీలంక వై ద్యుల పాత్రపై పోలీసులు ఇప్పటికీ నిర్ధారణకు రాలేక పోవడం విశేషం. ఇండియాలో వున్న వైద్య నిబంధనల ప్రకారం కిడ్నీ మార్పిడి అనేది రక్త సంబంధీకుల మధ్యే జరగాలి. కానీ శ్రీలంకలో ఇలాంటి నిబంధన లేదు. ఎవరు ఎవరికైనా కిడ్నీ ఇచ్చేందుకు వీలుంది. ఈ కారణంగానే 2014 నాటి కిడ్నీ రాకెట్ స్కాంలో అక్కడి వైద్యులను పోలీసులు ఇప్పటి వరకు కనీసం విచారించలేక పోయారు. మనదేశ చట్టాల ప్రకారం అక్రమంత కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసిన శ్రీలంక వైద్యులు నిందితులు. కానీ ఆ దేశ చట్టాల ప్రకారం వారు అమాయకులు. అయినప్పటికీ ఈ ఆపరేషన్లు చట్ట వ్యతిరేకంగా జరిగినవి కావడంతో వీరిపై చర్యలు తీసుకోవాలని అప్పట్లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సమయంలో మరణించిన దినేష్ కుమార్ అనే యువకుడి కుటుంబ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరినా ప్రయోజనం లేకుండా పోయింది.

ఇక తాజా విషయానికి వస్తే శేరిలింగంపల్లిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో ఏడాది క్రితం జరిగిన రెండు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. ఈ ఆసుపత్రిలో గతంలో పనిచేసి ఇప్పుడు బయటకు వచ్చిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ అనే వైద్యుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాంటినెంటల్ ఆసుపత్రికి చెందిన ము గ్గురు వైద్యులపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. తన సంతకం ఫోర్జరీ చేసి విదేశీయులకు అక్రమంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రక్త సంబంధీకులుగా చూపుతూ ఇద్దరికి జరిగిన ఈ కిడ్నీ మార్పిడిలు వాస్తవానికి తప్పుడుగా జరిగాయని వారంతా వేరు వేరు దేశాలకు చెందిన వారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో ఇలాంటివి జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హైదరాబాద్‌లో జరిగిన అక్రమ కిడ్నీ రాకెట్‌లో ధాతలు, వాటిని స్వీక రించిన వారు భారతీయులే వుండగా తాజాగా ఈ తరహా స్కాంలో రెండు వైపుల నుంచి విదేశీయులే వుండడం పోలీసులను అయోమయానికి గురిచేసింది. ఈ కేసు ను విచారించాలంటే ధాతలు, వాటిని స్వీకరించిన వారి దేశాలకు వెళ్లాల్సి వుంటుంది. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం వీరంతా బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికాకు చెందిన వారుగా చెబుతున్నారు. దీనిపై పోలీసుల విచారణ జరుగుతోంది. కాగా కాంటినెంటల్ ఆసుపత్రిలో జరిగిన అక్రమ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ 2014లో వెలు గు చూసిన కిడ్నీ రాకెట్‌కు సంబంధం వుండి వుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్‌ను నడిపింది అప్పటి స్కాంలో కీలక పాత్ర వహించిన ముంబాయికి చెందిన వైద్యుడేనని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై త్వరలో అన్ని విషయాలు తేలిపోనున్నాయి. కాంటినెంటల్ ఆసుపత్రిలో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ తర హాలో నగరంలోని మరిన్ని ఆసుపత్రుల్లో ఇటువంటివి జరుగుతుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. దీనిపైనా పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:116 DrawDate on:29/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 843352
2nd Prize Rs.7,000/- 25570
3rd Prize Rs.3,500/-
03789 06508 11756 18796 27165
28572 37167 69122 70661 92492
4th Prize Rs.200/-
2180 2360 2440 2563 3919 5387 6096
7287 9707 9750
5th Prize Rs.100/-
0076 1928 3631 4191 5006 5369 7018
8304 9353 9378
6th Prize Rs.50/-
0330 2135 2790 4062 5772 6996 8615
0397 2218 2808 4126 5956 7041 8636
0418 2222 2930 4422 5976 7045 8660
0897 2231 2957 4786 6052 7067 8675
1062 2477 3008 4876 6105 7222 9016
1163 2543 3037 4900 6131 7247 9347
1281 2569 3039 5060 6274 7364 9363
1359 2611 3180 5064 6389 7380 9603
1463 2631 3251 5177 6423 7404 9752
1713 2644 3254 5182 6466 7531 9916
1791 2663 3321 5309 6480 7635
1918 2721 3346 5368 6509 7739
1921 2732 3775 5579 6714 7797
2009 2741 3809 5634 6789 7987
2048 2788 3934 5710 6931 8579

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 495696
2nd Prize Rs.7,000/- 75347
3rd Prize Rs.3,500/-
07173 12802 20990 31401 51017
53527 55571 70709 79316 94337
4th Prize Rs.200/-
0226 1716 3662 4761 6842 7323 8045
8294 8832 9306
5th Prize Rs.100/-
2535 3874 4099 4739 5413 6290 6610
6799 7516 8883
6th Prize Rs.50/-
0304 1690 3651 4558 6007 7383 8576
0341 1767 3655 4661 6127 7421 8605
0382 2086 3656 4693 6340 7449 8914
0529 2236 3716 4714 6458 7620 9124
0676 2275 3735 4776 6485 7694 9234
0686 2353 3896 4950 6739 7708 9385
0692 2416 3928 5063 6877 7783 9556
0885 2475 4019 5079 6919 7793 9802
0944 2480 4212 5162 6929 7896 9917
0963 2622 4215 5271 6948 7944 9976
1092 2635 4342 5371 7200 8083
1392 2823 4376 5444 7230 8176
1529 2891 4392 5587 7332 8240
1574 3068 4535 5644 7362 8268
1629 3081 4542 5760 7378 8392

ROSA DEER SUPER TUESDAY
Draw No:116 DrawDate on:29/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 408656
2nd Prize Rs.7,000/- 71124
3rd Prize Rs.3,500/-
04179 07648 19551 20046 27121
34610 42443 65149 97694 99556
4th Prize Rs.200/-
0350 2365 3275 3499 3636 5407 6178
6295 7152 9310
5th Prize Rs.100/-
0838 0978 1703 2345 2811 3437 5620
5860 7397 7445
6th Prize Rs.50/-
0121 1398 3056 4656 5859 7119 8725
0169 1472 3160 4679 5918 7438 8852
0294 1624 3439 4697 5971 7469 8899
0302 1658 3465 4807 5997 7504 8937
0374 1680 3608 4882 5998 7589 9177
0454 1762 3742 4915 6060 7693 9214
0497 2042 3992 5137 6136 7702 9304
0597 2062 4014 5156 6220 7760 9308
0682 2199 4042 5194 6228 7809 9531
0690 2225 4114 5262 6237 7905 9869
0840 2347 4261 5425 6314 7921
0940 2357 4366 5447 6359 8276
1095 2491 4457 5527 6656 8427
1119 2718 4590 5717 6696 8473
1207 2995 4649 5723 6882 8510

DEER SERIES
1st Prize Rs.10,000/- D 589000
2nd Prize Rs.7,000/- 67904
3rd Prize Rs.3,500/-
04074 05901 07346 57641 62341
63517 65780 79488 84395 85575
4th Prize Rs.200/-
0593 0828 1016 1094 1859 1972 2668
5069 6092 6767
5th Prize Rs.100/-
2610 3146 4959 5872 6388 6409 7302
8710 8807 9217
6th Prize Rs.50/-
0008 1464 3044 4321 5602 7416 8778
0084 1474 3113 4344 5847 7425 8803
0148 1667 3170 4498 5851 7428 8829
0149 1696 3196 4563 5902 7777 8887
0177 1789 3232 4578 5982 7912 9196
0247 1988 3398 4735 6093 7982 9235
0484 2154 3569 4743 6206 7994 9263
0550 2197 3627 4890 6256 8147 9356
0646 2369 3759 5142 6285 8166 9642
0784 2612 3827 5375 6291 8171 9697
0809 2653 3890 5382 6532 8216
1172 2664 3918 5505 6624 8548
1211 2798 3939 5543 6727 8603
1215 2924 3965 5548 6791 8749
1234 2955 4280 5561 7253 8752

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:116 DrawDate on:29/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 616008
2nd Prize Rs.7,000/- 31273
3rd Prize Rs.3,500/-
20185 21700 29090 33079 34953
43152 82601 84730 96557 98055
4th Prize Rs.200/-
0066 2391 2551 2853 4185 5878 6963
9087 9465 9810
5th Prize Rs.100/-
0450 2363 2770 3948 6211 7442 7684
8317 9275 9401
6th Prize Rs.50/-
0161 2024 4121 5526 6679 8051 8893
0251 2214 4246 5535 6691 8059 9003
0352 2463 4361 5637 6755 8064 9004
0355 2747 4494 5647 7085 8153 9292
0741 2810 4681 5879 7207 8172 9559
0745 3069 4682 6058 7271 8223 9791
0759 3188 4782 6072 7284 8310 9867
0983 3189 4785 6082 7443 8416 9926
1033 3322 4800 6277 7522 8436 9946
1076 3560 4986 6362 7671 8456 9973
1444 3628 5067 6405 7792 8563
1448 3706 5163 6519 7850 8783
1657 3747 5180 6623 7858 8802
1749 3802 5188 6669 7934 8804
1947 4064 5326 6674 8047 8851

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 633806
2nd Prize Rs.7,000/- 48128
3rd Prize Rs.3,500/-
09364 28015 36859 37253 52579
57908 60780 77809 90548 96991
4th Prize Rs.200/-
0050 0586 1457 3190 3411 6957 8251
8534 9043 9798
5th Prize Rs.100/-
0907 2454 3826 4340 5003 5840 6490
6998 7565 8245
6th Prize Rs.50/-
0114 1130 2985 4696 6586 7567 8645
0174 1180 3019 5297 6786 7572 8964
0187 1206 3213 5333 6792 7602 8986
0214 1377 3263 5596 6861 7653 9209
0220 1405 3271 5645 6945 7681 9239
0359 1576 3463 5693 7027 7925 9267
0584 1615 3601 5705 7044 7965 9373
0705 2015 3612 5727 7193 8060 9592
0733 2442 3658 5877 7195 8101 9831
0791 2461 3810 5897 7221 8142 9904
0851 2502 3911 5953 7458 8181
0926 2689 3921 5958 7472 8397
1046 2723 4338 6268 7513 8584
1048 2789 4443 6463 7527 8591
1052 2871 4657 6511 7544 8619

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:116 DrawDate on:29/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 319787
2nd Prize Rs.7,000/- 29921
3rd Prize Rs.3,500/-
03652 05230 08914 19729 32246
65734 66316 71627 72371 74651
4th Prize Rs.200/-
0744 2456 2585 2737 3596 5108 6051
6695 8222 9201
5th Prize Rs.100/-
0827 1787 3084 4033 4814 7439 7634
8015 8669 8672
6th Prize Rs.50/-
0052 1577 3485 4892 6104 7909 9317
0205 1660 3599 4991 6577 7923 9546
0765 1874 3604 5008 6737 8074 9629
0894 2303 3616 5119 6757 8141 9652
0960 2390 3770 5128 6765 8417 9722
0972 2439 3785 5195 6863 8472 9725
0998 2504 3808 5325 6870 8556 9912
1161 2515 3974 5373 7176 8714 9984
1219 2594 3996 5393 7239 8733 9995
1258 2793 4432 5478 7312 8850 9996
1419 2840 4453 5624 7432 8878
1433 3118 4547 5632 7476 8930
1460 3147 4585 5895 7795 9034
1470 3258 4593 5917 7811 9056
1511 3274 4659 6017 7860 9294

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 902927
2nd Prize Rs.7,000/- 10362
3rd Prize Rs.3,500/-
04660 19110 25364 30859 34726
43864 47212 72708 75650 77825
4th Prize Rs.200/-
0391 1007 1914 4673 4846 7031 7587
8162 8200 9008
5th Prize Rs.100/-
1249 1363 1788 1810 1860 3703 3977
5080 6708 8316
6th Prize Rs.50/-
0057 1394 3032 4537 6283 7344 8688
0098 1508 3181 4560 6386 7550 8779
0118 1510 3318 5037 6477 7554 8823
0308 1585 3509 5066 6482 7603 8827
0331 1654 3578 5126 6607 7618 9080
0526 1751 3659 5285 6720 7683 9376
0564 2013 3753 5409 6729 7868 9439
0681 2185 3778 5594 6756 7883 9470
0884 2215 3931 5687 6894 7903 9564
0904 2242 4078 5790 6897 8206 9582
0913 2651 4254 5870 6899 8235
1045 2658 4319 5883 7148 8498
1170 2756 4386 5951 7269 8633
1188 2779 4398 5964 7278 8648
1216 2921 4440 6138 7298 8654

సెప్టెంబరు 1 నుంచి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా

లక్ష్మణ్ తెలంగాణ విమోచన యాత్ర

పోస్టర్‌ను విడుదల చేసిన కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు, ఇతర బిజెపి నేతలు



తెలంగాణ వ్యాప్తంగా లక్ష్మణ్ జరప తలపెట్టిన తెలంగాణ విమోచన యాత్ర పోస్టర్‌ను మంగళవారం విడుదల చేస్తున్న కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు, తదితర నేతలు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 1 నుంచి 'తెలంగాణ విమోచన యాత్ర'ను చేపడుతున్నారు. 1న ఉదయం 9 గంటలకు బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ దేవాలయంలో పూజ అనంతరం, 11 గంటలకు ఆర్టీసీ కళ్యాణ మండపంలో సదస్సు, 3 గంటలకు అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, 4 గంటలకు ఉప్పల్లో స్వాగత ర్యాలీ ప్రారంభమై అన్నోజీగూడ వరకు సాగి.. భువనగిరిలో బస చేస్తారు. ఈ యాత్ర సెప్టెంబరు 7 వరకు మహబూబ్‌నగర్‌లోని అప్పంపల్లిలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఆ యాత్ర పోస్టర్‌ను మంగళవారం బిజెపి ఎల్‌పి నాయకుడు కిషన్‌రెడ్డి, మండలిలో పక్షనేత ఎన్. రాంచందర్‌రావు, సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి, బిజెపి తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆచారి తదితర నాయకులు మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈయాత్ర వివరాలను వెల్లడించారు. తొలుత కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకాక ముందే తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేసిందని గుర్తు చేస్తూ..నేటి సిఎం కేసిఆర్ నాడు కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించకపోతే ఆపార్టీని తెలంగాణ ఎమ్మెల్యేలు విడవాలని సూచించారని పేర్కొన్నారు. కేసిఆర్ ఇచ్చిన మాటను ఎందుకు మార్చారో చెప్పాలన్నారు. ఎవరి బుజ్జగింపులకు కేసిఆర్ మాట మార్చారో చెప్పాలన్నారు. ఒవైసీ సోదరుల మెప్పుకోసం విమోచన ఉత్సవాలను జరుపుకోమని చెబుతున్నారని, విమోచన దినోత్సవంపై ప్రజలు కేసిఆర్‌ను నిలదీసే రోజు వచ్చిందని..ఖచ్చితంగా సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాము ఖచ్చితంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామని, వచ్చాక విమోచన ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ఈయాత్రను ప్రారంభించి 7న మహబూబ్‌నగర్‌లో ముగిసే విధంగా కొనసాగుతుందన్నారు. రాజాకారుల ఆరాచకాలకు అడ్డాగా మారిన ప్రాంతాలను సందర్శిస్తూ అధ్యక్షుడు పర్యటిస్తారన్నారు. రాష్ట్రంలో ప్రజలు రాజకీయాలకు అతీతంగా మద్దతునివ్వాలని కోరుతున్నామన్నారు. టిఆర్ఎస్ బుజ్జగింపు రాజకీయాలను తొలగించాలన్నారు. కాగా సర్పంచులందరూ టిఆర్ఎస్ కబంధ హస్తాల నుంచి బయటకు వచ్చి సెప్టెంబర్ 17న జాతీయ జెండాలు ఎగురవేయాలని కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈయాత్రకు పూర్తిస్థాయిలో సహకరించాలని, అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. మండలిలో బిజెపి ఫ్లోర్‌లీడర్ ఎన్. రాంచందర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం రాజాకారుల ఆరాచకాలపై నిజాం సర్కా 'గోరీడ' సినిమాపై తీసిన కేసిఆర్ ప్రభుత్వం అడుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రను తెలిపే సినిమాను సెప్టెంబర్ 17 లోపే విడుదలయ్యే విధంగా ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు.

లక్ష్మణ్ విమోచన యాత్ర షెడ్యూల్

సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ప్రారంభం. భువనగిరిలో రాత్రి బస. 2న ఉదయం 8-30 గంటలకు భువనగిరిలో తిరిగి ఈయాత్ర ప్రారంభమై..స్టేషన్ ఘన్‌పూర్, వరంగల్ నగరం, పరకాల, తొర్రూర్, తిరుమలగిరి మీదుగా సాగి సూర్యాపేటలో రాత్రి బస. 3న ఉదయం సూర్యాపేట ప్రారంభమై..రాత్రికి జనగామకు చేరుకుంటుంది. 4న ఉదయం 8 గంటలకు జనగామలో ప్రారంభమై బైరాన్‌పల్లి, సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడకు రాత్రికి చేరుకుంటుంది. 5న వేములవాడలో యాత్ర ప్రారంభమై దాశరథి ఖిల్లా, జైలు సందర్శన, కామారెడ్డి క్రాస్ రోడ్డు మీదుగా సాగి..మేడ్చల్‌లో రాత్రి బస. 6న ఉదయం 8 గంటలకు మేడ్చల్‌లో తిరిగి ప్రారంభమైన యాత్ర గౌరెల్లి, మహేశ్వరం, షాద్‌నగర్ మీదుగా జాలాలనగర్, జడ్చర్ల వరకు సాగి రాత్రి మహబూబ్‌నగర్‌లో బస. సెప్టెంబర్ 7న ఉదయం 8 గంటలకు మహబూబ్‌నగర్‌లో యాత్ర ప్రారంభమై దేవరకద్ర, అప్పంపల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, బహిరంగ సభతో ముగుస్తోంది.

వీసా ఇస్తానని చెప్పి మహిళపై అత్యాచారానికి ప్రయత్నించిన కన్సల్టెంట్ అరెస్ట్

చార్మినార్, ఆగస్టు,29, ప్రభాతవార్త: అనంతపురంకు చెందిన ఓ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తిని చార్మినార్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం అనంతపురంకు చెందిన ఇరవై ఏడేళ్ల మహిళకు భర్త,పిల్లలు కలరు.కాగా మహిళ దుబాయి వెళ్లటానికి పాతబస్తీలో ఉన్న కన్సల్టెంట్ కరీంను సంప్రదించింది.పాతబస్తీ సైదాబాద్ ప్రాంతానికి చెందిన కరీం (32) కన్సల్టెంట్‌గా పని చేస్తున్నాడు.దుబాయితో పాటు ఇతర దేశాలకు వెళ్లె వారికి వీసాలను ఇప్పిస్తుంటాడు.కాగా అనంతపురంకు చెందిన ఓ మహిళకు వీసా ఇప్పిస్తానని కరీం చెప్పి డబ్బులు తీసుకున్నాడు.వీసా తయారు అయ్యిందని రావాలని మహిళకు కరీం ఫోన్ చేసి చెప్పాడు.అతని మాటలు నమ్మిన మహిళ ఈ నెల 25వ తేదీన బస్ దిగి గుల్జార్‌హౌస్ వరకు ఆటోలో వచ్చింది.గుల్జార్‌హౌస్‌లో ఉన్న కరీంను మహిళ కలవగా ఫతేదర్వాజాలోని ఆలీబాగ్‌లో వీసా ఉందని అక్కడకు ఆటోలో వెళదామని నమ్మించాడు.అక్కడకు వెళ్లిన తర్వాత కరీం మహిళపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు.తప్పించుకుని వచ్చిన మహిళ చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.కరీంపై పోలీసులు నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చేప పిల్లల పంపిణీలో భాగస్వాములు కండి

ప్రజాప్రతినిధులకు మంత్రి తలసాని లేఖ

హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమం 30వ తేదీ నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా ఈ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లకు మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మంగళవారం లేఖలు రాశారు. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రంలోని 27 జలాశయాలు, 4,647 మత్స్యశాఖ చెరువులు, 20,391 గ్రామ పంచాయితీ కుంటల్లో ఉచితంగా 69 కోట్ల 66 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి 52 కోట్ల రూపాయల మేర అంచనా వ్యయం అవుతుందని చెప్పారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులతోపాటు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ స్థాయిలోని అధికారులు, మండల అభివృద్ధి అధికారులను భాగస్వామ్యులుగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఆరు నుండి 8 మాసాల వరకూ నీరు నిల్వ ఉండే చెరువలకు చేప పిల్లల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. సంవత్సరం పొడవునా నీరు ఉండే చెరువులు, జలాశయాల్లో 80 నుండి 100 మిల్లీ మీటర్ల సైజుగల కట్ల, రోహు, మ్రిగాల చేప పిల్లలను నేరుగా చెరువు వద్దకే పంపిణీ చేస్తామని వివరించారు. 5 వేల హెక్టార్ల నీటి విస్తీర్ణంకన్నా ఎక్కువగా ఉన్న జలాశయాల్లో మొదటి విడతగా 60 శాతం చేప పిల్లలను సెప్టెంబరు నెలలో, మిగిలిన 40 శాతాన్ని రెండవ విడతగా అక్టోబరు లేదా నవంబరు నెలల్లో తూకం పద్ధతిన లెక్కించి విడుదల చేయబడుతుందని చెప్పారు. ఈ పథకంవల్ల మత్స్యకారుల ఆదాయం పెరిగి వారి జీవనోపాధి పెంపొందించేందుకు వీలుకలుగుతుందన్నారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగి వినియోగదారులకు అందుబాటు ధరల్లో లభ్యమయ్యే వీలుంటుందని మంత్రి తలసాని వెల్లడించారు.

సమష్టి ఉద్యమాలు ఆవశ్యకం

సిద్ధంకావాలని పార్టీశ్రేణులకు సురవరం పిలుపు



మంగళవారం సిపిఐ తెలంగాణ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సురవరం సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సమిష్టి ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఆవశ్యకంగా మారిందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అవినీతిపరులు, అక్రమార్కుల కొమ్ముకాస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ క్విడ్ ప్రోకు పాల్పడుతూ బీజేపీ కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధానాలను చేప డుతూ ప్రతిఫలంగా వారి నుంచి విరాళాలను సేకరిస్తుందని ఆరోపించారు. ఈ మూడేళ్ళ కాలంలో ఒక్క బీజేపీకే 705 కోట్ల విరాళాలు వచ్చినట్లు చెప్పారు. ఇవి లెక్కలో వచ్చిన విరాళాలు కాగా లెక్కకు రానివి వేల కోట్లలో ఉంటాయన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముఖ్దూంభవన్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలను ప్రారంభించిన అనంతరం సురవరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాతో పాటు యూరప్ దేశాల్లోని పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థాలే ఇందుకు నిదర్శమన్నారు. దీనివల్ల ప్రతి యేటా 2 నుంచి 4 శాతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. దీని ప్రభావం ఆసియా, ఆఫ్రికా ఖండాలపై అధికంగా చూపుతుందన్నారు. అమెరికా, యూరప్ దేశాల కారణంగా మానవాళికే ప్రమాదకర పరిస్థితులు ఎదురుకానున్నాయన్నారు. విదేశాల్లో నల్లధనాన్ని దాసిపెట్టిన వారిపై ఎన్డీయే ప్రభుత్వం దన్నుగా నిలుస్తుందన్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా సామ, ధాన, బేధ దండోపాయాలను ప్రయోగించిందని విమర్శించారు. బీజేపీకి మెజార్టీ లేకున్నా సీబీఐ. ఈడీల కేసులతో బెదిరింపులకు దిగారని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన కీలక స్థానాలను తన స్వాధీనంలోకి తెచ్చుకున్న కేంద్రం మతోన్మాద చర్యలను మరింత రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాలతో రైతులు, కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలు సాగుతున్నాయని తెలిపారు. రానున్న కాలంలో వీటి తీవ్రత మరింత పెరిగే అవకాశముందన్నారు. కార్మిక సంఘాలన్ని కలిపి ఐక్య ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయన్నారు. నోట్ల రద్దు మొదలుకొని జీఎస్టీ అమలు వరకు కేంద్రం అనుసరించే ప్రతి విధానాన్ని ఎండగట్టాల్సిన అవసరముందన్నారు. ఇందుకు వామపక్ష, ప్రజా తంత్ర, సెక్యూలర్‌వాదులంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సీపీఐ తన వంతు పాత్రను నిర్వహిస్తుందని తెలిపారు. బీజేపీ అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. సదస్సులు, సెమినార్లు, సభలు, సమావేశాలతో పాటు కరపత్రాల ద్వారా వీటిని ప్రజలకు చేరవేయాలన్నారు. కమ్యూనిస్టులకు ఏ మాత్రం పట్టులేని రాష్ట్రాలు కూడా ఈ తరహా ఉద్యమాలకు వామపక్షాలతో కలిసి వస్తున్నారని తెలిపారు. కేరళలో సీపీఐ జాతీయ మహాసభలను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మార్చిలోగా అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర మహాసభలను పూర్తి చేసుకోవాలని సూచించారు. సీపీఐ నగర కార్యదర్శి ఇటీ.నర్సింహా అధ్య క్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్‌పాషా పాల్గొన్నారు.

డబ్బు, అధికారంతోటే నంద్యాలలో టిడిపి గెలుపు

జగన్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు: ఎమ్మెల్యే నాని



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: డబ్బు, అధికారం, ప్రలోబాలతోనే ముఖ్యమంత్రి నంద్యాలలో గెలిచాడని వైఎస్సార్సీ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. తమనేత వైఎస్ జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని చంద్రబాబు, మంత్రులను ఆయన హెచ్చరించారు. తన సొంతూరు నారావారి పల్లె ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో ఓడిపోయిన చరిత్ర చంద్ర బాబుదని దూయబట్టారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. డేరా బాబాకి గురువు చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు మాదిరే డేరా బాబాబ కూడా ట్రస్టు, పార్టీ, ప్రజాస్వామ్యమని మహిళలను వంచించాడని ధ్వజమెత్తారు. డేరా బాబాకు పట్టినగతే చంద్రబాబుకు పడుతుందన్నారు. తనలాంటోళ్లు వెరైనా లేఖరాస్తే, దానిపై సిబిఐ విచారణ జరిగితే చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు జీవితాంతం జైల్లో ఉంటారన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల ప్రతిపక్షంలో ఉండగా 44 చోట్ల అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయని, మరో రెండుచోట్ల పార్లమెంట్‌కు ఎన్నికలు జరిగాయన్నారు. రెండు ఎంపి స్థానాల్లో డిపాజిట్ కోల్పోయారని, నానా ఎద్దేవా చేశారు. అదేవిధంగా 44 అంసెబ్లీ స్థానాల్లో 21 చోట్ల డిపాజిట్లు పోగొట్టుకున్నారని, 10 చోట్ల మూడో ప్లేస్‌లో ఉన్నారని మిగిలిన స్థానాల్లో 30-40 వేల మార్జిన్‌తో ఓడిపోయిన సంగతిని ఈ సందర్భంగా కొడాలి నాని గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా ఉప ఎన్నికలు జరిగినా అధికార పార్టీకే అనుకూలంగా ఓటువేస్తారని, దీనికితోడు రెండు వేల కోట్లతో నంద్యాలను అభివృద్ధి చేస్తానని చంద్రబాబు జిఓలు ఇచ్చారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో 200 కోట్లు ఖర్చుపెట్టారని, అనే రకాలుగా ప్రజల్ని నాయకులను ప్రలోభపెట్టారన్నారు. 250 మందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చారన్నారు. టిడిపి వచ్చిన తరువాత ఎనిమిది సాధారణ ఎన్నికలు జరిగాయన్నారు. ఎన్‌టిఆర్ ఉన్నప్పుడు నాలుగుసార్లు ఎన్నికలు ఎదుర్కొన్నాయన్నారు. నంద్యాల కౌంటింగ్ అనుకూలంగా వచ్చిన తరువాత గెలిచానంటూ రాష్ట్రానికే ప్రధానైనట్లు సంబరాలు చేసుకుంటారన్నారు. వైఎస్సార్సీకి 40 శాతం ఓట్లు వచ్చాయని, 56 శాతం ఓట్లు వచ్చాయన్నారు.

తప్పుడు బ్యాంకు గ్యారంటీపత్రంతో రూ. 92 లక్షల టోకరా

సిసిఎస్‌కు చిక్కిన కోల్‌కతా మోసగాడు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: తప్పుడు బ్యాంకు గ్యారంటీ పత్రంతో ఓ ప్రైవేటు సంస్థను 92 లక్షల రూపాయలకు టోకార వేసిన మోసగాడి ఉదంతం ఇది. ఈ కేసులో నిందితులుగా వున్న కొందరు ఇప్పటికే అరెస్టవగా మొదటి నిందితుడు తాజాగా పట్టుబడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి మంగళవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని అమీర్‌పేట్‌కు చెందిన క్యోరీ ఓరిమిన్ అనే సంస్థను హర్యాణాలోని గుర్గాంకు చెందిన అలెంజువారి ఇన్‌క్ అనే మరో కంపెనీ తెలివిగా మోసం చేసింది. అలెంజువారి కంపెనీ తరపున సిఓగా చెప్పుకున్న సుమిత్ అగర్వాల్ తన సహచరులైన దీపక్ కుడేసియా, గోవింద్ య శ్వంత్ సాల్గాంకర్ సంజీవ్ కొఠారిలతో కలిసి క్యోరీ ఓరిమిన్ కంపెనీకి ఆరు కోట్ల 66 లక్షల 60 వేల రూపాయల తప్పుడు బ్యాంక్ గ్యారంటీ పత్రాలు ఇచ్చారు. ఈ గ్యారంటీ పత్రాల ఆధారంగా క్యోరీ ఓరిమిన్ అలెంజువారి కంపెనీకి 92 లక్షల రూపాయల నగదును బదిలీ చేసింది. ఈ నగదును సుమిత్ అగర్వాల్‌తో పాటు అతని సహచరులు పంచుకుని పత్తా లేకుండా పోయారు. ఈ ఘటన 2012 మే నెలలో జరగగా బాధిత కంపెనీ దీనిపై అప్పట్లోనే సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా అలెంజువారి కంపెనీపై కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు నిందితుల్లో ముగ్గురిని ఇటీవలే అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసులో ఎ1 గా వున్న సుమిత్ అగర్వాల్‌ను కోల్‌కతాలో అరెస్టు చేశారు. నిందితుడిని మంగళవారం రిమాండుకు తరలించారు.

భారత యాత్రలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి: కైలాష్ సత్యార్థి



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: చిన్నారుల భద్రత కోసం చేపట్టిన భారతయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్‌తో పాటు కోవా ప్రతినిధి ముజర్ హుసేన్, యూత్ ఫర్ బెటర్ తెలంగాణ సంస్థలు సంయుక్తంగా మంగళవారం నిజాం క్లబ్‌లో ఈవెంట్ లాంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈవెంట్ లాంచ్ కార్యక్రమాని కి సత్యార్థి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి చిన్నారులే రేపటి పౌరులన్నారు. వారి రక్షణ బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకోవాలని సూచించా రు. సెప్టెంబర్ 21న కైలాష్ సత్యార్థితో కలిసి హైదరాబాద్‌లో జరగనున్న భారత యాత్రలో పాల్గొనాలని ఎంపీ వినోద్‌కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చిన్నారులపై జరుగుతున్న లైగింగ వేధింపు లు, అక్రమ రవాణా వంటి దురాగాతాలపై చేస్తున్న పోరాటాలకు గుర్తింపుగా నోబెల్ బహుమతిని సత్యార్థి అందుకున్నారని తెలిపారు. పిల్లలపై జరుగుతున్న దారుణాలకు అడ్డుకట్ట వేసి చిన్నారులకు దేశాన్ని సురక్షితంగా మార్చాలని కంకణం కట్టుకున్నారని తెలిపారు. దీని కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చరిత్రలో ఇప్పటి వరకు లేని అతిపెద్ద విప్లవాన్ని తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. చిన్నారుల చిరునవ్వుల్ని చిదిమేయాలని చూసే కర్కోటలకు నుంచి పిల్లలను రక్షించి వారికి ఒక సురక్షితమైన, స్వే చ్ఛాయుత సమాజాన్ని నిర్మించే మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సత్యార్థి చేపట్టిన ఈ యాత్రకు భారతయాత్రగా నామకరణం చేశారని వినోద్‌కుమార్ వివరించారు. సత్యార్థి చేపట్టిన ఈ యా త్రకు మద్దతుగా బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న ప్రొఫెసర్ శాంతాసిన్హాతో పాటు పలువురు నగర ప్రముఖులు ఈవెంట్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనుమానంతో భార్యపై అకృత్యాలు

భర్తను రిమాండ్‌కు పంపిన పోలీసులు



ఘట్‌కేసర్, ఆగస్టు 29, ప్రభాతవార్త: భార్యపై అనుమానంతో అకృత్యాలకు పాల్పడిన భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సీఐ ప్రకాష్ తెలిపారు. అన్నోజీగూడలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ గెయిల్‌లో పనిచేస్తున్న భుక్యా రవి (37) భార్య ప్రియాంకను శారీరకంగా, మానసికంగా వేధించడంతో ఆమె గృహహింస కేసుపెట్టగా విచారణ జరిపి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ కథనం ప్రకారం వివరాలు పకారం... మహాబూబాబాద్ జిల్లా తొర్రూర్‌కు చెందిన అజ్మీరా ప్రియాంకతో వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట్ మండలం నల్లబెల్లి రామచంద్రుతండకు చెందిన భుక్యా రవికి 2008లో వివాహం జరిగింది. కాగా వారికి కొడుకు, కూతురు కలిగారు. రవికి అన్నోజీగూడలోని గెయిల్ కార్యాలయంలో ఉద్యోగం రాగా ఇక్కడ వచ్చి ఉంటున్నారు. ప్రియాంక తొర్రూర్‌లోని తల్లి గారింటి వద్ద కొని నెలల పాటు ఉండి రాగా ఆమెపై అనుమానం వ్యక్తం చేశాడు. ఈక్రమంలో భార్యాభర్తలు తరచూ గొడవ పడుతుండేవారు. భార్య ప్రియాంకను భర్త రవి శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. కుల పెద్దలు పంచాయతీ పెట్టించి వారికి సర్ది చెపా ్పరు. అయినప్పటికి రవి ప్రవర్తనలో మార్పు రాకపోగా రవి ఆమె తలపై రొట్టెలు చేసే కర్రతో దాడి చేయగా 3 కుట్లు పడగా చికిత్స చేయించడంతో తొర్రూర్‌లోని పుట్టింటికి వెళ్లిపోయింది. గత రెండు సంవత్సరాల క్రితం ఆమె ఇద్దరు పిల్లలతో కలసి అక్కడే ఉంటుంది. తొర్రూర్ పోలీస్‌స్టేషన్‌లో రవిపై గృహహింస కేసు పెట్టగా పెద్దల సమక్షంలో చర్చించి భార్యను బాగా చూసుకుంటానని ఆమె తల్లిదండ్రులకు హామీ ఇచ్చి నెలరోజుల క్రితం ప్రియాంక ఇద్దరు పిల్లలను అన్నోజీగూడకు తీసుకు వచ్చాడు. భార్య ప్రియాంకపై అనుమానం పెంచుకున్న రవి మరో వ్యక్తితో తొర్రూర్‌లో సంబంధం ఉందనే నెపంతో వైద్య పరీక్షలు చేయించారు. మూత్రసంబంధ వ్యాధి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. అంతటితో ఆగకుండా భార్య ప్రియాంక సున్నితమైన స్థలంలో రవి చెంచాతో కాల్చి గాయపరిచాడు. దీంతో ఈనెల 24న ప్రియాంక ఇద్దరు పిల్లలతో కలసి కనిపించకుండా పోయింది. దీంతో ప్రియాంక తండ్రి దస్ర ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. ప్రియాంక తమ బంధువుల ఇంటికి వెళ్లి వచ్చి ఈ నెల 27న రాత్రి తిరిగా ప్రత్యక్షమై ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసి గృహహింస కేసు పెట్టింది. బాధితురాలు ప్రియాంక చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి రవిపై 498, 324, 506 సెక్షన్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ప్రకాష్ తెలిపారు.

రైతు సమన్వయ సమితిలో సవరణలు చేయండి

కరీంనగర్, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంపై కీలక నిర్ణయాలు తీసుకునే రైతు సమన్వయ సమితి కూర్పులో సవరణలు చేయాలని అధికార ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 39 ప్రకారం సభ్యుల నామినేట్ ప్రక్రియ ఆయా ఎమ్మెల్యేలకే అవకాశం ఇవ్వాలని లేదంటే గ్రామస్థాయి సభ్యులే ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని సిఎల్‌పి నేత టి.జీవన్‌రెడ్డి కోరారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రెండు రెవన్యూ గ్రామాలు ఒకే గ్రామంగా కొనసాగుతున్నాయి. ఇక్కడ సభ్యుల ఎంపిక ఎలా చేయాలి... మరోవైపు ఇక్కడ మహిళా రైతులు లేరు ఒక వంతు సభ్యులను ఇతర ప్రాంతాల వారిని నామినేట్ చేసుకోవచ్చా... అంటూ స్థానిక అంశాలను జడ్‌పి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి ఈటెల రాజేందర్ చొరవ చూపాలని కోరారు. కాగా కరీంనగర్ జడ్‌పి సమావేశంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల సభ్యుల మధ్య పలు దఫాలు వాగ్వివాదం జరిగింది. 31 అంశాల ఎజెండాను వివిధ కారణాలు చూపిన జడ్‌పి ఛైర్‌పర్సన్ కేవలం రెండు అంశాలచర్చకే ముగింపు ప్రకటించారు. పెద్దపల్లిలో 300 మంది రైతులపై కేసు నేరెళ్ల దళితులపై కేసులు నమోదు వంటి అంశాలు ఇరు పార్టీల మధ్య చిచ్చు రేపాయి. జడ్‌పిటిసి, ఎంపిపిల నిధుల కోసం రెండు పార్టీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కలిసి మంజూరుచేయించుకోవాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే పుట్టమధు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఎప్పుడూ మీ సొంత విషయాలే చూసుకోకండి. ఇతరుల విషయాల్ని కూడా కాస్త చూడండి.

-రామకృష్ణ పరమహంస

'డ్రాగన్' దూకుడుకు బ్రేక్

వివాదాస్పదమైన డోక్లామ్ సమస్యకు తాత్కాలికంగా తెరదించారు. దాదాపు రెండున్నర నెలలుకుపైగా భారత్, చైనా సైన్యాల మధ్య తలెత్తిన వివాదం చర్చల ద్వారా పరిష్కారం అయినట్లు రెండు దేశాల అధికారప్రతినిధులు వెల్లడించడం శాంతికాముకులకు కొంత ఊరట కలిగిస్తున్నది. అయితే ఇందుకు కారణాలు ఏమిటో? కారకులు ఎవరో? ప్రధానంగా చైనా వ్యూహం ఏమిటో? భవిష్యత్ కార్యక్రమాలు ఏమిటో కానీ సరిహద్దులో నెలకొన్న ఉద్రిక్తతలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడినట్లే. దౌత్యపరమైన చర్చల అనంతరం రెండు దేశాలు తమతమ బలగాలను వెనక్కు తీసుకునేందుకు అంగీకారం కుదిరిందని భారత్ ప్రకటించింది. పరస్పర ఉపసం హరణకు రెండు దేశాల మధ్య ఆమోదయోగ్యమైన అంగీకారం కుదిరిందని భారత విదేశాంగ శాఖ చేసిన ప్రకటనపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరో రకంగా స్పందించారు. భారత్ చొరబాటు బలగాలతో వెనక్కి వెళ్లి పోయిందని, ఆ ప్రాంతంపై చైనా సార్వభౌమాధికారం కొనసాగుతుందని ఆ ప్రతినిధి వెల్లడించారు. కానీ ఈ వివాదాలకు మూలకేంద్రమైన రోడ్డు నిర్మాణంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా దాటవేశారు. ఏదిఏమైనా తమ బలగాలతోపాటు రోడ్డు నిర్మాణ సామగ్రిని చైనా వెనక్కి తీసుకుపోయినట్లు భారత అధికారవర్గాలు స్పష్టం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు తగ్గిపోయినట్లు చెప్పొచ్చు.

వాస్తవంగా వివాదాస్పదమైన డోక్లామ్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి చైనా సైన్యం పూనుకోవడంతో జూన్ పదహారున ఈ వివాదానికి తెరలేపింది. ఈ ప్రాంతంపై చైనా, భూటాన్‌ల మధ్య ఇప్పటికే వివాదం కొనసాగుతున్నది. ఇది పరిష్కారం అయ్యేవరకు యధాస్థితిని కొనసాగించాలని 2012లో రెండు దేశాల మధ్య కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించే ప్రయత్నం చైనా చేయడంతో వివాదానికి అంకురార్పణ చేసింది. మిత్రపక్షమైన భూటాన్ తరపున భారత్ రంగంలోకి దిగి చైనా దూకుడును అడ్డుకున్నది. ఒకదశలో రెండు దేశాల బలగాలు ఎదురెదురుగా ఢీకొనే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ రోడ్డు నిర్మాణం వల్ల తమ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని భారత్ వాదనలో అర్థం ఉంది. అయితే దేశ ప్రధాన భూభాగానికి ఈశాన్యరాష్ట్రాలకు సంధానంగా ఉన్న సన్నటి సిలిగుడి నడవాను చేరుకోడానికి చైనాకు ఇది వీలుకల్పిస్తుంది. దీంతో భారత్‌ను భయపెట్టేందుకు చైనా రకరకాలఎత్తుగడలు ప్రయత్నాలకు శ్రీకారం చుట్టింది. 1962లో తమ చేతిలో ఎదురైన ఘోరపరాజయాన్ని గుర్తు చేసుకోవాలని మళ్లీ అదే పునరావృతం అవుతుందని ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించింది. కొన్ని ప్రాంతాల్లో యుద్ధవిన్యాసాలకు పాల్పడింది. ఒక దశలో రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వాతావరణం కన్పించింది. ఒకవేళ యుద్ధమే ఆరంభమైతే ఇరుదేశాలతోపాటు ప్రపంచదేశాలపై ఆ ప్రభావం పడకతప్పదనే ఆందోళనలు కూడా వెల్లువెత్తాయి. ఎట్టకేలకు చర్చల ద్వారా ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించినట్టేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే చైనా ఇలా ఒక్కసారిగా వెనుకడుగువేయడానికి రకరకాల కారణాలున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా సెప్టెంబర్ మూడు నుంచి ఐదో తేదీ వరకు చైనాలోని జియామెన్‌లో బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) సదస్సు జరగనున్నది. ప్రతిష్టాకరంగా జరిగే ఈ సదస్సుకు డోక్లామ్ సమస్య కొంత ప్రతిష్టంభన కావచ్చునని ప్రధానంగా భారత ప్రధాని నరేంద్రమోడీ హాజరు ప్రశ్నార్థకంగా మారడంతో చైనా పాలకులు ఆలోచనలో పడ్డారు. ఒక వివాదాస్పద ప్రాంతంపై భాగస్వామ్యదేశాలతో పరిష్కారం చేసుకోకుండా అంతర్జాతీయచట్టాలను ఉల్లంఘించే దేశంగా చైనా ప్రపంచ దేశాల ముందు నిలబడాల్సిన ఇబ్బందికర పరిస్థితిని దాటేందుకే చైనా ఒక అడుగు వెనక్కి వేసిందని ఊహిస్తున్నారు. పైగా డోక్లామ్‌పై అంతర్జాతీయంగా మద్దతు కూడబెట్టేందుకు చైనా చేసిన విశ్వప్రయత్నాలు ఫలించలేదనే చెప్పొచ్చు. వివాదాస్పద ప్రాంతంలో రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం ద్వారా చైనా తప్పిదానికి పాల్పడిందనే విషయాన్ని భారత్ ప్రపంచదేశాలకు స్పష్టంగా చెప్పి ఒప్పించగలిగింది. దీంతో అమెరికా, యుకె ఈ విషయాన్ని భారత్‌తో దౌత్య మార్గాల ద్వారా ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని చైనాకు సూచించాయి. జపాన్ మరో అడుగు ముందుకువేసి ఈ వ్యవహారంలో చైనాదే పూర్తిగా తప్పని స్పష్టంగా పేర్కొంది. ఇక నేపాల్‌ను తమకు మద్దతుగా కూడబెట్టుకోవాలని చైనా భావించినప్పటికీ ఆ దేశం తటస్థంగా ఉండేందుకే మొగ్గుచూపడంతో చైనా ఒంటరిదైందని చెప్పొచ్చు.

చైనా ఒక కీలకాంశాన్ని విస్మరిస్తోంది. 1962 నాటి భారత్‌కు ఇప్పటికీ ఎంతో తేడా ఉందన్న విషయాన్ని బీజింగ్‌నేతలు అర్థంచేసుకోవాల్సి ఉంది. ఆసియాలోనేభారత్ ప్రబలశక్తిగా ఆవిర్భవించింది. ఆర్థికంగా కూడా భారత్ వేగంగా పయనిస్తున్నది. అందుకే చైనా వీలుదొరికినప్పుడల్లా అడ్డంకులు సృష్టించి పాక్ ప్రయోజిత ఉగ్రవాదానికి పరోక్షంగా మద్దతుగా నిలుస్తుంది. డోక్లామ్ ప్రతిష్టంభన విషయంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి చైనాపై పైచేయి సాధించిన భారత్‌ను జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమార్ అబ్దుల్లాతోపాటు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ తదితరులు అభినందించారు. ఏదిఏమైనా డోక్లామ్ ప్రతిష్టంభన ముగిసిపోవడం ఆహ్వానించదగ్గ పరిణామం.

"భారత్ బలమైన క్రీడాదేశంగా ఎదగాలంటే అన్ని రాష్ట్రాల్లో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించడం, చిన్న వయసు నుంచే ప్రతిభావంతులను సానపట్టడం అవసరం."



■ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

"దుందుడుకు చర్యలకు పాల్పడకుండానే చైనాపై భారత్ పైచేయి సాధించింది."



■ జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమార్ అబ్దుల్లా

ప్రజావాక్కు



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

రైళ్లలో అధికంగా ఛార్జీలు వసూలు చేస్తూ అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారని కాగ్ నివేదిక తప్పు పట్టడం రైల్వేశాఖకు కనువిప్పుకావాలి. దేశం మొత్తం మీద 74 స్టేషన్లు, 80 రైళ్లు, 15 క్యాటరింగ్ కేంద్రాలలో లోతైన దర్యాప్తు జరిపినకాగ్ అపరిశుభ్రత నిర్లక్ష్యం రాజ్యమేలుతున్నాయని తేల్చి చెప్పింది. పాచిపోయిన ఆహారపదార్థాలను మర్నాడు వంటకాల్లో కలిపి ప్రయాణీకులకు అంటగడుతున్నారని, ఎక్స్‌పైరీ అయిన బిస్కెట్లు, చిప్స్, కూల్‌డ్రింకులు రైళ్లలో, స్టేషన్లలో అమ్మి భారీగా నిబంధనలను అతిక్రమిస్తున్నట్లు సదరు నివేదిక పేర్కొంది. వాటర్ బాటిల్స్, టీ, కాఫీలో కల్తీ యధేచ్ఛగా తాండవిస్తోందని దిగ్భ్రాంతికర విషయాలను కాగ్ తెలియచేయగా, తనిఖీలు, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రైల్వేశాఖ తీవ్ర నిర్లక్ష్యవైఖరి కనబరచడం దారుణం. పరిస్థితి దిగజారిపోయేందుకు తోడ్పడిన సిబ్బందిపై కాగ్ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలి. కేటరింగ్ విషయంలో నాణ్యతాప్రమాణాలు తప్పక పాటించాలి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

యువశాస్త్రవేత్తలను తయారుచేయాలి

మనదేశంలో శాస్త్రవేత్తల కొరత తీవ్రంగా ఉంది. మన ప్రభుత్వాలు వైజ్ఞానిక పరిశోధనా రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే ఇందుకు ప్రధాన కారణం. మనదేశంలో యువజనులు కేవలం వైద్య, ఇంజినీరింగ్ విభాగాలపైనే ఆసక్తి కనబరుస్తుండటంతో ప్రభుత్వాలు ఆ కళాశాలల సంఖ్యను పెంచుతున్నాయి. వీటిని ప్రోత్సహిస్తున్నట్లుగానే వ్యవసాయ శాస్త్రసాంకేతిక రంగాలను కూడా ప్రోత్సహించాలి. ప్రపంచంలోని ఇతర దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగాలను ప్రోత్సహిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. మన ప్రభుత్వాలు కూడా వైజ్ఞానిక, పరిశోధనా రంగానికే పెద్దపీట వేయాలి. ఈ రంగానికి అధిక నిధులు కేటాయించి యువశాస్త్రవేత్తలను తయారు చేయాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాల్యజిల్లా

ఇంగ్లీషుపై పెరుగుతున్న వ్యామోహం

మన తెలుగు భాషాభివృద్ధి పరిస్థితి చూస్తే ఎక్కడున్న గొంగళి అక్కడే అన్న సామెత గుర్తుకొస్తోంది. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ఏడు దశాబ్దాలు కావస్తున్నా తెలుగు భాష పరిస్థితి ఏమంత ప్రగతి పథంలో లేదు. అధికారిక భాష కోసం మహామహులు చేసిన కృషి ఫలితంగా 1966లో చట్టం రూపొందినా, ఆఅభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. మనల్ని మనం పరిపాలించుకుంటున్న నేటి కంటె బ్రిటిష్ హయాంలోనే తెలుగు ఎక్కువ అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. ఎందుకంటె అప్పటి కంటె ఇప్పుడు ఇంగ్లీషు వ్యామోహం ఎక్కువై మమ్మీ డాడీ కల్చర్ పెరిగి దేశ భాషలన్నిటి కంటె తెలుగు లెస్ అయిపోతోంది. అందుచేతనే ఈనాటి భాషాసంస్కృతి, ఆచార వ్యవహారాలు క్షీణదశ అంచుల్లో ఉన్నాయి. తెలుగు భాషాభి మా నులు అందరూ ఉద్యమిస్తే తప్ప తెలుగు భాష వైభవోపేతం కాదు.

● కె.శివసాయి, నల్గొండ

బాబాలు మానవబాంబులు

బాబాలు మానవబాంబులే. వీరు సమాజానికి చీడపటిస్తున్నారు. సమాజాన్నిరోగగ్రస్తం చేస్తున్నారు. మతగ్రంథాలలో కొద్దిపాటి పరిజ్ఞానాన్ని సంపాదించి వాఖ్యాతుర్యాన్ని జోడించి కాషాయం ముసుగును ధరించి బాబాలుగా అవతారం ఎత్తి అమాయకులైన జనాన్ని ఆకర్షిస్తూ, వారి కష్టార్జితాన్ని మోసకరమైన మాటలతో కైంకర్యం చేసేస్తూ సంపదనుపోగు చేసుకుంటున్నారు. అంతేకాకుండా వందలు, వేలు ఎకరాల ప్రభుత్వ భూముల్ని ప్రజాధనాన్ని ఆశ్రమాల పేరుతో ఆక్రమించేస్తున్నారు. శిష్యుల పేరిట సోమరుల్ని, సంఘవిద్రోహుల్ని చేరదీసి వారికి పోషణ కల్పిస్తూ వారిని తమకు ప్రచారకర్తలుగా ఉపయోగించుకుంటున్నారు. ఇలాంటిబాబాలను నమ్మకుండా ఉండేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలి. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

ఈ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు చాలా చోట్ల రోడ్లు, కల్వర్టులు బాగా దెబ్బతిన్నాయి. రోడ్ల రిపేరులో నిర్లక్ష్యం వల్ల కొన్ని ప్రాంతాలలో రోడ్లు శిథిలమవుతున్నాయి. ఈ ఆగస్టు, సెప్టెంబర్‌లో మరిన్ని భారీ వర్షాలకు అవకాశం ఉంది. కాబట్టి రోడ్లను తక్షణమే రిపేరు చేయాలి. అవసరమైన చోట్ల కొత్త రోడ్లనూ వేయాలి. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించకపోతే వారిపై కొరడా ఝుళిపించాలి. కొన్ని జాతీయ రహదారులు కూడా దెబ్బతిన్నాయి. అక్కడ ప్రమాదాలు పెరుగుతున్నాయి. కాబట్టి అధికారులు తక్షణమే రోడ్ల మర్మమ్మతు చేపట్టాలి.

● ఎస్. శ్రీనివాసరాజు, వనస్థలిపురం

నిరుద్యోగ భృతి చెల్లించాలి

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన మూడున్నర సంవత్సరాలు గడిచినా నిరుద్యోగులకు ఏమి ఊరట లభించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో మందికి జాబులు రాక వయస్సు దాటి ఉద్యోగాలకు అర్హత లేకుండాపోయారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి 45సంవత్సరాలు దాటిన యువతీ, యువకులకు రెండు వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ యువతీయువకులకు తీవ్ర అన్యాయం జరిగింది. దీనిని ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకోవాలి.

● సరికొండ రవిప్రకాశరాజు, మునగాల, సూర్యాపేట

షెడ్లను ఏర్పాటు చేయాలి

విశాఖనగరంలో పలుకూడళ్లలో వ్యాపారులు సాగిస్తున్న రైతులు ఎండకు, వానకు తడిసి అల్లాడిపోతున్నారు. షెడ్లులేకపోవడం వలన ఎండలో వారంతా కూరగాయలు, పళ్ల విక్రయించాల్సి వస్తోంది. ఎంతో కష్టపడి రోజంతా కూడళ్లలో కూర్చొని వ్యాపారాలు సాగించేందుకు ప్రయత్నించినా వినియోగదారుల తాకిడి తగ్గడం, మధ్యాహ్నం సమయానికి కూరగాయలు, ఆకుకూరలు ఎండిపోవడం వలన అవి పాడైపోతున్నాయి. రైతులు వ్యాపారాలు చేసుకునేందుకు షెడ్లు నిర్మిస్తామన్న హామీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు.

● వి.ఎన్. రవీంద్ర, విశాఖ

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

మతమా, మూర్ఖత్వమా, రాజకీయమా!

ఈదర శ్రీనివాసరెడ్డి

మూడు రాష్ట్రాల్లో ఆగని హింసాత్మక సంఘటనలు 32 మంది పౌరుల మరణం, 250మందికిపైగా తీవ్రగాయాలు, మూడు రైల్వేస్టేషన్లు, ఒక ఎక్స్‌ప్రెస్ రైలు, ఒక విద్యుత్ సబ్‌స్టేషన్, ఆదాయపు పన్నుశాఖ భవనం, పలు ప్రభుత్వ భవనాలు, 70 వాహనాలు, మీడియా వాహనాల దహనం ఇదంతా ఏ సార్వత్ర ఎన్నికలు జరుగుతున్నప్పుడో, లేక మతఘర్షణలు ఏర్పడినప్పుడో జరిగిన సంఘటనలు కావు. కేవలం ఒక మత గురువు ఇరువురు మహిళలపై జరిపిన లైంగిక దాడికి న్యాయస్థానం శిక్షార్హుడిగా నిర్ణయించడం వల్ల అతని అనుచరులు సృష్టించిన మారణకాండ. న్యాయస్థానం అతనికి శిక్ష విధించింది. ఇప్పుడు ఇంకెంత హింస చెలరేగుతుందో, తలచుకుంటేనే భయమేస్తోంది.

ఏనాడు కనీవినీ ఎరుగని ఇంతటి హింస చెలరేగటానికి కారణం ఎవరు? మతాన్ని మతంగా చూడకుండా మూర్ఖంగా ఆలోచించే మన ప్రజల అమాయకత్వమా? మతాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకుంటూ ఇటువంటి గోముఖ వ్యాఘ్రాల్లాంటి మత గురువులను పెంచిపోషించే మన రాజకీయ నాయకులదా? నేరం జరిగినప్పుడు సకాలంలో స్పందించకుండా ఏళ్ల తరబడి విచారణను సాగిస్తూ కాలం గడిపే న్యాయస్థానాలదా? సమాజంలో వివక్షను తట్టుకోలేక విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి తాము కూర్చున్న కొమ్మనే నరుక్కునే అమాయక ప్రజలున్నంత వరకూ మన దేశంలో ఇటువంటి సంఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయి. మనిషి తనని తాను ఎక్కడ నిర్వచించుకోలేడో అక్కడ దేవుడి అవసరం ఏర్పడుతుంది. కోరికలు పెరిగివాటిని తీర్చుకోలేక దేవుడ్ని ఆశ్రయిస్తున్నారు ఎక్కువ మంది. వీరంతా మానసికంగా బలహీనులు. వీరిని లోబరుచుకోవడానికి తాత్కాలికంగా ఉపశమనంకల్పిస్తూ చేరదీస్తారు మత గురువులు. ఈ మతగురువుల మాయమాటలు విని, తమ భవిష్యత్తు బంగారుమయం అవుతుందని గుడ్డిగా అనుసరిస్తున్నారు ఎక్కువమంది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు. సమాజంలోని వివక్ష కూడా ఈ కుహనా మతగురువులవైపు ఆకర్షించబడటానికి ఒక కారణం. మనదేశంలోని దళితులు, నిమ్నవర్గాల వారు, మైనార్టీవర్గాల వారు నేటికీ తాము సామాజికంగా అణగద్రొక్కబడుతున్నామనే అపోహలోనే ఉన్నారు. మెజారిటీ వర్గాలకు చెందిన ప్రభుత్వాధినేతలు ఈ అపోహలు తొలగించడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయకపోగా, వారిపట్ల నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం వల్లే గోధ్రా, పంచకుల వంటి సంఘటనలు ఈ దేశంలో పునరావృతమవుతూనే ఉంటాయి. సామాన్యులు ఈ సంఘటనలకు బలి అవుతూనే ఉంటారు. రామ్‌రహీం బాబా పంజాబ్‌లోని ఒక వర్గానికి చెందిన వారికి మతగురువు. పంజాబులోని సిర్సాలో 'డేరా సచ్చాసౌదా' అనే ఆశ్రమాన్నిస్థాపించి తన కార్యకలాపాలు సాగిస్తుంటాడు. ఇతన్ని మతగురువు అనే కంటే మతాన్ని అడ్డుపెట్టుకుని వ్యాపారం సాగించే 'బేహారి' అని చెప్పవచ్చు. మనదేశంలో ఇటువంటి యోగా, మత గురువుల ఆస్తులను చూస్తే కళ్లు బైర్లుకమ్ముతాయి. వీరి ఆస్తులపై ఆదాయపు పన్నుశాఖలు కాని, అవినీతి నిరోధక శాఖలు కాని ఏనాడు చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడవు. ఎందుకంటే పలు సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ పార్టీల నాయకులకు ఆర్థిక సహాయం చేసేది వీరే కాబట్టి. 2014 ఎన్నికల్లో అధికార బి.జె.పి నాయకులకు 'డేరా బాబా' నుంచి పెద్దమొత్తంలో ఆర్థిక సహాయం అందినట్లు సాక్ష్యాలు కూడా ఉన్నాయి. అందువల్లే ఈ డేరా బాబా మతం ముసుగులో చేస్తున్న అరాచకాలను చూసి చూడనట్లు హర్యానా ప్రభుత్వం వదిలేసిందనే అపప్రద కూడా ఉంది. ఇంతటి మారణకాండ జరిగినా ఈ డేరా బాబానే సమర్థిస్తోన్న కొంత మంది అధికారపక్ష పార్లమెంటు సభ్యులది మూర్ఖత్వం అనాలా? మతోన్మాదం అనాలా? లేక చట్టాల పట్ల తమకున్న నిర్లక్ష్య ధోరణి అనాలా?

బాబా అంటే సర్వసంగ పరిత్యాగి. కాని నేటి బాబాలు వేలకు వేలు ఆస్తులు కూడబెడుతూ విమానాల్లో పలుదేశాలు తిరుగుతూ సర్వసుఖాలు అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా డేరాబాబాకు 250 ఆశ్రమాలు, దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో వేలకొలది ఎకరాల భూములు, పెట్రోలు బంకులు, షాపింగ్ మాల్స్, క్రికెట్ స్టేడియం, పలు కళాశాలలు, సొంత విమానం, ఇలా చెప్పుకుంటూపోతే తరగని ఆస్తులు ఈ బాబాసొంతం. ఇంతటి ఆస్తులు ఎలా కూడబెడుతున్నాడని ఏనాడు ప్రభుత్వాలు ఆలోచించిన పాపానపోలేదు. మన రాష్ట్రంలో కూడా సత్యసాయి బాబా మరణించినప్పుడు వెలుగు చూసిన కోట్ల కొలది ఆస్తులు, వాటి చుట్టూ జరిగిన పరిణామాలు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. నిజమైన బాబాలు ఏనాడూ ఆస్తులు కూడబెట్టరు. షిర్డీ సాయిబాబా మరణించేటప్పుడు అతని దగ్గర తొమ్మిది నాణాలు (రూపాయలు) అవి కూడా ఒక భక్తురాలికిచ్చి కన్నుమూశాడు ఆ మహానుభావుడు. డేరా బాబాకు ప్రపంచవ్యాప్తంగా ఆరుకోట్ల మంది పైబడి అనుచరులున్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది దళితులే. సమాజంలోని అసమానతలు, వివక్షతను తట్టుకోలేక కొంత మంది సరైన ఉపాధి లేక కొంత మంది, సరైన చదువులేక అజ్ఞానంతో ఇంకొంత మంది బాబాను ఆశ్రయిస్తున్నారు. వీరి అమాయకత్వాన్ని అడ్డంపెట్టుకుని మతం ముసుగులో సిర్సాలోని తన ఆశ్రమంలో ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వాలు కాని, ప్రతిపక్షాలు కాని ఏనాడు అటువైపు చూసిన పాపాన పోలేదు. ఒకేసారి తన భక్తులు 400 మందిని హిజ్రాలుగా మార్చి సంచలనం సృష్టించినా ప్రభుత్వ యంత్రాంగం పట్టనట్టే ఉండిపోయింది. 2002లో ఇదే ఆశ్రమంలో ఇద్దరు మహిళలపై లైంగిక దాడి జరిగిన విషయం మహిళల లేఖ ద్వారా ఈ బాబా దురాగతాలు బయటి ప్రపంచానికి తెలిశాయి. ఈ లేఖలు ప్రధాన మంత్రి వాజ్‌పేయి, పంజాబ్ ప్రధాన న్యాయమూర్తికి అందినా సంఘటనపై విచారణకు సంవత్సరకాలం పట్టింది. ఈ లోపు ఈ లేఖను యధాతథంగా పత్రికల్లో ప్రచురించిన జర్నలిస్టు రాంచందర్ ఛత్రపతి బాబా అనుచరుల చేతిలో హత్యగావించబడ్డాడు. సిబిఐ సాక్షులను విచారించి బాబాపై కేసు నమోదు చేయడానికి ఐదేళ్లు పట్టింది.(2008). 2014లో ఈ విషయంపై బాబాను విచారించగా తాను సన్యాసినని, సంసారానికి పనికిరానని హిజ్రాగా జీవితం గడుపుతున్నానని నమ్మబలికాడు. దీనికి బలం చేకూర్చడానికే 400 మందిని హిజ్రాలుగా మార్చాడు. కాని నిజానికి బాబాకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. ఒకనేరం జరిగితే (2002), ఆ నేర విచారణకు పదిహేనేళ్లు (2017) పడితే మన న్యాయస్థానాలు ప్రజలకు ఏ సందేశం ఇవ్వనున్నాయి. ఇంతటి సుదర్ఘీకాలంలో నేరస్తులు బలపడి చట్టాల నుంచి తప్పించుకోరా? ప్రభుత్వాలను, అమాయక ప్రజలను తన గుప్పిట్లో పెట్టుకున్న బాబా లాంటి వారి గురించి వేరే చెప్పాల్సిన అవసరం లేదు. 2007లో ఈ కేసును విచారిస్తున్న డిఐజి స్థాయి అధికారి నారాయణన్‌పై అధికారికంగా, రాజకీయంగా ఎన్నో ఒత్తిడులు కలగచేసినా లొంగకపోవడం, ఇంకా నీతి నిజాయితీలు బతికే ఉన్నాయన్నడానికి నిదర్శనం.

వారం రోజుల ముందే బాబా విచారణ తేదీని కోర్టు ప్రకటించగానే బాబా అనుచరులు బాబాకు మద్దతుగా పంచకుల చేరుకోవడం మొదలుపెట్టారు. పంచకులలోని పార్కులు, వీధులన్నీ బాబా మద్దతుదారులతో నిండిపోతున్నా ప్రభుత్వంలోని మంత్రులుకాని, ఎమ్మెల్యేలు కానీ ప్రతిపక్షనేతలు కాని చోద్యం చూస్తూ ఉన్నారు తప్ప పెదవి విప్పిన పాపానపోలేదు. ఎందుకంటే వీరంతా ఏదో ఒక సందర్భంలో ఎన్నికలప్పుడు బాబా నుండి ఆర్థిక సహాయం పొందినవారే. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హర్యానాలోని 19 మంది బిజెపి ఎమ్మెల్యేలు బాబాను సందర్శించి ఆశీస్సులు పొందినవారే. దీనిని బట్టే మన దేశంలో మతం రాజకీయంతో ఎంతగా పెనవేసుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. 2014 నవంబర్‌లో సంత్‌రామ్‌పాల్‌ను కూడా ఇదే విధమైన కేసుల్లో కోర్టుకు హాజరు పరిచే క్రమంలో పధ్నాలుగురోజులు పాటు అతని సత్యలోక ఆశ్రమ భక్తులకు, పోలీసులకు పెద్ద యుద్ధమే జరిగింది. ఈ ఘటనలలో ఆరుగురు అమాయకులైన పౌరులు మరణించారు. అయినా కూడా మోహన్‌లాల్ ఖతర్ ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదు. 200 వాహనాల్లో మరణాయుధాలతో, పది మంది లాయర్లతో కోర్టుకు హాజరవుతుంటే హర్యానా ప్రభుత్వం చోద్యం చూసిందే తప్ప తక్షణరక్షణ చర్యలు చేపట్టినట్లు ఎక్కడా కానరావు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు కనీ వినీ ఎరుగని ఇంతటి హింస జరిగిన తరువాత ముఖ్యమంత్రి ఖతర్‌ను రాజీనామా చేయాల్సిందిగా అధిష్టానం ఆదేశించింది.

నీతులు చెప్పేటందుకే పాటించేటందుకు కాదన్నట్టు 2002లో జరిగిన గోధ్రా రైలుదహనం సంఘటనలో 59 మంది ప్రయాణీకులు మరణించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీని పదవికి రాజీనామా చేయమని అప్పటి ప్రధాని వాజ్‌పేయి ఆదేశాలను మోడీ బేఖాతరు చేయలేదు. ఇప్పుడు ఏ నైతిక విలువలతో హర్యానా ముఖ్యమంత్రి ఖతర్ రాజీనామాను అడుగుతారు. మతం, చట్టం రాజకీయం మూడు కూడా ఈ సంఘటనతో విఫలమయ్యాయని స్పష్టంగా కనపడుతోంది. ఇకనైనా పాలకులు మేల్కొని మతాన్ని రాజకీయాల నుంచి వేరు చేయగలిగితే దళితులకు నిమ్నవర్గాల వారికి, మైనార్టీ ప్రజలకు ప్రభుత్వాలపై నమ్మకం ఏర్పడి కుహనా మతగురువులవైపు ఆకర్షితులవ్వకుండా ఉంటారు. చట్టాలు సైతం ఏళ్ల తరబడి తీర్పులను వాయిదా వేయకుండా నేరం జరిగిన వెంటనే శిక్షలు అమలు జరిపితే సమాజంలో కొంతైనా న్యాయస్థానాలపై నమ్మకం ఏర్పడుతుంది. ఏదిఏమైనా మనదేశ న్యాయస్థానాలు సామాజిక రుగ్మతలైన మతం ముసుగులో జరిగే త్రిపుల్ తలాక్, లైంగిక వేధింపులు వంటి వాటిపై సమరశంఖం పూరించడం నిజంగా మనదేశ ప్రజల అదృష్టమనే చెప్పాలి. ❐

(రచయిత: ప్రిన్సిపాల్, ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం)

పెరిగిన భూగర్భ జలాలు

శిరందాసు నాగార్జున

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగాయి. జూన్ 1 నుంచి ఆగస్టు 20 సాయంత్రం వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే 5.5 శాతం తక్కువగానే వర్షం పడింది. ఈ కాలంలో 351 మిల్లీమీటర్ల వర్షం కురవవలసి ఉండగా, 332 మి.మీ వర్షం మాత్రమే కురిసింది. ఈ వర్షాల ద్వారా 1892 టిఎంసీల నీరు లభించింది. ఇందులో 265 టిఎంసీల నీరు భూగర్భంలో చేరింది. ఆ విధంగా మే నెల నుంచి ఇప్పటివరకు భూగర్భజల మట్టం సరాసరి 1.39మీటర్లు పెరిగింది. అంటే 125 టిఎంసీల భూగర్భజలం మిగులు ఉంది. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల బోరుబావుల ద్వారా ఈ భూగర్భజలాలను వినియోగించుకుంటున్నారు. అయితే అన్నిప్రాంతాల్లో ఈ భూగర్భజలాల పెరుగుదల ఒకే విధంగా లేదు. రాయలసీమ జిల్లాల్లో కొన్ని మండలాల్లో 20 మీటర్ల కంటే ఎక్కువ లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక, గణాంక, ప్రణాళికా శాఖ లెక్కల నివేదిక ప్రకారం ఆగస్టు 20వ తేదీ వరకుప ఒక్క జిల్లాలో కూడా సాధారణ కంటే అధిక వర్షం పడలేదు. 12 జిల్లాల్లో సాధారణ వర్షాలు పడగా, కర్నూలు జిల్లాలో తక్కువ వర్షం పడింది. కోస్తా ఆంధ్రాలో సాధారణ వర్షపాతం 399 మి.మీ కాగా 399.9 మి.మీ వర్షం పడింది. రాయలసీమలో సాధారణ వర్షపాతం 243.8 మి.మీ కాగా 208.9 మి.మీ వర్షంపడింది.

రాష్ట్రవ్యాప్తంగా 1254 ఫిజోమీటర్ల ఏర్పాటు

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1254ఫిజో మీటర్లలో ఏడిడబ్ల్యూఎల్‌ఆర్ (ఆటోమెటిక్ డిజిటల్ వాటర్ లెవల్ రికార్డర్)లను అమర్చి గంట గంటకు భూగర్భజల మట్టాలను నమోదు చేస్తారు. ఆ వివరాల ఆధారంగా వర్షపాతంతో కలిపి రాష్ట్ర ఆర్థిక, గణాంక, ప్రణాళికా శాఖవారు విశ్లేషిస్తుంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో16 శాతం భూభాగంలో మూడు మీటర్ల కంటే పైనే నీరు ఉంది. 27 శాతం భూభాగంలో నీటి మట్టం మూడు నుంచి ఎనిమిది మీటర్ల మధ్యలో ఉంది. 57శాతం ప్రాంతంలో ఎనిమిది మీటర్ల కంటే లోతులో నీరు ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 44శాతానికి పైగా భూభాగంలో మూడు మీటర్ల లోపలే నీరు ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 42 గ్రామాల్లో ఒక మీటర్ లోతు లోపనే నీరు లభిస్తోంది. వాటిలో 11 గ్రామాలు గుంటూరు జిల్లాలోనే ఉన్నాయి. అనంతపురంజిల్లాలో 92 శాతానికిపైగా భూభాగంలో ఎనిమిది మీటర్లకంటే ఎక్కువ లోతులో నీరు ఉంది. కడపజిల్లా వేంపల్లె మండలం టి.వెలమవారిపాలెం గ్రామంలో 114 మీటర్ల లోతులో నీరు ఉంది. చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరు గ్రామంలో 97 మీటర్ల లోతులో, అనంతపురం జిల్లాలోని మండల కేంద్రం అగలి గ్రామంలో 85 మీటర్లకు పైగా లోతులో, పశ్చిమగోదావరి జిల్లా మండలకేంద్ర కొయ్యలగూడెం గ్రామంలో 75 మీటర్లకుపైగా, కృష్ణాజిల్లా ముసునూరు మండలం సూరేపల్లి గ్రామంలో 65 మీటర్లకుపైగా, ప్రకాశం జిల్లా దొనకొండ మండలం కోచెర్లకోట గ్రామంలో 57 మీటర్లకుపైగా, కర్నూలు జిల్లా పీపుల్లీ మండలం యజ్ఞరామపురం గ్రామంలో 49 మీటర్లకుపైగా, నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో కాకోల్లు వరిపల్లి గ్రామంలో 36 మీటర్లకుపైగా లోతులోనీరుఉంది. రాష్ట్రంలోని మొత్తం 670 మండలాలోని 198 మండలాల్లో భూగర్భజలాలు 20మీటర్ల కంటే ఎక్కువ లోతులోఉన్నాయి. వీటిలో 134 మండలాలు రాయలసీమ ప్రాంతంలోనే ఉన్నాయి. అనంపుతరంలో 51, చిత్తూరులో 15, కడపలో 28, కర్నూలులో 20 ఉన్నాయి. కోస్తా ఆంధ్రాలో 64 మండలాలు ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో 22, పశ్చిమ గోదావరి జిల్లాలో 13, తూర్పుగోదావరి జిల్లాలో8, కృష్ణాలో 7, నెల్లూరులో 7, గుంటూరులో 5, విశాఖలో 1, శ్రీకాకుళంలో 1 మండలం ఉన్నాయి. గత సంవత్సరంతో పోల్చితే రాష్ట్రంలో భూగర్భజలాలు తరిగాయి. కోస్తా ఆంధ్రాలో 2016 ఆగస్టులో భూగర్భజల మట్టం 9.24 మీటర్లు ఉండగా, ఈ ఏడాది ఆగస్గు 20వ తేదీ నాటికి 9.93 మీటర్లకు పెరిగింది. రాయలసీమలో గత ఏడాది 14.38 మీటర్లలో నీరు ఉండగా ఈ ఏడాది 21.2 మీటర్ల లోతులో ఉన్నాయి. ❐

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

మానవత్వమే మన మతం కావాలి

సిహెచ్.వి. ప్రభాకర్‌రావు

వ్యాపారవర్గాల ప్రయోజనాలే తమ ప్రయోజనంగా, దేశ ప్రయోజనంగా కొంతమంది స్వార్థభావజాల ప్రచారకులు, జాతి, ప్రాంత, భాషా, అస్తిత్వాలను రెచ్చగొట్టి, వాటిని నిలుపుకోవాలంటూ తమకు అనుకూలమైన వాదాలను, వివాదా లను, సృష్టిస్తారు. వివాదాలు, విద్వేషాలే తమలోని అంతర్గత ప్రత్యేక ఎజెండాగా చెప్పకనే ప్రజలను తప్పుదోవ పట్టిస్తారు. మానవత్వం, మంచితనం అనే భావనలను వ్యాపారవర్గ బానిసలు డబ్బు చేసు కోవడానికి అనువుగామార్చివేసారు. నాగరికత పెరిగిన కొద్దీ మానవత్వం నశించిపోయింది. ప్రపంచంలోఉన్న, ఉండిన నాగరికతలలో రాజ్యాలలో, రాజ్యపరిపాలనా విధానాలలో భారతదేశ పద్ధతులు, విధానాలే సామ్యవాద, సంక్షేమ రాజ్య లక్షణాలను కలిగి ఉన్న పరిపాలన విధానాలు అని చరిత్ర చెపుతుంది. అరిస్టాటిల్ చెప్పిన నగర రాజ్యాలకన్నా ముందే మనదేశంలో పెద్దరాజ్యాలు, జనపదాలు, మహాజానపదాలు ఎంతోగొప్ప నాగరికతతో, క్రమశిక్షణతో కూడిన ప్రజారాజ్యాలు ఏర్పడ్డాయి. వేద కాలంలో కాని, ఇతిహాసాల కాలంలో కాని ఉన్న ప్రజా వ్యవస్థ నేటి సంక్షేమ రాజ్యానికి అనుగుణమైన వ్యవస్థే ఉండేదని తెలుస్తుంది. (మనకు తెలిసిన చరిత్రలో కూడా ఎక్కువ కాలం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజులు ఎరిపాలన కొనసాగించినట్లు, ప్రజలు అన్నిరంగాలలో సర్వతోము ఖాభివృద్ధి చెందినట్లు చరిత్ర తెలుపుతుంది. విదేశీ దండయాత్రల సమయంలో తప్ప భారతదేశం అంతా వివిధ జాతుల, మతాల, వర్గాల భాషల సమ్మేళనంతో ఆయా ప్రాంత, దేశాలస్థానిక రాజులపాలనలో ఆయాప్రాంత, భౌగోళిక, భాషా, జాతి ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా రాజ్యపరిపాలన కొనసాగిన చారిత్రిక ఆధారాలున్నాయి. ప్రాంతాలు వేరైనా రాజ్యాలు వేరైనా, రాజులు వేరైనా ఎవరి సార్వభౌమత్వాన్ని, ప్రాదేశికగుర్తింపును వారు కోల్పో కుండా తమ ఉనికిని కాపాడుకొన్నారు.


క్రి.శ పదకొండవ శతాబ్దంలో మహ్మద్ ఘజని దండయాత్రలతో భారతదేశంలో విదేశీయుల ప్రభావం ప్రారంభమైందని చెప్పవచ్చు. అప్పటి నుంచే రాజ్య వ్యవహారాల్లో రాచరికపు వ్యవస్థ కొత్త రూపంలో అవతరించింది. నియంతృత్వ పోకడలతో రాజ్యమే ప్రధానంగా రాజ ప్రాపకమే దైవసన్నిధి అన్నట్లు ప్రచారం ప్రారంభమైంది. యుద్ధభయం, ప్రాణనష్టం, ఆస్తినష్టం భయంతో ప్రజలు రాజ్యంతో సఖ్యత ప్రకటించేవారు. అప్పుడే రాజ్యాధినేతలకు అణిగిమణిగి ఉండడం ప్రారంభమైంది. అంతకుముందు రాజ్యంపట్ల, రాజు పట్ల ఉరే భావన పదకొండవ శతాబ్దంలో ప్రారంభమైన మొఘల్ దండయాత్రలతో మారిపోయింది. పదకొండవ శతాబ్దానికి ముందు ఉన్న రాచరిక వ్యవస్థ పట్ల ఉండే గౌరవభావన, భక్తి భావన తొలిగిపోయి ఒక రకమైన భయం, అభద్రతాభావన ఆవహించింది. అది నియంతృత్వానికి దారి తీసింది. పదకొండవ శతాబ్దం నుండి ఇరవయోవ శతాబ్దం మధ్య వరకు అంటే ఆంగ్లేయులను భారతదేశం నుండి వెళ్లగొట్టేవరకు భారతదేశంలో ప్రజాస్వామ్య రాజ్యం, ప్రజాసంక్షేమ రాజ్యం అంటూ లేకుండాపోయింది. స్వతంత్రం వచ్చిన ఈ 70 ఏళ్లలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రపంచ దేశాలలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలోఉంచుకొని ప్రపంచ మార్పులకు అనుగుణంగాసంక్షేమ రాజ్య సిద్ధాంతాల ఆధారంగా మనదేశంలో పాలన కొనసాగింది. నియంతృత్వ పాలన, రాచరిక వ్యవస్థ అనేది దాదాపు పూర్తిగా అంతరించిపోయింది. భారత ప్రజలలో జాతీయభావం, దేశ భక్తి అనేవి ప్రతి పౌరుని మనసులో సహజాతాలుగా ఉన్నవి. వాటికి ప్రత్యేక ప్రచారం కాని, ప్రత్యేక హోదా కాని అవసరం లేకుండేవి. సామ్యవాద, సంక్షేమ రాజ్యసిద్ధాంతాల వాదాల ప్రభావం దేశ ప్రజలలోఉన్నా, అప్పటి ప్రభుత్వాలు సామ్యవాద విధానాలను, ఇతర అభివృద్ధి విధానాలను రంగరించి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగించాయి. ఏక పార్టీ పాలన దేశంలో కొనసాగినా, ఎన్నటికీ నియంతృత్వ ధోరణి ప్రభుత్వాలలో కనపడలేదు. ఎమర్జెన్సీ కాలాన్ని అందుకు ఒకపీడకలగా మరిచిపోయారు. ఆ కాలంలో జరిగిన పొరపాట్లకు ఆ నాయకులకు తరువాత ప్రజలే తగిన గుణపాఠం నేర్పారు. దాన్ని అలుసుగా తీసుకొన్న నాయకులకు కూడా ప్రజలు ఆ తరువాతి కాలంలో అదే పాఠం చెప్పారు. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులలో సామ్యవాదం వెనక్కి నెట్టబడి, వ్యాపారాధినేతల ఆలోచనలతో మారినరాజకీయ చిత్రపటంలో నూతన ప్రజావ్యతిరేక పోకడలు ఉద్భవిస్తున్నాయి. ఎన్నడో అంతరించిన నియంతృత్వ, సామ్రాజ్యవాదపు, ఆలోచనల పునాదులమీద కొత్త జాతీయవాద సిద్ధాంతాలతో నూతన అరాచక, ఆధిపత్యధోరణి, పెల్లుబికి వస్తుంది. దేశభక్తి, జాతీయవాదం అంతా మళ్లీ1944-48నాటి జర్మ నీ దేశంలోని 'తులే సొసైటీ' ప్రతిపాదించిన సిద్ధాంతాలు, ఆచరించిన మార్గాలే గుర్తుకుతెస్తున్నాయి. ప్రపంచ చరిత్రలో నియంతృత్వ, ఆధిపత్య ధోరణితో రాజ్యాలేలిన ఎంతో మంది ప్రపంచాధినేతల చరిత్ర ఆచూకీ లేకుండాపోయింది. ప్రజాస్వామ్యయుతంగా, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, ప్రజారంజకంగా పాలించిన కొందరు మాత్రమే చరిత్రలో మిగిలిపోయారు. రాజ్యాధికారం కోరుకునే వారు చేసే పూజలు, వ్రతాలే నిజమైన మత విధానాలుగా విషప్రచారం చేసుకొని, మిగతావాటిని అణచివేయడమే రాజ్యం ప్రధాన విధిగా మారింది. ఇప్పుడు ప్రపంచంలో ఇస్లాం చేస్తున్నది అదే. ప్రపంచమంతా తన అధికారమే కావాలనే రాజ్యకాంక్షతోఇస్లాం పేరకొందరు ఉగ్రవాదులు గా మారి కిరాతకంగా ప్రజలను ఊచకోత కోస్తున్నారు. అది అంద రు ఇస్లాం మతస్తుల అభిమతంకాదు. ఇలా కొంత మంది ముఠాలు గా ఏర్పడి, ప్రజలకు వ్యతిరేకంగా దాడులు చేసి, వారిని హింసించేమతవాదులు రాజ్యాధికారానికి రావాల్సిన అవశ్యకత ఏమిటనే ప్రశ్న యువతలో కలగాలి. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకో వాలంటే ఏకాగ్రత అవసరం. దానికి మతం ఒక్కటే ఆధారంకాదు. మన వాఙ్మయ సంపదంతా మనిషి జ్ఞానసంపదను పెంచడానికి, ఆనాటి రుషులు, మేధావులు తమకు తెలిసిన పద్ధతిలో క్రోడీకరించి మనకు అందించారు. అందులో ఈనాటి సాహిత్యంలానే అన్ని రకాల విద్యలు, ఆచారాలు, పద్ధతులు, విధివిధానాలు ఉండవచ్చు. అందులోని మంచిని మాత్రమే గ్రహించాలి. మూఢనమ్మకాలను ప్రోత్సహించే వాటిని విసర్జించి, మనిషి అభివృద్ధిని, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకొనే జ్ఞానాన్ని స్వీకరించాలి. మతభక్తే దేశభక్తి అని చేసే ప్రచారాన్ని తరిమికొట్టాలి. మనిషిని ప్రేమించలేనివాడు దైవాన్ని కూడా ప్రేమించలేడనే సత్యాన్ని గ్రహించాలి. మతం ఒకరిస్వంతం. దేశం అందరి ఉమ్మడిఆస్తి. మతం ఒక భావన. దేశం ఒక అస్తిత్వం. అస్తిత్వం లేకుండా మతం ఉండలేదు. మతం కోరుకొనేది అస్తిత్వమే. దానికొరకే రాజ్యాధికారం. రాజ్యాధికారం లేకుండా మతం ఉండలేదు. అదే మతాన్ని ఊతంగా తీసుకొని రాజ్యాధికారం సాధించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారు. నియంతలుగా మారారు. ప్రజలే మళ్లీ ఆ నియంతలను ఎదిరించి ప్రజారాజ్యాలను స్థాపించుకొన్నారు. ఆ ప్రజారాజ్యాలను సంక్షేమ రాజ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే. ప్రజలలోని విచక్షణను కాదని, దానికి మసిబూసి మారేడుకాయ చేసినట్లు మతం అంటేనే దేశం. దేశం అంటేనే మతం అనే దురహంకార పూరిత భావనలను తిప్పికొట్టలేకపోతే ప్రజాజీవనం అల్లకల్లోలం అవుతుంది. మతం మనిషిని ఎదిగించి కొత్తజీవితం ఇచ్చేదిగా ఉండాలి. కాని అది మనిషి ఎదుగుదలను నిలిపేదిగా ఉండకూడదు. దేశం అంటే ప్రజలే. ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు. ప్రజలే లక్ష్యంగా, ప్రజలే గమ్యంగా, వారి సుఖసంతోషాలే ధ్యేయంగా రాజ్యం ప్రజలకొరకు, ప్రజలచే, ప్రజలతో నడపబడుతుంది. సర్వేజనా సుఖినోభవంతు అనే నానుడిని రాజ్యం, రాజ్యాధినేతలందరూ అక్షరాల పాటించాలనేదే ప్రజల కోరిక. నేటియువతలో ఆర్థికస్వాతంత్ర్యం కావాలనే కోరికమాత్రమే ఉండే విధమైన విద్యావిధానాలను మనం ఆశ్రయించడం ఈనాటి యువత దురదృష్టం. ఈ దురవస్థను మార్చగల శక్తి యువతదే. ❐

రేపు షార్ నుంచి రాకెట్ ప్రయోగం

- పిఎస్ఎల్వి సి-39 ప్రయోగానికి రంగంసిద్ధం - షార్లో కీలక సమావేశాలు

- ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్ మార్గదర్శి ఉపగ్రహంతో నావిగేషన్ సేవలు

శ్రీహరికోట (తడ), ఆగస్టు 29, ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు 41 వ పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగానికి సిద్ధమయ్యారు. పిఎస్ఎల్వి సి-39 పేరుతో ఈ రాకెట్ను రూపొందించారు. ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో ఎక్స్ ఎల్ తరహాలో ఈ భారీ రాకెట్ను తయారు చేశారు. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి గురువారం రాత్రి 7.00గంటలకు రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ రాకెట్ ద్వారా ఇస్రో రూపొందించిన ఐఆర్ఎన్ఎస్ఎస్ 1హెచ్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. 1425 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం మార్గదర్శి సేవల కోసం రూపొందించారు. ఈ సిరీస్లో ఇప్పటికే ఏడు ఉపగ్రహాలను ఇస్రో షార్ నుంచి పిఎస్ఎల్వి రాకెట్ల ద్వారానే ప్రయోగించింది. అయితే అందులో ఒక ఉపగ్రహం సాంకేతిక లోపంతో సక్రమంగా పనిచేయకపోవడాన్ని గుర్తించి దానికి రీప్లేస్గా ఈ ఉపగ్రహం ప్రయోగం అవసరమైంది. భారత్కు సొంతంగా జిపిఎస్ వ్యవస్థ అందించేందుకు ఈ మార్గదర్శి ఉపగ్రహాల శ్రేణిని తయారుచేసుకున్నారు. సొంతంగా దీనికి నావిక్ అనే పేరు పెడుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ప్రకటించారు. ఇప్పటిదాకా విదేశీ పరిజ్ఞానంతో ఆధారపడిన భారత్ ఇక నుంచి సొంత నావిగేషన్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గత కొన్నేళ్లుగా చేస్తున్న కృషి ఫలించనుంది. భూ, జల మార్గాల్లో ప్రయాణించే వాహనాలు సరైన జిపిఎస్ వ్యవస్థతో మార్గాలను ఎంచుకునే అవకాశంకోసం ఈ జిపిఎస్ వ్యవస్థ అవసరమై ఉంది.



ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన 8వ నావిగేషన్ ఉపగ్రహం ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్

షార్లో కీలక సమావేశాలు, పరీక్షలు

పిఎస్ఎల్వి సి-39 రాకెట్ ప్రయోగానికి సంబంధించి షార్లో కీలక సమావేశాలు, తుది విడత పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఇక్కడ ఎంఆర్ఆర్ సమావేశం, ల్యాబ్ సమావేశం నిర్వహించారు. రాకెట్ ప్రయోగానికి 29 గంటల ముందు అంటే బుధవారం మధ్యాహ్నం 2గంటలకు కౌంట్డౌన్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్ను విజయవంతంగా పూర్తి చేశారు. శ్రీహరికోటలో పిఎస్ఎల్వి ప్రయోగాలు అంటే శాస్త్రవేత్తలకు ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఈ సిరీస్లో ఇప్పటికే 40 రాకెట్లను ప్రయోగించగా, అందులో 39 వరుస విజయాలు సాధించి ఉన్నాయి. 40వ విజయం కోసం పిఎస్ఎల్వి సి-39 ప్రయోగాన్ని ఆస్వాదించేందుకు షార్తో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. దిక్సూచి వ్యవస్థలో గతంలో ఎన్నో పరిశోధనల అనంతరం 2013 జూలై 1 మొట్టమొదటి ఐఆర్ఎన్ఎస్ఎస్ 1ఎ ఉపగ్రహాన్ని షార్ నుంచి ప్రయోగించారు. ఇప్పటిదాకా ఈ సిరీస్లోని చివరి 7వ ఉపగ్రహం 2016 ఏప్రిల్ 28న ప్రయోగించారు. అయితే ఈ ఉపగ్రహాలన్నీ విజయవంతంగా కక్ష్యకు చేరినప్పటికీ సిరీస్లోని మొట్టమొదటి ఉపగ్రహంలో సాంకేతిక లోపం తలెత్తి సక్రమంగా పనిచేయడం లేదని గుర్తించారు. సాధారణంగా ఇతర ఉపగ్రహాల ప్రయోగ సమయాన ఒక్కో రాకెట్ ద్వారా ఎక్కువ ఉపగ్రహాలు అంతరిక్షంలో వేర్వే కార్యక్రమంలో ఇస్రో వాణిజ్య లాభాలు ఆర్జిస్తూ వస్తోంది. అయితే ఒక్క మార్గదర్శి ఉపగ్రహాల ప్రయోగంలో మాత్రం ఒక రాకెట్తో ఒకే ఉపగ్రహం ప్రయోగిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో గురువారంనాటి రాకెట్లోను ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే అమర్చి ప్రయోగానికి సిద్ధం చేశారు.

నాలుగు దశల పిఎస్ఎల్వి సి-39

44.4 మీటర్ల పొడవు, 321 టన్నుల బరువుతో పిఎస్ఎల్వి సి-39 రాకెట్ను రూపొందించారు. ఈ రాకెట్ ఎలక్ట్రికల్ సబ్ జియో సింక్రనస్ (ట్రాన్స్ఫర్ ఆర్బిట్)లోకి దూసుకెళ్లి ఉంది. గతంలో ఏడు ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహాలతో పాటు మార్స్ ఆర్బిటర్ మిషన్ వంటి కీలక ప్రయోగాలలోను పిఎస్ఎల్విని ఆరు శక్తివంతమైన స్ట్రాపాన్ బూస్టర్లతో నిర్మించి ఉన్నారు. ఈ ఏడాది ఒకేసారి 104 ఉపగ్రహాలను మోసుకెళ్లి రికార్డు సృష్టించిన పిఎస్ఎల్వి రాకెట్ కూడా ఇదే తరహాలో రూపొందించారు. దీనితో పిఎస్ఎల్వి సి-39 రాకెట్ ప్రయోగంపై శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. భూమికి దగ్గరగా 244 కిలోమీటర్ల పెరిజి, భూమికి దూరంగా 20,650 కిలోమీటర్ల అపోజి అంతరిక్ష కక్ష్య మధ్యలో భూమధ్య రేఖకు 19.2 డిగ్రీల ఏటవాలులో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి చేరిన వెంటనే అందులోని రెండు సోలార్ ప్యానెళ్లు విచ్చుకొని సంకేతాలు భూకేంద్రాలకు అందిస్తాయి. బెంగళూరు సమీపంలోని మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటి (హాసన్) కేంద్రం ద్వారా ఈ ఉపగ్రహ సంకేతాలు అందుకొని ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు నియంత్రిస్తారు. పదేళ్ల కాలం ఈ దిక్సూచి ఉపగ్రహం అంతరిక్షం నుంచి భారత శాస్త్రవేత్తలకు తన సేవలను అందజేసే అవకాశం ఉంది. ఇన్ని ప్రత్యేకతల కారణంగా షార్లో పిఎస్ఎల్వి సి-39 రాకెట్ ప్రయోగ విజయం కోసం శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు.

మంత్రి 'కాల్వ'కు సిఎం అభినందన



మంత్రి కాల్వకు కేక్ తినిపిస్తున్న మంత్రి లోకేష్

సచివాలయం, ఆగస్టు 29, ప్రభాతవార్త: రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్రావులను సిఎం చంద్రబాబు అభినందించారు. మంగళవారం ఉండవల్లిలో సిఎం నివాసంలో వీరు కలిశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన వీరివురిని సిఎం ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్కు కూడా విజయోత్సవ కేకను తినిపించారు.

ఒకే వేదికపై భూసంబంధిత శాఖలు

క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానంతో పోర్టల్ ఏర్పాటు

భూపరిపాలన ప్రధాన కమిషనర్ అనీల్చంద్ర పునీత్

తిరుపతి రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త: భూములతో సంబంధంవున్న శాఖలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి, క్లౌడ్ పరిజ్ఞానంతో పోర్టల్ను సిద్ధం చేయటానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర భూ పరిపాలనా ప్రధాన కమీషనర్ అనిల్చంద్ర పునీత తెలిపారు. దీనికి సంబంధిత శాఖాధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం చిత్తూరు జిల్లా తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాల సమావేశ మందిరములో పలు భూసమస్యలు, భూ బ్యాంకు, రైతుల సేవలో రెవెన్యూశాఖ జిల్లాలో అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమీషనర్ అనీల్ చంద్ర పునేత మాట్లాడుతూ 6నెలల్లో రెవెన్యూ శాఖ నుండి కొత్త పోర్టల్ రూపొందించడం ఈ సమీక్షా సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ పోర్టల్లో రెవెన్యూ, పురపాలక, సర్వే, రిజిస్ట్రేషన్, పంచాయితీరాజ్ శాఖలు భాగస్వామ్యం అవుతాయని తెలిపారు. పోర్టల్ ద్వారా ప్రతి సర్వేనెంబర్కు సంబంధించిన సమస్త వివరాలను తెలియజేయడం జరుగుతుందని, దీని వల్ల సివిల్ వివాదాలు తగ్గుతాయని తెలిపారు. జిల్లాలో ఫారెస్ట్ సరిహద్దు అటవీ భూములకు సంబంధించిన కొలతలను కొలిచే సమయంలో దానికి సంబందిత రికార్డులు సక్రమంగా ఉండాలని, త్వరలో రెవెన్యూ, ఫారెస్టు శాఖ సమన్వయంతో అటవీ భూములకు సంబంధించిన ప్రాంత సరిహద్దులపై సమీక్షా సమావేశం నిర్వహించి సరిహద్దులను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. అటవీకి సంబంధించిన భూ సమస్యలు మీ ద్వారా పరిష్కారం కాకపోతే ఆ సమస్యను తనవద్దకు తీసుకువస్తే ఉన్నతస్థాయిలో ఆ సమస్యను పరిష్కరించటానికి చర్యలు చేపడతామని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాలలో అనేక పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని, పారిశ్రామిక వేత్తలకు మనం భూ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ జిల్లాలో 5ప్రాంతాలలో రైల్వే పనులకు భూసేకరణ నిర్వహించడం జరిగిందని, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజక వర్గాలలో 4వేల ఎకరాలు వివిధ పరిశ్రమల స్థాపనకు భూ సేకరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కృష్ణ నీటిని కుప్పం తరలించటానికి భూ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో రెండు పారిశ్రామిక క్యారిడార్లకు, జాతీయ రోడ్డు విస్తరణ ద్వారా భూ సేకరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 84వేల ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మీ-సేవ ద్వారా మంచి ఫలితాలు సాధించుచున్నామని ఆయన సిసిఎల్ ఎ కమీషనర్కు వివరించారు. అనంతరం తిరుపతి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి డివిజన్ పరిధిలో భూమి కొనుగోలుపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ కొనుగోలుపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భూములు కోనుగోలు పథకం ద్వారా డివిజన్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 10వ తేదీన రైతుల సేవలో రెవెన్యూ శాఖ 1బి అడంగల్ కాఫీలను గ్రామసభల ద్వారా అభ్యర్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డి, తిరుపతి అర్బర్, రూరల్, తొట్టంబేడు తహాశీల్ధారులు, ఏఓ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- లేకుంటే జనసేన పార్టీ తనవంతు పాత్రకు సిద్ధం - ప్రభుత్వానికి పవన్కల్యాణ్ లేఖ

హైదరాబాద్, అగస్టు 28, ప్రభాతవార్త: సమ్మె చేస్తున్న వ్యవసాయ విద్యార్థుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని జనసేన అధినేత పవన్కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే జనసేన పార్టీ తనవంతు పాత్ర పోషించేందుకు ఏమాత్రం వెనుకాడబోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు ఆయన మంగళవారం ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. గత 25 రోజుల నుండి ఆంధ్రప్రదేశ్లోని 11 వ్యవసాయ కళాశాలల్లో చదువుతున్న మూడు వేల మంది బిఎస్సీ విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రతినిధులు పవన్కల్యాణ్ను కలిసి సమ్మె చేస్తున్న పరిస్థితులను గూర్చి వివరించారు. వ్యవసాయ అధికారుల నియామకాల్లో గతంలో ఉన్న జిఒ 16ను కొనసాగించాలని, ఇటీవల విడుదల చేసిన 64 జిఒను నిలుపుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నట్లు పవన్కల్యాణ్ ఆ లేఖలో తెలిపారు. విద్యార్థులు చెప్పిన విషయాలు వారి డిమాండ్లలో కొన్ని చాలా సహేతుకంగా కనిపించాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడి ప్రభుత్వ హయాంలో జారీ అయిన 16 జిఒ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అమలులో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సమ్మెను మూడు వేల మంది విద్యార్థులకు సంబంధించిన విషయంగా జనసేన పార్టీ చూడడం లేదని, లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలకు చెందిన సమస్యగా చూస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు



పట్టంకట్టాలని చూచించారు. నిద్రాహారాలుమాని ఎంసెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేనివారు ఒక సర్టిఫికెట్ను సంపాదించి వ్యవసాయ అధికారులుగా పనిచేస్తుండడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఐసిఎఆర్ గుర్తింపు లేని కళాశాలల నుండి వచ్చినవారు రైతులకు మెరుగైన సేవలు ఎలా అందించగలరని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందో లేదో తేల్చేది ఐసిఎఆర్ అని, ఈ సంస్థ గుర్తింపు ఉండి రాష్ట్రంలో చదువుతున్న వ్యవసాయ పట్టభద్రులకు ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యం లేకపోవడం గమనించదగ్గ విషయమని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు కోటి ఎకరాలకు పైగా భూముల్లో వ్యవసాయం సాగవుతోందని వివరించారు. లక్షలాది మంది రైతులు ఈ భూములను సాగు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయం లాభిసాటిగా లేదని కొందరు రైతులు చేనుకు దూరమైపోతుంటే.. మరికొందరు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. ఇటువంటి దుస్థితి పోవాలంటే.. నిపుణులైన వ్యవసాయాధికారులు రైతులకు అండదండగా ఉండాలని స్పష్టం చేశారు. అటువంటి వ్యవసాయ అధికారులు కావాలంటే ప్రతిభకు పట్టంకట్టాల్సిన అవసం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మేలైన వ్యవసాయ విద్య అందాలంటే ఐసిఎఆర్ వంటి సంస్థల అజమాయిషీ అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే ఐసిఎఆర్ను ఏర్పాటు చేసినప్పుడు దానికి చట్టబద్ధమైన అధికారం కల్పించ లేదని, ఇందువల్ల ఆ సంస్థ మరింత సమర్థంగా వ్యవహరించలేకపోతోందని అన్నారు. అనధికారికంగా ఏర్పాటైన బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియావంటి సంస్థలు కూడా రాజ్యమేలుతుండగా, ఐసిఎఆర్కు ఆపాటి అధికారాలు ఇవ్వకపోవడం శోచనీయమని చెప్పారు. విద్యర్థులు ఆరోపిస్తున్నట్లుగా ఎవరైనా తప్పుడు సర్టిఫికెట్లతో వ్యవసాయశాఖలో ఉద్యోగాలు పొంది ఉంటే.. అటువంటి వారిపై తక్షణం విచారణ జరిపి దోషులైన వారిని ఉద్యోగం నుండి తొలగించాలని పవన్కల్యాణ్ డిమాండ్ చేశారు.

చట్టాలంటే లెక్క లేదు, కోర్టులను గౌరవించడం లేదు

టిడిపి నేతలపై ఇష్టమొచ్చినట్లుగా కేసులు ఎత్తివేస్తున్నారు: ఎమ్మెల్యే ఆళ్ల



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: చట్టాలను లెక్క చేయడం లేదని, కోర్టులను గౌరవించడం లేదని వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి విమర్శించారు. సిఎం చంద్రబాబు టిడిపి నాయకులపై ఉన్న కేసులను ఇష్టమొచ్చినట్లుగా ఎత్తివేయడం చాలా దారుణమన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబుకి చట్టాలంటే లెక్కలేదని, కోర్టులని పట్టించుకోవడం లేదన్నారు. హత్యలు, అత్యాచారాలువంటి కేసుల్లో నిందితులపై కేసులు ఎత్తివేస్తే బాధిత కుటుంబాలు ఏమవ్వాలని ప్రశ్నించారు. అన్యాయానికి గురైన ప్రజలకు ఏంసమాధానం చెపుతారని నిలదీశారు. కేసులు ఎదుర్కొంటున్న వారిలో స్పీకర్ కోడెల శివప్రసాద్, ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి, మంత్రులు గంటా, అచ్చెన్నాయుడు, ఆనంద్బాబు, కొల్లు రవీంద్ర తదితరులున్నాయని వెల్లడించారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వకూడదని జిఒ ఇచ్చి తమ పార్టీ నాయకులను కాపాడేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి జిఒలు ఇవ్వకూడదని ఇచ్చిన జడ్జిమెంట్నుకూడా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ జిఓలను తక్షణమే చంద్రబాబు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాల హక్కులను అడ్వాన్సుడ్ టెలీకమ్యునికేషన్కు అక్రమంగా ఇచ్చారంటూ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ పిటిషన్ను స్వీకరించిన హైకోర్టు రెండు వారాల్లో కౌంటర్ దాఖలుచేయాలని ఎపి ప్రభుత్వానికి, అడ్వాన్సుడ్ టెలీకమ్యునికేషన్కు ఆదేశాలు జారీచేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు పిలువకుండా, స్పీకర్ ఆదేశాల మేరకు ఎపి ప్రత్యక్ష ప్రసారాల హక్కులను కట్టబెట్టారన్నారు. ఈ హక్కులను ఎలా ఇచ్చారనే ఆర్టిఐ కింద తాను అడిగానని, అందులో స్పీకర్ ఆదేశాల మేరకు 2018 చివరివరకూ నామినేషన్ ప్రాతిపదికన సమాయభావంవల్ల అడ్వాన్సుడ్ టెలీ కమ్యునికేషన్ హక్కులు కేటాయించినట్లు స్పష్టంగా ఉందన్నారు. స్పీకర్ ప్రివిలేజ్ కిందకు ఇది రాదని చట్టాలు స్పష్టంగా చెపుతున్నాయన్నారు. ఈ హక్కులు కేటాయించేందుకు టెండర్లు పిలవాల్సి ఉంటుందని, ప్రతిపక్షానికి, పాలకపక్షానికి సంధానకర్తగా వ్యవహరించాల్సిన స్పీకర్ తన విధులను నిర్వర్తించకుండా, తమ సభ్యుల గొంతులను నొక్కేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాల హక్కుల కేటాయింపులో క్విడ్ప్రో జరిగిందన్నారు.

భక్తులకు ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు: జెఇవో శ్రీనివాసరాజు



తిరుపతిలో మంగళవారం వారంతపు సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న జెఇఒ శ్రీనివాసరాజు

తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్త: రుమలలో సెప్టెంబరు 23 నుంచి ప్రారంభంకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అదరహో అనిపించేలా చేయాలని, ఎక్కడా రాజీధోరణి లేకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తుల రద్దీకి తగ్గట్లు మాఢవీధుల్లోనేగాక ఇతరత్రా 11ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేస్తున్నట్లు జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు. శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ,ఇప్పటి వరకు జరిగిన పనులపై మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపు ఐదుగంటలకుపైగా అన్నమయ్యభవన్లో టిటిడి సివిఎస్వో ఆకేరవికృష్ణతో కలసి వారపుసమీక్షాసమావేశంలో పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా జెఇవో శ్రీనివాసరాజు మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగేలా మరింత భక్తిభావం కలిగించేలా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుజరుగుతూన్నాయన్నారు. సెప్టెంబర్ 23నుంచి ప్రారంభంకానున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు టిటిడిలోని అన్నివిభాగాలు సిద్ధమయ్యాయన్నారు. ఇంజనీరింగ్ పనులు దాదాపు పూర్తికావచ్చాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది తిరుమలలో బ్రహ్మోత్సవాలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఐదుఅదనపు ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేస్తున్నట్లు జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 27వతేదీ జరిగే గరుడసేవకు భక్తులు విశేషంగా విచ్చేసే వీలున్నందున తిరుపతిలోని భారతీయవిద్యాభవనం పాఠశాల మైదానం, దేవలోక్ప్రాంగణంలో 2500 నాలుగుచక్రాల వాహనాలు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లుచేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి సివిఎస్వో ఆకే రవికృష్ణ, అదనపు ఎఫ్ఎసిఎవో బాలాజీ, ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో భారీ దోపిడీ

- బంగారం వ్యాపారిని కట్టేసి నగలు దోచుకున్న వైనం

- తుపాకీతో కాలుస్తామని బెదిరించిన తీరు

- మూడు కేజీల బంగారం దోపిడీ , రంగంలోకి దిగిన పోలీసులు

విశాఖ క్రైం, ఆగస్టు 29, ప్రభాతవార్త: విశాఖలో భారీ దోపిడీ జరిగింది. ప్రణాళిక బద్ధంగా జరిగిన ఈ దోపిడీలో మూడు కేజీల బంగారాన్ని దుండగులు దోచుకుని పరారయ్యారు. బీహార్ తరహాలో తుపాకీ సంస్కృతి మాదిరిగానే నేరస్తులు తుపాకులతో బెదిరించి బంగారం వ్యాపారిని తాళ్లతో కట్టేసి దర్జాగా నగలు కాజేసినతీరు సినిమానే తలపించింది. విశాఖలో పట్టపగలు జరిగిన దోపిడీతో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దోపిడీ సమాచారంపై పోలీసు ఉన్నతాధికారులు, డాగ్స్వాడ్, వేలిముద్ర నిపుణుల బృందాలతో రంగప్రవేశం చేశారు. అన్ని చెక్పోస్టుల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేశారు. వివారాలలోకి వెళితే పిఎంపాలెం ట్రాఫిక్ పోలీస్స్టేషన్ పక్కన ఓ ఇంట్లో రాఖేష్కుమార్ బంగారం వ్యాపారి అద్దెకు వుంటున్నాడు. ఆర్డర్లపై బంగారం నగలను తయారుచేసి బంగారం దుకాణాలకు సప్లై చేస్తుంటాడు. రాఖేష్కు ఏడాదిన్నరక్రితం మంగళగిరి, గుంటూరు జిల్లాకు చెందిన పళ్ళా వెంకటరమణ అనే మరో బంగారం వ్యాపారితో పరిచయమైంది. ఇద్దరు అనేకసార్లు వ్యాపార లావాదేవీలు చేశారు. అదే నమ్మకాన్ని ఆసరాగా తీసుకొని రాఖేష్కుమార్ మంగళగిరి వ్యాపారి వెంకటరమణకు కొత్త మోడల్స్ నగలు తీసుకువస్తే వ్యాపారం చేద్దామని చెప్పాడు. ఇంటికి నగలు తీసుకువస్తే డబ్బులు చెల్లిస్తానని నమ్మించాడు. దీంతో వ్యాపారి వెంకటరమణ సుమారు 3కేజీల విలువ చేసే నగలను రాఖేష్ ఇంటికి తీసుకు వెళ్లాడు. అప్పటికే రాఖేష్ ఇంటో అతనితోపాటు మరో నలుగురున్నారు. ఇంట్లోవున్న నలుగురు వెంకటరమణ వద్దకు వచ్చి తుపాకీ చూపించి చంపుతామని బెదిరించారు. ప్లాస్టిక్ తాడుతో వెంకటరమణను కట్టేసి పోలీసులకు రాఖేష్తోపాటు ఆ నలుగురు దుండగులు పరారయ్యారు. కొంతసేపటికి తాళ్లు విప్పుకున్న వెంకటరమణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసాడు. క్రైం డిసిపి షిమోషీ బాజ్పాయ్, క్రైంటీం, సిసిఎస్టీం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఫింగర్ ప్రింట్స్ బృందం వేలిముద్రలను సేకరించారు. డాగ్స్వాడ్ద్వారా నిందితులు ఎటువెళ్లారో గుర్తించేప్రయత్నం చేశారు.

విద్యుత్ ఆదాకు సన్నద్ధం

- ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగ చర్యలు

- ఇపిడిసిఎల్, వైజాగ్లో విద్యుత్ సమర్ధ వినియోగ పద్ధతులు అమలు

- ఏటా రూ.8.23 లక్షల యూనిట్ల విద్యుత్ ఆదా

- విద్యుత్ ఆదా ఛాంపియన్ చంద్రబాబు: సిఎస్

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త: ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ విద్యుత్ సమర్ధ వినియోగ పద్ధతులను అమలుచేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందుకు సమగ్ర విధానాన్ని కూడా రూపొందించింది. ఈ మేరకు అన్ని శాఖల్లోనూ విద్యుత్ ఆదా చేసే పరికరాలను అమర్చి బిల్లులను తగ్గించే ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన ఆదా మిషన్ (ఎపిఎస్ఇసిఎం) 6వ కార్యవర్గ సమావేశంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్కుమార్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన, వ్యవసాయం, పరిశ్రమలు, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్య, దేవాదాయ, ధర్మాదాయ, పాఠశాల విద్యశాఖల్లోనూ విద్యుత్ సమర్ధ వినియోగ పద్ధతులను అమలు చేయడంద్వారా ఏటా వాడే విద్యుత్తులో 25శాతం ఆదా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలకూ ఏటా 52,000మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమవుతుందని, సమర్ధ విద్యుత్ వినియోగం వల్ల ఆదా అయ్యే విద్యుత్ 13000మిలియన్ యూనిట్లు ఉండబోతోందని ఆయన వివరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకూ విద్యుత్ సమర్ధ వినియోగ చర్యలు అమలును తప్పనిసరి చేసామని సీఎస్ చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల భవనాలను స్టార్ బిల్డింగ్లుగా చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని



ఆయన చెప్పారు. విద్యుత్ వినియోగం సమర్ధవంతంగా చేసే భవనాలను స్టార్ బిల్డింగ్లుగా ప్రభుత్వం గుర్తిస్తుందని, పాత విద్యుత్ ఉపకరణాలను తీసేసి, విద్యుత్ను ఆదా చేసే ఉపకరణాలనుర బిగించడం ద్వారా ఆయా భవనాలను స్టార్ బిల్డింగ్లుగా మారుస్తారన్నారు. ఇందుకు కోసం 5స్టార్ రేటింగ్ ఉన్న ఉపకరణాలనే వాడతారన్నారు. అలాంటి ఉపకరణాలనే ఆయా శాఖలు ఇకపై కొనుగోలు చేసేలా ప్రభుత్వ నిబంధనలు రూపొందిస్తుందని ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. విద్యుత్ ఆదా చేసే విషయంలో ప్రభుత్వ శాఖలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని దినేష్కుమార్ కోరారు. తమ కార్యాలయాల్లో చేసిన విద్యుత్ ఆదా చర్యలకు ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన పొందించాలని ఆయన ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. పరిశ్రమలు, వ్యవసాయం, పాఠశాల విద్య తదితర శాఖలకు విద్యుత్ ఆదా చేసేందుకు చర్యల విషయమై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సమర్ధ వినియోగ అభివృద్ధి సంస్థ సాయంతో ఇంధన ఆడిట్ను నిర్వహించాలని చెప్పారు. భారీగా విద్యుత్ ఆదా చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని విద్యుత్ ఆదా చాంపియన్గా కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆదా కోసం అమలు చేస్తున్న చర్యలను అనుసరించడానికి పలు రాష్ట్రాలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇటీవల వైజాగ్లో నిర్వహించిన విద్యుత్ ఆదాపై జాతీయస్థాయి సదస్సులో ఆయా రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సమర్ధ వినియోగ పద్ధతుల గురించి తెలుసుకుని కొనియాడాయని వెల్లడించారు. సీఎస్ సూచనలకు స్పందించిన ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్జైన్ ఇప్పటికే వైజాగ్లోని ఈపీడీసీఎల్ కార్యాలయంలో విద్యుత్ సమర్ధ వినియోగ పద్ధతులను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యకార్యదర్శి ఇచ్చిన వివరాలకు సీఎస్ సంతృప్తి వ్యక్తం చేసి, విద్యుత్ అధికారులను అభినందించారు. విద్యుత్ వినియోగ పద్ధతుల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని దినేశ్కుమార్ చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం 500ప్రభుత్వ భవనాల్లో రూ.100కోట్లతో విద్యుత్ ఆదా కోసం సమర్ధ వినియోగ పద్ధతులను అమలు చేస్తారన్నారు. వెంటనే సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ స్కూళ్లు, హాస్టళ్లతో పాటు ఇతరశాఖల్లో విద్యుత్ ఆదా చర్యలు చేపడతామని చెప్పారు.

వార్త, హైదరాబాద్, బుధవారం ఆగస్టు 30, 2017

తెలుగుభాషా సాహిత్యానికి ఆకాశవాణి సేవ మార్గదర్శకం

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' సదస్సులో మాట్లాడుతున్న డా. కె.వి.రమణాచారి

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 29 ప్రభాతవార్త: మన మాతృభాష అయిన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తెరిగి 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' శీర్షికన రెండు రోజులపాటు ప్రముఖులతో సదస్సును నిర్వహించి అన్నిశాఖల వారికి తెలుగు భాషాభివృద్ధికి చేయాల్సిన ప్రాధాన్య తను గుర్తుచేస్తూ ఒక మార్గదర్శకంగా ఆకాశవాణి హైదరాబాద్ నిలిచిందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి ఎంతో ఆనందోత్సాహాల మధ్య ఉద్వేగంతో పేర్కొన్నారు. ఈ రోజు తెలుగు భాషా దినోత్సవం నాడు యాదృచ్ఛికంగా ఈ సదస్సు జరగడం ముదావహమని ఆయన అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, ఆకాశవాణి హైదరాబాద్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరిగే 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' అనే అంశంపై సదస్సు నిన్న సోమవారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రారంభమైన విషయం మా పాఠకులకు విదితమే. సదస్సు రెండవ ఆఖరిరోజు ముగింపు సభ మంగళవారం సాయంత్రం 4.15 గంటలకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డా. కారంచేడు వెంకట రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ అకాశవాణి అమ్మలాంటిదని, ఎలానైతే అమ్మను మరచిపోలేమో అలాగే మన అమ్మ భాష అయిన తెలుగును కాపాడడం ఆకాశవాణి హైదరాబాద్ చేస్తున్న కృషి అనితర సాధ్యమని కితాబిచ్చారు. భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకటయ్యానాయుడు ఉభయ తెలుగు రాష్ట్రాలు తనకు ఆత్మీయ సత్కారం గావించిన సందర్భంగా ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులైన చంద్రులు తెలుగు భాషను పరిరక్షించడంలో కృషిచేయాలని ఉద్బోధించడం కూడా జరిగిందని, ఇకనైనా రెండు రాష్ట్రాల్లో తెలుగు భాష భాసిల్లుతుందని ఆశిద్దామని అన్నారు. భాషాభివృద్ధికి కేవలం ప్రభుత్వాలే కాకుండా ఎవ్వరికి వారు అందుకు తమవంతు కృషి చేయాలని సూచించారు. తెలుగు భాషాభివృద్ధికి విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు చేయాల్సిన పనిని 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' అంశంతో రెండురోజుల సదస్సు నిర్వహించి ఆకాశవాణి చేసిన కృషి పాలకులకు తెలుగును కాపాడడంలో వెనుకంజ వేయకూడదన్న విషయాన్ని ఆలోచింపజేస్తుందని నమ్ముతున్నానని తన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఆకాశవాణి ప్రసారాలు అతి సామాన్యులకు, నిరక్షరాస్యులకు చేరవేస్తూ తనవంతు బాధ్యతను సంపూర్ణంగా నిర్వహిస్తుందని, ముఖ్యంగా ఆకాశవాణి ప్రసారాల్లో నిరాధార మాటలుండవని స్పష్టం చేస్తూ, అలాంటి వాటిని సెన్సార్ చేసే శక్తి కేవలం ఆకాశవాణికే ఉందని, ఆకాశవాణి సత్యవాణి అని రమణాచారి ప్రశంసించారు. ఆకాశవాణిలో పనిచేయడం ఒక వరమని, ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తే తరతరాలకు మార్గదర్శకులుగా మిగులుతారని, చిత్తశుద్ధితో పనిచేస్తే సంతృప్తి, సంతోషం కలుగుతుందని ఆయన సూచించారు. ఈ రెండు రోజుల సదస్సుకు భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అందించిన అశేష సహాయ సహ కారాన్ని ఎంతగానో అభినందించారు. కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సంచాలకుడు ఆచార్య ఎన్.గోపి తన అధ్యక్షోపన్యాసంలో 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' అంశంపై జరిగిన ఈ రెండు రోజుల సదస్సు ఒక కుటుంబమంతా కలిసి జరుపుకొన్న పండుగలా ఉందని అన్నారు. ఈ సదస్సులో 16మంది నిష్ణాతుల పత్రసమర్పణలు మాటల తోటలో 16రకాల సుగంధ పుష్పాలను అందించినట్లుందన్నారు. ఈ 16 పత్రసమర్పణలను ఆకాశవాణి పుస్తకరూపంలో రెండు నెలల్లో తీసుకువచ్చేందుకు ఆకాశవాణి సహాయ సంచాలకుడు వి.ఉదయశంకర్ సంసిద్ధతను తెలియజేసినందుకు ఎంతగానో అభినందిస్తూ పుస్తకం వేస్తే తాను ఉద్యోగ విరమణ చేసినా పుస్తకం ద్వారా మీ కీర్తి విరమణ కాదని చమత్కరించారు. ఆ పుస్తకం అందరికీ ఒక రిఫరెన్స్‌గా ఉపయోగపడుతుందని కూడా చెప్పారు. తెలుగు భాష పరిరక్షణకు ప్రభుత్వాలు గట్టి కృషిచేయాలని కోరుతూ అభివృద్ధి పేరుతో భాషా సాహిత్యాలను బలిపెడితే అభివృద్ధి అసాధ్యమని స్పష్టం చేస్తూ మాతృభాష అభివృద్ధికి ఏవిధంగా కూడా ఆటంకం కాదని తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈరోజు రేడియోలో మహిళా చైతన్య కార్యక్రమాలుపై పి.వేదవతి, హాస్యంపై పిఎస్.భట్, భక్తి సాహిత్య ప్రచారం-హరికథ- యక్షగానాలుపై మల్లాది సూరిబాబు, జానపద సాహిత్యంపై సుమనస్పతి రెడ్డి, వ్యవసాయ ప్రసారాలు, ప్రజల భాషపై జి.విజయకుమార్, లలిత సంగీతంపై కలగా కృష్ణమోహన్, సైన్స్ కార్యక్రమాలుపై కె.బి.గోపాలం, బాలసాహిత్యానికి రేడియో సేవపై ముంజులూరి కృష్ణకుమారి, రేడియోలో వార్తా రచనలుపై సమ్మెట నాగ మల్లేశ్వరరావులు పత్రసమర్పణలు గావించారు. చివరిగా ఆకాశవాణి హైదరాబాద్ సహాయ సంచాలకుడు వి.ఉదయశంకర్ ఇలాంటి సదస్సులు ఆకాశవాణి శ్రోతలకు మరింత సాన్నిహిత్యాన్ని పెంచుతాయని, వంద హాస్యనాటికలు రికార్డు చేయాలన్నది ఆకాశవవాణి సంకల్పమని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండురోజుల సదస్సుకు సంధానకర్తగా సి.ఎస్.రాంబాబు వ్యవహరించారు. చివరిగా జరిగిన కవిసంధ్యలో ప్రముఖ కవి సుధామ (ఎ.వెంకట్‌రావు) తమ కవితలు వినిపించారు.



మంగళవారం కామారెడ్డిలో లబ్దిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి జూపల్లి

మహిళలు చైతన్యమైతేనే సమాజాభివృద్ధి

కామారెడ్డి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి జూపల్లి

కామారెడ్డి, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే ముఖ్యంగా మహిళలు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మాత్యులు జూపల్లి క్రిష్ణారావు అన్నారు. ఆయన మంగళవారం జిల్లాలోని బస్వాపూర్, భిక్కనూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ మేరకు ఆయనతో స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. మంగళవాయిద్యాల మధ్య ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న ఆయన చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం, తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు. జిల్లాలో హరితహారం 84 శాతం పూర్తి చేయడంతో అధికారులను అభినందించారు. దానిని వందశాతం పూర్తి చేయాలని అన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతు స్వయంగా పండించిన పంటలను వారే ధర కల్పించుకొని అమ్ముకోవాలని రైతులకు ఆ హక్కు రావాలనే ఉద్దేశ్యంతో ర్వాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్ రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దానికి ప్రత్యేకంగా రూ.500ల కోట్లతో నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల ఏర్పాటుతో యువకులకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పాఠవాలలో చదువుకునేందుకు అవకాశాలు కల్పించినట్లు గర్భిణులకు వైద్య ఖర్చులు తగ్గించేందుకు ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స చేసిన అనంతరం తిరిగి డబ్బులతో సంతోశంగా వెళ్లాలని కేసీఆర్ కిట్ రూపంతో గర్భిణులకు ప్రసవం అనంతరం కిట్ అందజేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళ సమాఖ్య సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా రైతులు ఉపాధి పొంది స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసుకొని ఉపాధి కార్యక్రమాలు చేపట్టి మహిళలు అభివృద్ధి చెందుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీపాటిల్, కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ ముజిబొద్దిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, ఎంపీపీ మంగమ్మలక్ష్మి మ్రపతియాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టగోని రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం, అడవుల అభివృద్ధిలో తెలంగాణదే అగ్రస్థానం

రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: మొక్కల పెంపకంతో పాటు అడవుల అభివృద్ధి, విస్తరణలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి తెలిపారు. 2016-17 సంవత్సరానికిగానూ దేశ వ్యాప్త ంగా 70 కోట్ల 82 లక్షల మొక్కలను నాటాలని కేంద్రం లక్ష్యం నిర్ధేశించిందన్నారు. నిర్ధేశిత లక్ష్యాన్ని అధిగమిస్తూ అన్ని రాష్ట్రాలు కలిపి 133 కోట్ల మొక్కలు నాటాయని ఆయన వివరించారు. ఇందులో ఒక్క తెలంగాణ రాష్ట్ర మే 36 కోట్ల 73 లక్షల మొక్కలను నాటి అగ్రగామిగా నిలిచిందన్నారు. దేశ సగటుతో పోలిస్తే 27.52 వృద్ధిశాతంతో తొలి స్థానంలో నిలిచిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 5 కోట్ల 22 లక్షల మొక్కలను మాత్రమే రాష్ట్రానికి కేటాయించిందని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం అన్ని సవాళ్ళను ఎదుర్కొని జూన్, జూలై, ఆగస్టు మాసాలను లెక్కలోకి తీసుకోకుండానే లక్ష్యాన్ని చేధించి ముందంజలో నిలిచిందన్నారు. హరితహారం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని దాదాపు 37 కోట్ల మొక్కలను నాటిందన్నారు. 2014 జూన్ నుంచి 2016 డిసెంబర్ వరకు దేశంలోనే రికార్డు స్థాయిలో 54 కోట్ల 97 లక్షల మొక్కల ను నాటినట్లు తెలిపారు. అదే విధంగా అడవుల పరిరక్షణలో సైతం దేశంలో 26 శాతం వృద్ధితో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. 2016-17 సంవత్సరానికిగాను దేశ వ్యాప్తంగా 16 లక్షల 83వేల హెక్టార్ల పరిధి లో అడవుల పరిరక్షణ చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించి తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని వేణుగోపాలచారి తెలిపారు.

దివ్యాంగులకు ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలి

వికలాంగుల వేదిక

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: వికలాంగుల కోసం ప్రత్యేకంగా గురుకుల విద్యాలయాల సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిర్ణయించింది. విద్యా, ఉద్యోగాల్లో 5 శాతం రిజ ర్వేషన్లు కేటాయించాలని, డబుల్ బెడ్‌రూమ్‌లలో వికలాంగుల వాటా ఎంతనో ప్రకటించాలని వేదిక రాష్ట్ర ద్వితీయ మహాసభల్లో తీర్మానించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు. రెండు రోజుల కిందట సంగా రెడ్డి పట్టణంలో వేదిక రాష్ట్ర మహాసభలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో 17 తీర్మానాలను ఏకగ్రీవంగా అమోదించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. 91 మందితో రాష్ట్ర కమిటీ 25 మందితో ఆఫీసర్స్ బేరర్స్ నియమించినట్లు చెప్పారు. నూతన గౌరవ అధ్యక్షులుగా ఎం.జనార్ధన్‌రెడ్డి, అధ్యక్షులుగా గోరెంకల నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా ఎం.అడివయ్య, కోశాధికారిగా ఆర్.వెంకటేష్‌లను నియమించినట్లు మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆడివయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో 5 శాతం నిధులను కేటాయించి వికలాంగుల కోసం ప్రత్యేక సబ్‌ప్లాన్ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజకీయ రంగంలోనూ 5 శాతం రిజర్వేషన్లను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళల్లో వికలాంగుల వాటాను తేల్చాలని. వికలాం గులందరికీ అంత్యోదయ కార్డులివ్వాలని, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల ను భర్తీ చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంఆ పెన్షన్‌ను 5వేలకు పెంచడంతో మరిన్ని డిమాండ్ల సాధన కోసం రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

యువతను పెడదోవ పట్టించే అర్జున్‌రెడ్డి సినిమాను నిలిపివేయాలి

కెటిఆర్ సపోర్ట్ బంధువు అయినందుకేనా?: మరోసారి ఫైర్ అయిన విహెచ్



హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: అర్జున్‌రెడ్డి సినిమాపై విహెచ్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సినిమా చూసి యువత చెడిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, సిఎం వెంటనే స్పందిస్తూ సినిమాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ ఈ సినిమాకు ఎందుకు సపోర్టు చేస్తున్నారో చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తన బందువు అయినందుకే సినిమా బావుందని కెటిఆర్ అంటున్నారని నిలదీశారు. ఓవైపు డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రకటిస్తూ మరోవపై డ్రగ్స్ తీసుకునే వారిని ప్రోత్సహించే విధంగా ఉన్న ఈ సినిమా బాగుందనడం యువతకు ఏం చెప్పదలుచుకున్నారని మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించారు. ర్యాగింగ్, పెళ్లికాక ముందే ప్రెగ్నెంట్, మద్యం తాగి 300మందికి ఆపరేషన్ చేశామంటూ డాక్టర్లను కించపరిచే విధంగా ఉన్న ఈ సెన్సార్ బోర్డు నిషేధించాలని, సినిమాను నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

కెసిఆర్‌కు అవార్డు ప్రకటించిన సంస్థకు దాసోజు లేఖ

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఇటీవల గ్లోబల్‌లీడర్ షిప్ అఅవార్డు ప్రకటించిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థకు టిపిసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ లేఖ రాశారు. దాసోజు విమర్శల నేపథ్యంలో ఐసిఎఫ్‌సిఎ సంస్థ గత 23వ తేదీన శ్రవణ్‌కు లేఖ రాసింది. దీనిపై స్పందించిన శ్రవణ్ ఐసిఎఫ్‌సిఎ సంస్థకు బహిరంగ లేఖ రాసారు. ఈ లేఖలో సంస్థ మోస పూరిత వ్యవహారాన్ని, అదే విధంగా అవార్డుపై ముఖ్యమంత్రి కెసిఆర్ దాన్ని ప్రచారంగా వినియోగిచుకున్నారని విమర్శించారు. ప్రైవేటు సంస్థ ఇచ్చిన అవార్డుపై గవర్నర్ నరసింహన్ స్పందించి అభినందిండాన్ని తప్పుపట్టారు. ఐసిఎఫ్‌సిఎ ఎం జె ఖాన్ సొంత కంపెనీ అని, పలు వ్యాపార, విత్తన కంపెనీలతో ఆయనకు భాగస్వామ్యం ఉందని గుర్తు చేశారు. సంస్థ లావాదేవీలు లేకుండా ఎలాంటి చెల్లింపులు లేకుండా కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని దాసోజు లేఖలో ప్రశ్నించారు.

మైనార్టీలకు ప్రభుత్వం అమలు చేస్తున్నది శూన్యం: కాంగ్రెస్ విప్ సంపత్

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రభుత్వం మైనార్టీలకు ఎన్నో చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటే ఆచరణలో అమలు చేస్తోంది శూన్యమని కాంగ్రెస్ పార్టీ విప్, అలంపూర్ ఎమ్మెల్యే ఎస్.ఎ.సంపత్‌కుమార్ విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మైనార్టీలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. గత మూడేళ్లుగా మైనార్టీలకు ఫీజు రియెంబర్స్‌మెంట్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్‌ఎస్ నేతల చుట్టూ తిరిగే నలుగురు నాయకులు మల్కాజిగిరిలో వక్ఫ్‌కి సంబంధించిన 400ఎకరాల భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆరోపించారు. భూముల స్వాధీనంపై వక్ఫ్‌బోర్డు స్పందించాలన్నారు. రాష్ట్రంలో అనేక భూములు అన్యాక్రాంతం అవుతుంటే ప్రభుత్వం సరిగా స్పందించడం లేదన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో క్రిస్టియన్, ముస్లీం ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో తొలిసారిగా అంటు రహిత వ్యాధులపై సర్వే

- సిద్దిపేట, జనగామ, పెద్దపల్లి జిల్లాలతో షురూ
- హైపర్ టెన్షన్, డయాబెటిక్, కేన్సర్ వ్యాధులపై దృష్టి
- ఏ వ్యాధి సోకిందో తెలియకుండానే మరణిస్తున్న గ్రామీణులు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో తొలిసారిగా అంటురహిత వ్యాధుల (నాన్ కమ్యూని కేబుల డిసీజెస్)పై సర్వే నిర్వ హిస్తున్నారు. ఈ సర్వే తొలిదశలో భాగంగా ఇప్పటికే సిద్దిపేట, జనగామ, పెద్దపల్లి జిల్లాలలో ప్రారంభం కాగా, రెండో దశలో మరో తొమ్మిది జిల్లాలలో నిర్వహించి ఆ తరువాత మిగతా జిల్లాలలో పూర్తి చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ముఖ్యంగా నిరక్షరాస్యులు వ్యాధులపట్ల నిర్లక్ష్యం వహిస్తారు. సహజంగా ఎన్‌సిడి వ్యాధులు ముదిరిన తరువాతనే బయటపడతాయి. అవి ప్రాణాంతకంగా పరిణమించినప్పుడే దానిపై శ్రద్ధ వహించడంతో పాటు వైద్యం కోసం హడావుడిగా ఆసుపత్రులకు పరుగులు పెడతారు. చాలా మంది గ్రామీణులు వైద్య చికిత్సలు అందక చివరి నిమిషంలో ప్రాణాలు కోల్పోతున్నారు. కొంతమందికి అసలు తమకు ఏ వ్యాధి సోకిందో కూడా తెలియకుండానే మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అంటు రహిత వ్యాధులపై సర్వే నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సర్వేలో శిక్షణ పొందిన ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు ప్రతీ ఇంటికీ వెళ్లి 30 ఏళ్లు పైబడిన స్త్రీ, పురుషులకు బీపీ, షుగర్, హార్మోనల్ వ్యాధులు, కేన్సర్ సంబంధిత వ్యాధులపై ముందుగానే తయారు చేసుకున్న ప్రశ్నావళిలోని ప్రశ్నలు అడుగుతారు. వారానికి రెండు రోజుల పాటు సాగే ఈ సర్వే నిర్వహించడానికి గాను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఆధునిక యంత్ర సామాగ్రిని క్షేత్రస్థాయి సిబ్బందికి అందజేశారు. ఈ ప్రశ్నావళిలో వచ్చిన సమాధానాలు, నిర్వహించిన పరీక్షల ఆధారంగా ఎవరికైనా అంటు రహిత వ్యాధులు ఉన్నట్లు తేలితే వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సి) లోని మెడికల్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు రిఫర్ చేస్తారు. అక్కడి వైద్య అధికారుల చికిత్సలు అందిస్తారు. అక్కడ వ్యాధి తగ్గని పక్షంలో దగ్గరలోని ఏరియా ఆసుపత్రికి, అక్కడ కూడా తగ్గని పక్షంలో జిల్లా ఆసుపత్రులకు పంపిస్తారు. ఇక వారికి వచ్చిన వ్యాధులకు చికిత్సలు అందుబాటులోలేని పరిస్థితులలో హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ, ఎంఎన్‌జే కేన్సర్ వంటి పెద్ద ఆసుపత్రులకు స్వయంగా తీసుకొచ్చి వైద్య చికిత్సలు అందేలా చూస్తారు. ఈ ఆసుపత్రులలో అన్ని విధాల పరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉంటాయి. అందువల్ల వారికి అత్యుత్తమ స్థాయి వైద్య చికిత్సలు అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడే అవకాశం వస్తుంది. కాగా, తొలి దశ సర్వేలో భాగంగా 13 లక్షల మందికి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు లక్ష్యంగా నిర్దేశించింది. ఇప్పటి వరకు 90 వేల మందిని వైద్య సిబ్బంది పరీ క్షలను పూర్తి చేశారు. వీటిలో డయాబెటిక్, హైపర్ టెన్షన్, సర్వైకల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఓరల్ క్యాన్సర్‌పై అధికంగా దృష్టి సారించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో 4721 మందికి బ్రెస్ట్ క్యాన్సర్, 4629కి డయాబెటిక్, 4119 మందికి డయాబెటిక్ ఉన్నట్లు గుర్తించి ఇప్పటికే వైద్య చికిత్సలు అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, ఫాస్ట్ ఫుడ్ కల్చర్, సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటికి నాన్ కమ్యూ నికేబుల్ వ్యాధులు రావడానికి కారణమవు తున్నాయనీ, వీటిపై అవగాహన పెంచుకుంటే ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని తెలంగాణ ఎన్‌సిడి విభాగం అడిషనల్ డైరెక్టర్ డా.పద్మావతి అన్నారు. ఈ తరహా వ్యాధులు గతంలో కేవలం పట్టణాలు, నగరాలకే పరిమితం కాగా, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేను మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు ఆమె చెప్పారు.

రైతాంగ సమస్యలపై పలు రకాల ఆందోళనలు: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1 నుంచి డిమాండ్స్ డే పలు కార్యక్రమాలను నిర్వహించాలని అఃల భారత కిసాన్ సభ పిలుపునిచ్చిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ తెలిపారు. వారం రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహించాలని కిసాన్ సభ తెలిపిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆ ద్వర్యంలో సెప్టెంబర్ 1న ప్రతి గ్రామంలో జె ండాలను ఎగురవేసి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు సదస్సులు, సభలు, 7వ తేదీన ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్ల కార్యాలయాల ముందు పికెటింగ్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం.ప్రభాకర్‌రెడ్డిలతో పాటు ఆమె మాట్లాడారు. పంటలకు అయ్యే ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పిస్తామని బీజేపీ ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్ధానాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 2022 నాటికి రైతుల ఆర్థిక స్థితి రెండింతలు పెరగడానికి పం టల భీమా పథకాన్ని అమలు చేస్తామని, రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని, వ్యవసాయానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన హామీలు కూడా అమలు కావడం లేదన్నారు. గిట్టుబాటు ధరల కోసం దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేప డుతున్నా ప్రభుత్వం తనకే మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గతేడాది కంటే ఈ సారి భారీగా ధరలు తగ్గడంతో రైతాంగం కృంగిపోతు ందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చెప్పినట్లుగా పంటన్నింటికీ గిట్టుబాటు ధరలను అమలు చేయాలని, ఇందుకు పార్లమెంట్లఓ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9లోపు రైతు సమితుల ను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు వాటి అమలుకు స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదన్నారు. 60 ఏళ్లు నిండిన రైతులకు పదివేల రూపాయలను పెన్షన్‌గా ఇవ్వాలని, భూ సంస్కరణలు అమలు చేయాలని, ఇళ్లలేని పేదలకు ఇంటి స్థలంతో పాటు స్వాధీనంలోని భూములకు పట్టాలకు ఇవ్వాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై సరఫరా చేయాలని, పత్తి కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీతి ఆయోగ్ సూచన మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకరాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

జిఒ 39తో ప్రజాస్వామ్యం ఖూనీ

- రైతుల హక్కులను టిఆర్‌ఎస్ నేతల చేతుల్లో పెట్టే కుట్ర
- కోర్టులో సవాల్ చేస్తాం: భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబరు 39 ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ దీన్ని అడ్డుకుని తీరుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క విమర్శంచారు. మంగళవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్లో మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల హక్కులను టిఆర్‌ఎస్ నేతల చేతుల్లో పెట్టాలన్న కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కెసిఆర్ పాత భూస్వామ్య వ్యవస్థ, బాంచెన్ దొర సంస్కృతిని తీసుకురావాలని చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ దీన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. టిఆర్‌ఎస్ నేతలతో రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేసుకునేందుకు జీవో తెచ్చారని ఆరోపించారు. ఈ జీవోతో రాష్ట్రంలో ల్యాండ్ మాఫియాను తయారు చేయబోతున్నారని అన్నారు. రెవిన్యూ, వ్యవసాయశాఖల ద్వారా చేయాల్సిన పనిని టిఆర్‌ఎస్ నేతలకు అప్పగించేలా జీవో తీసుకురావడం దారుణమన్నారు. ఈ వ్యవహారం దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు ఉందన్నారు. రెవిన్యూ, వ్యవసాయశాఖలపై కెసిఆర్‌కు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. ఎకరానికి నాలుగువేల వ్యవహారంపై టిఆర్‌ఎస్ కబంద హస్తాల్లో రైతులు ఉండేలా జీవోను తీసుకువచ్చారని ఆరోపించారు. భూ వివాదాలను నామినేటెడ్ వ్యవస్థతో చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేస్తుందన్నారు. భూములు లిటికేషన్‌లను నామినేటెడ్ సభ్యులు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యవస్థలను కూల్చవద్దని ఇది ప్రమాదకరమన్నారు. టిఆర్‌ఎస్ నేతలను న్యాయ వ్యవస్థగా మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ తీరు చూస్తుంటే ఎమ్మెల్యేలను కూడా నామినేటెడ్ చేసేలా ఉన్నారని చట్ట వ్యతిరేకమైన జీవో 39ను తక్షణమే రద్దు చేయాలని, లేనట్టయితే దీనిపై తాము కోర్టులో సవాల్ చేస్తామని భట్టి హెచ్చరించారు.

టిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చీకటి ఒప్పందం: ఎమ్మెల్సీ కర్నె

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్‌కు వ్యవసాయ నాయకత్వ అవార్డుపై కూడా ఉత్తమ్ రాజకీయం చేయడాన్ని ప్రజలు నవ్వుకుంటున్నారనీ.. ఉత్తమ్ ఆయన గ్యాంగ్ ప్రతిరోజు అదేపనిగా అబద్దాలు మాట్లాడుతున్నారనీ టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజమెత్తారు. టిఆర్‌ఎస్‌ఎల్పీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చీకటి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు. గ్లోబల్ అవార్డు ఇచ్చే సంస్థ ప్రతినిధులు ఇప్పటికీ సిఎంకు అవార్డు ఇవ్వడానికి కారణాలు తెలియజేశారు. దాసోసు శ్రవణ్‌కు ఇప్పటికే ఆసంస్థ ప్రతినిధి వివరణాత్మక లేఖ రాశారన్నారు. ఆలేఖను చదివిన తర్వాతానైనా కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలన్నారు. 60 ఏళ్లలో వ్యవసాయాన్ని దండగ చేశారనీ, కేసిఆర్ వ్యవసాయ రంగాన్ని పండగ చేస్తున్నారనీ అందుకే అవార్డు ఇచ్చారన్నారు. ముదిగొండ కాల్పుల్లో రైతులను పొట్టనపెట్టుకున్న కాంగ్రెస్ నేతలు బషీరాబాగ్ విద్యుత్ అమర వీరులకు నివాళులర్పించడం హాస్యాస్పదమన్నారు. బషీర్‌బాగ్ కాల్పులకు కారకులైన టిటిపి నేతలతో కాంగ్రెస్ నేతలు ఎలా కలుస్తారని కర్నె ప్రశ్నించారు. వామపక్ష నేతలు ఒంటరిగా పోరాడితే అభ్యంతరం లేదని, కానీ ముదిగొండ కాల్పులకు బాధ్యులైన కాంగ్రెస్‌తో వామపక్షాలు ఎలా కలుస్తాయని నిలదీశారు. తాము ఏనుగులా సాగుతున్నామని..ఏనుగు వెళుతుంటే కుక్కలు ఆరిచినట్లే విపక్షాలు ఆరుస్తున్నాయనీ..ఇపుడు తోడేళ్లు, నక్కలు ఆరుస్తున్నాయన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. విపక్షాలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. అబద్దాలు ఇకనైనా మానితే విపక్షాలకు మంచిదని ప్రభాకర్ హితవు పలికారు.

ఆకట్టుకుంటున్న ఉద్యాన ప్రదర్శన

హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త: తెలంగణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యాన మహోత్సం-2017కు సందర్శకుల నుండి అనూహ్యా స్పందన లభిస్తోంది. ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన 31వ తేదీ వరకూ జరగనుంది. కాగా మూడో రోజు మంగళవారం ఉద్యాన ప్రదర్శనను దాదాపు 50 వేల మంది సందర్శించినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. శాసనసభాపతి మధుసూధనాచారి ఈ ఉద్యాన మహోత్సవాన్ని సందర్శించి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. అలాగే జగిత్యాల, సూర్యాపేట, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నిర్మల్ జిల్లాల నుండి 600 మంది రైతులు ఈ ప్రదర్శనకు సందర్శించారు. రైతులకు సేంద్రీయ వ్యవసాయ పద్దతిలో ఉద్యాన పంటల సాగు, అత్యధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు మరియు పట్టు పురుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు.

మొలకల స్పెషల్స్

మొలకల వెజ్ కట్లెట్

కావలసినవి

మొలకలు(అన్నీ కలిపినవి)-కప్పు
బంగాళాదుంపలు-రెండు
ఉల్లిపాయ-ఒకటి
మిర్చి-రెండు
ఉప్పు-సరిపడా
కారం-ఒక టేబుల్‌స్పూన్
మసాలాపొడి-పావు టీస్పూన్
నిమ్మకాయ-ఒకటి
కొత్తిమీర తురుము-రెండు టేబుల్ స్పూన్లు
కార్న్‌ఫ్లోర్ -కొద్దిగా


తయారుచేసే విధానం

మొలకలు కొద్దిగా వేయించి తీయాలి. బంగాళాదుంపలు ఉడికించి పొట్టుతీసి మెత్తగా చిదమాలి.

ఉల్లిపాయను సన్నగా తరగాలి. ఇప్పుడు మొలకలు, బంగాళా దుంపల మిశ్రమం, కొత్తిమీర తురుము, ఉల్లితురుము, ఉప్పు, కారం, గరంమసాలా అన్నీ కలపాలి.

ఈ మిశ్రమాన్ని చిన్న ముద్దలుగా చేసి వడల మాదిరిగా వత్తి కార్న్‌ఫ్లోర్‌లోగానీ గోధుమపిండిలోగానీ దొర్లించి తీయాలి.

ఇప్పుడు వీటిని నెయ్యి రాసిన బేకింగ్ ట్రేలో పెట్టి 150-180 డిగ్రీల దగ్గర సుమారు 20నిమిషాలు బేక్ చేయాలి. లేదంటే కాగిన నూనెలోనూ వేయించి తీయవచ్చు.



పెసల మొలకల పకోడి

కావలసినవి

పెసలు-కప్పు
మైదా-పావు కప్పు
బియ్యప్పిండి-పావుకప్పు
పచ్చిమిర్చి-మూడు
ఉల్లిపాయలు-ఐదు
నూనె-వేయించడానికి
ధనియాలపొడి-రెండు చెంచాలు
జీలకర్రపొడి-అరచెంచా
ఉప్పు-రుచికి తగినంత

తయారుచేసే విధానం

పెసలు శుభ్రంగా కడిగి నానబెట్టాలి. సాయంత్రానికి నీళ్లు ఒంపేసి మందపాటి నూలు వస్త్రంలో తీసుకుని బిగుతుగా కట్టేయాలి. మర్నాటికి మొలకలు సిద్ధమవుతాయి. వాటిని మిక్సీలో వేసి రుబ్బాలి. తరువాత ఉల్లిపాయలు పొడవుగా తరిగి పెట్టుకోవాలి. ఇప్పుడు మైదా, బియ్యప్పిండిలో మొలకల మిశ్రమం, ఉప్పు, ధనియాలపొడి, జీలకర్రపొడి, పచ్చిమిర్చి, ఉల్లిపాయల తరుగు వేసి పిండిలా కలుపుకోవాలి. బాణలిలో నూనెపోసి పొయ్యిమీద పెట్టాలి. వేడయ్యాక పిండిని చేత్తో చిన్నచిన్న ఉండల్లా దానిలో వేయాలి. బంగారు వర్ణంలోకి వచ్చాక దించేయాలి.

రుచి

మొలకల దోసె

కావలసినవి

పెసలు-అరకిలో, అలసందలు-అరకిలో
రాగులు-100గ్రా ,సజ్జలు-100గ్రా
బియ్యం-100గ్రా
ఉప్పు-తగినంత
నూనె-సరిపడా

తయారుచేసే విధానం

పెసలు, అలసందలు, రాగులు, సజ్జలు అన్నీ విడివిడిగా రాత్రంతా నానబెట్టాలి. తరువాత వేర్వేరుగానే బట్టల్లో వేసి మూటకట్టి మొలకలు రానివ్వాలి. ముందురోజు రాత్రి బియ్యం కూడా నానబెట్టాలి. గింజలన్నీ మొలకలు వచ్చాక అవి బియ్యం కలిపి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి.

తగినంత ఉప్పు వేసి దోసెపిండిలా జారుగా కలపాలి. స్టవ్‌మీద పెనం పెట్టి దోసెల్లా వేసుకుని కొబ్బరిచట్నీతో తింటే బాగుంటాయి. ఆరోగ్యానికి ఎంతో మంచిది కూడా. కావాలనుకుంటే దోసెలమీద కాస్త పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, జీలకర్ర కూడా చల్లి కాల్చవచ్చు.

మొలకల పెసలతో పులిహోర

కావలసినవి

బియ్యపు రవ్వ-మూడు కప్పులు
మామిడి తురుము,కొబ్బరితురుము, కేరట్ తురుము-కప్పు చొప్పున
క్యాప్సికం-ఒకటి (సన్నగా తరగాలి)
మొలకల పెసలు-అరకప్పు (ఒక పొంగు వచ్చేదాకా ఉడికించాలి)
ఉప్పు-తగినంత
వేరుశనగపప్పు-మూడు చెంచాలు
జీలకర్ర-చెంచా
మినపప్పు-రెండు చెంచాలు
శనగపప్పు-చెంచా,పచ్చిమిర్చి-నాలుగు
ఎండుమిర్చి-నాలుగు
పసుపు-చెంచా
కరివేపాకు-నాలుగైదు రెబ్బలు
నూనె-నాలుగైదు చెంచాలు
ఇంగువ- చెంచా

తయారుచేసే విధానం


ఓ గిన్నెలో ఐదున్నర కప్పుల నీళ్లు మరిగించి తగినంత ఉప్పు, పసుపు, రెండు చెంచాల నూనె, బియ్యపు రవ్వ వేయాలి. ఒకసారి కలిపి మూత పెట్టేసి, సన్ననిమంటపై ఉడికించాలి. దీన్ని పళ్లెంలోకి తీసుకుని ఆ తరువాత మామిడి తురుము వేసి చల్లారనివ్వాలి.

ఓ బాణలిలో కొద్దిగా నూనె తీసుకుని వేరుశనగపప్పు వేయించి రవ్వపై వేయాలి. ఇప్పుడు పచ్చిమిర్చి తరుగు, ఎండుమిర్చి వేయించి అన్నంపై వేయాలి. మిగిలిన నూనెలో మినపప్పు, శనగపప్పు, జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేయించి ఆ తరువాత ఉడికిన పెసలు, క్యారెట్, కొబ్బరితురుము, క్యాప్సికం ముక్కలు ఐదు నిమిషాలు వేయించి అన్నంపై వేసిబాగా కలపాలి. పులుపు చాలదనుకుంటే నిమ్మరసం పిండుకోవచ్చు. రవ్వ ఉడుకుతున్నప్పుడే ఉప్పు వేస్తాం కాబట్టి. అదనంగా వేయాల్సిన అవసరం ఉండదు. తాలింపు ఒకేసారి వేయడం వల్ల పులిహోర అనుకున్న రుచి రాదు. అందుకే ఒకదాని తరువాత ఒకటి వేయించి అన్నంలో కలపాలి. ❒

మాతృస్వామ్యానికి ప్రాధాన్యం

తల్లి గర్భంలో రూపుదాల్చినప్పటి నించీ, 9నెలల పాటు తన గర్భాన మోసి, రక్తమాంసాలను పంచి ఇచ్చి, జనన మరణాల మధ్య ఊగిసలాడుతూ, బిడ్డకు జన్మనిస్తుంది. తల్లి నిద్రా హారాలనుకూడా లెక్క చెయ్యక, కంటికి రెప్పలాగా కాపాడుతూ, వారిని పెంచటానికి తన జీవితాన్నే అర్పిస్తుంది. కానీ, పితృస్వామ్య వ్యవస్థలో ఆమె మోస్తున్న భారానికి, చేస్తున్న చాకిరీకి విలువే లేకుండా పోతుంది. తండ్రికి ఉన్న విలువ, తల్లికి లేకుండా పోయింది.

నాన్న ఎవరు? ఆయన పేరేమిటి? ఏం చేస్తుంటారు? అని అడుగుతారు గాని అమ్మపేరు, ఆమె ఏం చేస్తారు? అని అడగడం తక్కువ! ఆడది ఏం చేస్తుంది? అడిగేదేమిటి? ఇంటిచాకిరీ, ఇంట్లోని చాకిరీ, ఇదే కదా ఆమె చేసేది? అని చులకన భావం! ఏవైనా అప్లికేషన్ ఫారాలు నింపవలసి వస్తే, తండ్రి పేరు విడి అక్షరాలతో రాయమని ఉంటుంది. పిల్లలు స్కూల్లో చేరాలన్నా, కాలేజీల్లోనూ, యూనివర్శిటీల్లోనూ, చేరాలన్నా రేషన్ కార్డు, పాస్‌పోర్టు, వగైరాలకన్నా తండ్రిపేరుగాని లేక పెళ్లయిన స్త్రీలకైతే భర్తపేరుగాని రాయాల్సి ఉంటుంది.



పురాణ కాలాన్ని పరీక్షిస్తే మాతృస్వామ్యానికి అనుకూలంగానే ఉండేవి. మన సాంప్రదాయాలు. సీతారాములు వనవాసానికి బయలుదేరుతుంటే "సీతమ్మ అడవులకు వెళ్లనవసరం లేదని శ్రీరామునికి బదులుగా రాజ్యాన్ని ఏలుతుందనీ" అన్నాడు వశిష్ఠుడు. సుమిత్ర కొడుకు సౌమిత్రి, కృష్ణుడు యశోదానందనుడు దేవకీనందనుడుగాను, కుంతీదేవి పుత్రులు కౌంతేయులుగాను, గంగాదేవి సుతుడు గాంగేయుడనీ ఇలా ఎందరో తల్లిపేరుతో పిలువబడి పేరుపొందారు. సీతాదేవి సహనానికి మారుపేరుగా ఉన్నా, తనను అడవుల్లో విడిచి పెట్టిన రాముడు ఆహ్వానించినా అయోధ్యకు వెళ్ల లేదు. "ద్రౌపది" నిండు సభలో పెద్దలను, తనకు అన్యాయం చేస్తున్న అహంకారులను, పురుషా హంకారాన్ని ప్రశ్నించింది. కైకేయి, సత్యభామ, యుద్ధంలో తమ భర్తలకు సహకరించారు కాని, కష్టాలొస్తే బెంబేలెత్తిపోయి పలాయనం చిత్తగించలేదు.

స్త్రీలు ఎవరి ఊతమూ లేకపోతే నిలువలేరని, మనుగడ సాగించలేరని, అభిప్రాయం మధ్యలో వచ్చింది గానీ, ఆది నుండీ ఉన్నది కాదు. విద్యా బుద్ధులను నేర్పించింది శకుంతల. తల్లి మదాలస మూలంగా అలవడిన పవిత్రత కారణంగా అలా ర్కుడు ధర్మనిరతుడని పేరు పొందాడు. ప్రమీల రాణిగా రాజ్యాన్ని స్వయంగా పరిపాలించేది. పాండవుల యాగాశ్వాన్ని ఆమె రాజ్యం గుండా వెళ్లినప్పుడు బంధించింది. ఆ పైన కవచ ధారిణియై, అస్త్రశస్త్రాలతో రథమెక్కి వచ్చి "అర్జునా! నీ గుర్రాన్ని విడిపించుకోదలిస్తే ముందుగా నాతో పోరాడు అంటూ సవాలు విసి రిన ధీరవనిత. ఇలా చెప్పుకుంటూ పోతే నాటి పురాణ కాలం నుండి నేటి ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ వంటి ధీరవనితలెందరో? ఇంకా చెప్పాలంటే పేరు పొందిన ప్రతీ మగవాని వెనుకా ఉండి వారిని నడిపించినది స్త్రీలే! ఐనా పురుషాహంకారం దానికి ఒప్పుకోదు! లెక్కచెయ్యదు! విడాకులు తీసుకున్నవారూ, విడిపోయిన దంపతులు, భర్త విడిచిపెట్టేసిన వారూ ఎందరో తల్లులు! తల్లి వద్ద ఉంటే ఆ పిల్లలకు తండ్రి పేరు రాసే అవకాశం లేదు.

పెరుగుతున్న విడాకుల కేసులు, బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లి, అక్కడే ఎవర్నో కటు కున్న పురుషులు, పెళ్లి చేసుకోకుండానే కలిసి బ్రతుకుతున్న జంటలు. ఇలాంటివి ఎన్నో. తను గణిస్తున్నా. తన డబ్బును ఎవరికైనా ఇవ్వాలంటే భర్త పర్మిషన్ కావాలి ఓ మూల స్త్రీలు పురుష లతో సమానం. వారికీ సమాన హక్కులున్నాయి అంటారు. కాని ఆ చట్టాలలోని లొసుగులనే పురుషులు వినియోగించుకొని స్త్రీలను తమ గుప్పిట్లో పెట్టుకుంటారు. మనదేశంలో పర్సనల్ లా తండ్రినే గార్డియన్‌గా గుర్తిస్తుంది. లేకపోతే కుటుంబంలోని మగవారె వరైనా "గార్డియన్". అంతేగానీ నవమాసాలు మోసి, కష్టపడి కని పెంచి, పెద్దవారిని చేసిన తల్లికి మాత్రం విలువలేదు. అసలు నిజమైన "సంరక్షకురాలు" ఆమె కదా? 1998లో ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థులకు నచ్చినట్లుగా తల్లిదండ్రులలో ఎవరిపేరునైనా గాని లేక తల్లిపేరును గాని ఇరువురి పేర్లనూ గాని రాసుకొనే వీలు కల్పించింది. ఇది హర్షణీయం. గుజరాత్ ప్రభుత్వం పిల్లలను స్కూళ్లలో చేర్పించేటప్పుడు సర్టిఫికెట్లలో తండ్రిపేరును నిర్బంధంగా రాయక్క ర్లేదని ప్రకటించడం మనకు తెలుసు. పిల్లల్ని తల్లిద్వారా గుర్తించాలని, తల్లిపేరును తప్పకుండా రాయాలన్న ప్రకటన చేయడం ముదావహం. విడాకులు తీసుకున్న వారికి, భర్తలు వెళ్లగొట్టిన, విడిచిపెట్టిన వారికి ఇది ఎంతో ఊరటనిచ్చింది. అవును మరి. ఏ మాత్రం బాధ్యత తీసుకోకుండా భార్య తన పిల్లల్ని ఎలా పెంచుతున్నదో పట్టించు కోకుండా "బలాదూర్" తిరుగుతూ సంరక్షకునిగా హక్కులు పొందడం. నానా అగచాట్లూ పడుతూ అన్నీ తామే అయి పెంచుతున్నా, తల్లికి గుర్తింపు లేకపోవడం ఏం న్యాయం? ఇక వేశ్యావృత్తిలోని వారికి అత్యాచారానికి బలైనవారికి, తమ పిల్లల్ని స్కూల్లో వెయ్యా లంటే, తండ్రిపేరు తప్పక రాయాలంటే ఎంత ఇబ్బందైన విషయమో? స్కూల్స్‌లో తండ్రిపేరు చెప్పమని ఒత్తిడితే కూడదని, ఇటువంటి వారికి జన్మించిన సంతానం అవమానం పాలు కాకూడదని ఎన్నో మహిళా సంఘాలు ఎప్పటినుంచో కోరుకుంటున్నాయి. వేలాది సంవత్సరాలుగా అలవాటు పడిన లింగవివక్ష కొనసా గుతూనే ఉంది.

అయితే ఐదేళ్ల కాలం నుంచి పిల్లల సర్టిఫికేట్లలో తండ్రి పేరుతోపాటు తల్లి పేరును కూడా పొందుపర్చాలనే నియమం వచ్చింది. టెన్త్, ఇంటర్ మార్కులిస్టుల జాబితాలో తండ్రి పేరుతోపాటు తల్లిపేరును కూడా తప్పనిసరిగా పొందుపరుస్తున్నారు. ఇతర సర్టిఫికేట్లలో కూడా తండ్రి పేరుతో పాటు తల్లి పేరును తప్పనిసరిగా రాసే నియమం వచ్చినందుకు ఆనందించాల్సి న తరుణమే. ఇది కొంతవరకు వివక్షను అధిగమిస్తున్నట్లుగానే భావించాలి. అనాధిగా పోరాడుతున్న పోరాటానికి తొలి అడుగు విజయవంతం కావడంతో, ముందుముందు ఇలాంటి విజయాలను సాధిస్తారు అనడంలో సందేహం లేదు.

- విమల

కానుక

◆ పాత సాక్స్‌లో పాత దుస్తులు పారేయకుండా కలిపి కుడితే నేల శుభ్రపరచుకునే బట్ట తయారవుతుంది.

◆ పాతబడిన దిండు, కుషన్ కవర్స్, బెల్ట్‌లు పడేయకుండా ఆ కవర్లకి రెండు పక్కలా పాతబెల్ట్ వేసి కుట్టేస్తే భుజానికి తగిలించు కునే సంచి తయారు. ఆ బ్యాగులు అలమారులో తగిలించుకుంటే సాక్స్, జేబురుమాళ్లు నిలవ చేసుకుని అవసరమైనప్పుడు గుర్తుగా తీసుకోవటానికి బాగుంటాయి.

◆ మందపాటి బట్టని పెన్నులు, పెన్సిల్లు వాడుకునే మగ్‌లో అడుగున వేస్తే పెన్సిల్స్, పెన్నుల పాయింట్ ఉన్న వైపు లోపల వేస్తే అడుగు భాగం మెత్తగా ఉండి పాయింట్ పాడవకుండా కాపాడుతుంది. సిరామరకలు అయినా బట్టని మారిస్తే సరిపోతుంది. ❒



తాజాదనం ఇలా గుర్తించవచ్చు

కూరగాయల కొనుగోలుకు బజారుకి వెళుతున్నారా? చూడటానికి అన్ని కూరగాయలూ బాగానే ఉంటాయి. కాని అవి తాజావో, నిలవ సరుకో చాలా తక్కువ మందికే తెలుస్తుంది. తొందరపడి నిల్వ సరుకు తెచ్చుకుంటే తరువాత పారవేయాల్సి వస్తుంది. వాటి తాజాదనం గుర్తించేందుకు కొన్ని సూచనలు...



- వంకాయ రంగు లేదా మంచి ఎరుపు రంగులో కనిపిస్తూ పై తొక్క పగుళ్ల లేకుండా ఉంటే బీట్‌రూట్‌లు తాజావి అని అర్థం. క్యాబేజీ లను ఎప్పుడూ చిన్నవిగానూ, గుండ్రంగానూ ఉండే వాటినే కొనుగోలు చేయాలి.
- కాలీఫ్లవర్‌లో చీలికలు, పగుళ్ల ఉంటే మనం తినటానికన్నా ముందుగా, క్రిములు వాటిని తినేందుకు లోపలికి ప్రవేశించాయని గమనించండి. గాజర్ తాజాగా ఉందని తెలుసుకు నేందుకు ముదురు కుంకుమ పువ్వు రంగులో ఉండటం అవసరం. పై పొర పూర్తిగా శుభ్రంగా స్పష్టంగా కనిపించాలి. గాజర్ చలికాలంలో బాగా దొరుకుతుంది.
- వెల్లుల్లి పై పొరలు ఎండిపోయినట్లుగానూ, లోపలి రేకులు గుండ్రంగా ఉన్నట్లుగానూ, గట్టిగానూ కనిపిస్తే అవి తాజావి.
- పుట్టగొడుగులు కాస్త మెత్తగానూ, గుండ్రం గానూ, జిడ్డుగానూ ఉండాలి. ఉల్లిపాయలు గట్టి గానూ, ఎండిపోయి గులాబీ రంగుతోనూ పై పొర జిడ్డుగానూ ఉండాలి.
- బఠాణీలు కాస్త మెత్తగానూ, మృదువు గానూ, రంగు పచ్చగానూ ఉండాలి.
- బంగాళా దుంపలు గట్టిగా పై పొర జిడ్డుగానూ ఉండాలి. పగుళ్ల చూపిన పై పొర గలవీ బయటికే నల్లగా కనిపించేవీ, మట్టితో నిండినట్లుగా కనిపించేవీ అయితే వాటిని కొనుగోలు చేయకూడదు. బంగాళాదుంపల నుంచి వేళ్లు వచ్చిన వాటినీ తీసుకోకూడదు.
- పాలకూర ఆకులు శుభ్రంగా మెత్తగా ముదురు ఆకుపచ్చరంగులో ఉండాలి, పసుపు రంగులోకి మారిన ఆకులున్న కట్టలను కానీ, రంధ్రాలూ, చీలికలూ ఉన్న ఆకును ఎంపిక చేసుకోకూడదు.



- కాస్త లావుగా, గుండ్రంగా, ఎర్రగా నిగనిగ లాడుతున్న టమాటాలనే తీసుకోవాలి. మచ్చలు నల్లని గుర్తులున్న వాటినీ మెత్తబడిపోయిన వాటిని తీసుకోకూడదు. ఫ్రెంచ్ బీన్స్‌ను పచ్చని పచ్చివాటినే ఎంపిక చేసుకోవాలి. కొనుగోలు చేసేటప్పుడు చేత్తో తాకి, గుండ్రంగా ఉన్నాయో లేదో ఓసారి చూడాలి.
- చిన్నచిన్నవీ, పొడుగాటివీ అయిన బెండకాయలనే ఎంపిక చేసుకోవాలి. వాటిమీద ఎక్కువగా నల్లని మచ్చలుండకూడదు. తొడిమలను వేళ్లతో విరిచి చూడాలి. చటుక్కున విరిగితే బెండకాయలు పూర్తిగా తాజావైనట్లు మరో పద్ధతి కూడా ఉంది. చేత్తో తాకితే మెత్తగా ఉండి, దాని నూగు చేతికి తగులుతూ ఉంటుంది. అలాంటివైనా తాజావే.
- కొత్తిమీర, మెంతికూరల ఆకులు చేతికి మెత్తగా తగులుతూ, పచ్చగా ఉండాలి. వాడిపోయిన, పసుపు రంగులలోకి వచ్చిన కూరలను కొనకూడదు. ఎందుకంటే వాటిలో, వాటికి సహజంగా ఉండే సువాసన ఉండదు. ఎక్కువగా నీటితో తడిపి బరువెక్కిన కట్టలూ తీసుకోకూడదు. నీరెక్కువగా ఉండటం చేత, అవి త్వరగా పాడైపోతాయి. ఇంటికి తెచ్చాక వేర్లు, వాటి మధ్యలో ఉండే గడ్డీ, వగైరా తీసేశాక కాయితంలో చుట్టి నిల్వ చేసుకోవాలి.
- కాస్త పెద్ద నిమ్మకాయలనే తీసుకోవాలి. వాటి తొక్కలు పలుచగానూ, జిడ్డుగా మెరుస్తూనూ ఉండాలి. నల్లని మచ్చలున్న వాటిని ఎంపిక చేసుకోకూడదు. పలుచగా ఉండే సొర కాయనే తీసుకోవాలి. పై తొక్క తేలిక పచ్చ రంగులో ఉండాలి. కాస్త జిడ్డుగానూ అనిపించాలి.
- పొడుగాటి దొండకాయలనే తీసుకోవాలి. ముదురు ఆకుపచ్చరంగులో ఉండాలి.
- బీరకాయలు నవనవలాడుతూ గోటితో గిల్లితే చటుక్కున దిగిపోయేవిగా మెత్తగా ఉండాలి. పచ్చగా లేకపో యినా, విరిగిపోయినా కొనుగోలు చేయకూడదు. ❒

వెలిగే దీపాలవుదాం

ఆధ్యాత్మికం

సృష్టిలో చీకట్లను పారదోలుతూ వెలుగునిచ్చే దీపం మన పాలిట దేవుడిచ్చిన వరం. ఆశాజ్యోతి, విజ్ఞానజ్యోతిగా కూడా దీపాన్ని కవులు అభివర్ణించారు. గోరంత దీపం కొండంత వెలుగు, చిగురంత ఆశ, జగమంత వెలుగు అని సినీకవి ఏనాడో చెప్పారు. పూర్వకాలంలో సంధ్యాదీపం వెలిగించినపుడు ఈ స్తుతిని చేయడం అలవాటుగా ఉండేది. సంధ్యాకాంతులలో దీపాన్ని వెలిగిస్తూ ఆ ఇంటి ఇల్లాలో, ఆ ఇంటి ఆడపిల్లో ఈ మంత్రాన్ని చదువుతున్నప్పుడు ఆ అందమే అందం. దీపం జ్యోతి పరబ్రహ్మం, దీపం సర్వతమోపహం, దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే అంటూ ఒక నమ్మకంతో వెలిగించే ఈ దీపకాంతులు ఇల్లంతా పరుచుకుని వెలుగులు నింపేవి. ఆ రోజుల్లో నిద్రించేటప్పుడు, భుజించేటప్పుడు, ప్రయాణం చేసేటప్పుడు ఇలా ఒకటేమిటి ఒక్కొక్కదానికి ఒక్కొక్క మంత్రం శ్లోకం రూపంలో చదువుకొనేవారు. ఇప్పటిలా మంత్రాలకు చింతకాయలు రాలుతాయా అనే వితండవాదం ఉండేది కాదు. చింతకాయలు రాలుతాయో లేదో కానీ ఆ మంత్రోచ్చారణ వల్ల వ్యక్తుల భాషోచ్చారణ, స్పష్టత, తేజస్సు భాషపట్ల అవగాహన సంప్రదాయాల పట్ల గౌరవం పెరిగేవి. దీపం మన జీవితాలలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అగ్నిని ఎలాగైతే శుభాశుభాలకు వాడతామో. అలాగే దీపాన్ని శుభాశుభాలకు కూడా పెట్టడం సంప్రదాయంగా ఉంది. కార్తీక మాసానికి ముందు వచ్చే దీపావళికి నరకాసురుడి మరణంతో లోకం వెలుగు చూసిందని కష్టాల చీకట్లు తొలగిపోయాయని దీపాలను ఆవళి(వరుస)గా పెడతాం. తదనంతరం వచ్చే కార్తీకమాసం మొత్తం ప్రజలు దీపారాధనకే విలువనిస్తారు. ఆ మాసంలో ఇచ్చే దానంలో దీపదానం కూడా ఉండడం గమనించదగినది. ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం చేరనీ నీ పాద పీఠం అని ప్రతిభక్తుడు శివుని సన్నిధికే చేరాలని కోరుకుంటారు. దీపం గురించి సామెతలు కూడా ప్రజలలో ఉన్నాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోమనడంలో ముందు జాగ్రత్తను సూచించడం, గూట్లో దీపం నోట్లో ముద్ద అనడం అంటే దీపం పెట్టగానే ఆరుగంటలకు భోజనం చేయడం వల్ల పడుకొనేసరికి ఆ భోజనం అరగడం చేత ఆరోగ్యదాయకం అనేది చెప్పినట్లుంది. కార్తీకమాసం తర్వాత వచ్చే ధనుర్మాసంలో కూడా గుడులలో సామూహిక దీపారాధనలు ఇంట్లో దీపారాధనలు చేస్తుంటారు. అసలు మనం శ్రద్ధ వహించి ఏ రోజూ గుమ్మంలో ఒక చిన్నదీపం వెలిగించగలిగితే పుణ్యం, పురుషార్థం కూడా. ఎలాంటి పాము పురుగు చేరవు. పుణ్యానికి పుణ్యం కూడా. మన పురాణాలలో (శివ, విష్ణు) మొదలైన వాటిల్లో ఎవరైనా జీవితకాలం ఎంత దుర్మార్గంగా జీవించినా ఏదో ఒక స్థితిలో ఎందుకోసం వెలిగించినా, కనీసం ఎవరో వెలిగించిన దీపాన్ని కొంచెం వత్తి ఎగదోసినా చాలు ఆ పుణ్యం వాళ్లని కాపాడి చేసిన పాపాల మొత్తాన్ని పోగొట్టి వారికి ఆయా భగవంతుల సాయుర్యాన్ని ఇచ్చినట్లు తెలుస్తుంది. ఉదా: గుణనిధి, నిగమశర్మ మొదలగువారు. అలాగే ఒక వ్రతాన్ని దీక్షతో చేసినపుడు ఆ వ్రతం జరిగినన్నాళ్లు అఖండదీపం వెలిగేటట్లు జాగ్రత్తపడతారు. ఒకదీపం ఎన్నో దీపాల్ని వెలిగించినట్లు మనం కూడా విద్యాదీపం వెలిగించుకుని ఎన్నో దీపాల్ని వెలిగిద్దాం. ఆధ్యాత్మికంగా భగవంతుని ముందు దీపం పెట్టి మనం కూడా ఎలాంటి కల్మషం లేని వెలిగే దీపాలుగా జీవితాల్ని తరింపచేసుకొందాం.

- పద్మజ

వార్తాఫలం

మేషం: ఆపదలకు అవకాశం. సంతాన విషయంపై చర్చలు చేస్తారు. సమస్యలకు అవకాశం. స్థానమార్పు సూచనలు ఉంటాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

వృషభం: శత్రువులతో కొన్ని ఇబ్బందులకు అవకాశం. శుభకార్యానుకూలాలకు అవకాశం. వ్యాపార లాభాలను పొందుతారు. మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు. తగాదాలకు దూరంగా ఉండడం మంచిది.

మిథునం: బంధు మిత్రులతో వైరానికి అవకాశం. చోరాగ్ని భయాలు. సన్నిహితుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. సకాలంలో పనులు పూర్తిచేస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

కర్కాటకం: ఆరోగ్య సమస్యలకు అవకాశం. దూరదేశ ప్రయాణాలు చేస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోని అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ధనలాభం పొందుతారు.

సింహం: రుణాలతో సంచారం చేస్తారు. చేపట్టిన పనులలో సన్నిహితుల సహాయం అందుతుంది. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు వింటారు. దైవదర్శనం చేసుకుంటారు.

కన్య: రుణాలతో సంచారం చేస్తారు. ధనలాభాలను పొందుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

తుల: వ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. రుణాలు తీరుస్తారు. ఆస్తివివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

వృశ్చికం: ఉద్యోగాభివృద్ధి, సౌఖ్యం, యత్నకార్యసిద్ధి. ద్రవ్యనాశనం. బంధువుల ద్వారా ధనలాభం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పుణ్యక్షేత్రాలను సందర్శించుకుంటారు.

ధనుస్సు: వృత్తి యందు లాభాలను పొందుతారు. మానసిక ఆనందానికి గురవుతారు. వ్యాపారాలల్లో లాభాలకు అవకాశం. అనుకోని అతిథులను కలుసుకుంటారు. వివాదాలకు దూరంగా ఉండడం మంచిది.

మకరం: భోజన సౌఖ్యం, విశేష ఆరోగ్యం, ప్రమోషన్స్‌కు అవకాశం. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్వల్ప ధన, వస్తు లాభాలు పొందుతారు. నూతన పరిచయాలు.

కుంభం: వృత్తి యందు వ్యతిరేకతలకు అవకాశం. ధననష్టాలకు అవకాశం. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. స్థిరాస్థి వివాదాలు తీరతాయి. నూతన వస్తు, వాహనాలు కొనుగోలు చేస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

మీనం: స్థల మార్పులకు అవకాశం. ఆలోచనలు పెరుగుతాయి. శారీరక మానసిక సంతోషాలు. రుణబాధల నుండి బయటపడతారు. మనసుకు ప్రశాంతత ఏర్పడుతుంది. కొత్తమిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మామయ్య గ్రేట్.. థ్యాంక్యూ కోడలా!

రాజుగారి గది2 సినిమా మోషన్ పోస్టర్‌ను సమంత ట్విట్టర్లో రివీల్ చేస్తుందనే విషయం మనకుముందే తెలిసిందే.. అయితే పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ.. సమంత ఏమందంటే.. ఆయన ఒక రాజు ఆయనకు ఆయన్ను ఎలా పాలించుకోవాలో ఆయనకు తెలుసు.. ఏళ్లు గడిచే కొద్దీ నా మామయ్య ఇంకా గ్రేట్‌గా అవుతున్నారు..అని బెబుతూ.. పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియ జేస్తూ.. రాజుగారి గది 2 సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేసింది సమంత.. వెంటనే ఆ పోస్టుకు స్పందించిన నాగార్జున... థ్యాంక్యూ డియర్ కోడల.. నువ్వు చాలా బెస్ట్..అంటూ పోస్ట్ చేశారు..వీరిమధ్యన చోటుచేసుకున్న ఈ చిన్నపాటి చాట్‌లోని ప్రేమానురాగాలు ఇపుడు టాలీవుడ్‌ను ఆప్యాయతలో తడిసి ముద్ద చేస్తున్నాయి..



మూవీ స్క్రిప్టు డిమాండ్ చేస్తే

చాలామంది హీరోయిన్లు తమకెరీర్ ప్రారంభంలో కేవలం నటనకు అవకాశం ఉన్న పాత్రలేచేస్తాం.. ఎక్స్‌పోజింగ్ చేయమని భీష్మించుకుని కూర్చుంటారు.. కానీ ఆ తర్వాత పోటీని తట్టుకోలేక పాత్ర డిమాండ్‌చేసిందనో, లేక మరో విధంగానో చెప్పి అందాలను ఆరబోస్తారు.. ఈ విసయంపై 'లోఫర్' భామ దిశాపటానీ మాట్లాడుతూ,, నేడు హీరోయిన్లుగా మనగలగాలంటే గ్లామర్‌షో తప్పదని, బాలీవుడ్ హీరోయిన్లకు ఇది మరీ తప్పనిసరి. అని తేల్చేసింది.. ఇక ఏ హీరోయిన్ కూడ తనకు తానుగా తక్కువగా చూసుకోవాలని భావిందని, ఆ హీరోయిన్ అభిమానులు కూడ తాము ఇష్టపడే హీరోయిన్లు అలా చేయటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.. కానీ నాకు నటనకు ప్రాదాన్యం ఉండి, గుండు కొట్టించుకోవటాన్ని స్క్రిప్టు డిమాండ్ చేస్తే ఖచి ్చతంగా గుండు కొట్టించుకునే నటిస్తాను..ఇది ఖచ్చితమని చెప్పింది..

సాహో..కోసం కొత్త విద్య



బాహుబలి తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమా కావడంతో సాహూపై అభిమానుల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఆ అంచనాలను అందుకోవాలని చిత్ర ఈమ్ కూడా కలో రంగా ప్రయత్నిస్తోంది. సుమారు రూ.150 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాను విఎఫ్‌ఎక్స్ సాయంతో విజువల్ వండర్‌గా తీర్చిదిదుద్తఉన్నారు. అంతేగాక ప్రేక్షకులు థ్రిల ్ ఫీలయ్యేలా హెవీ యాక్షన్ ఎపిసోడ్లను కూడా రూపొందిస్తున్నారు.హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ వీటిని రూపొందిస్తున్నారు. ఇక ప్రభాస్ అయితే వీటి కోసం ప్రత్యేకంగా క కొత్త విద్యనే నేర్చుకుంటున్నారని సమాచారం. అదేమిటంటే ఈ సినిమాలో అండర్ వాటర్‌లో జరిగే ఒక ఫైటింగ్ సీక్వెన్స్ ఉంటుందట. దాని కోసం ప్రభాస్ అండర్ వాటర్ డైవింగ్ అనగా స్క్యూబా డ్రైవింగ్ నేర్చుకుం టున్నారట. సుజీత్‌సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్‌ను ఫైనల్ చేశారు.



జూలీ2 టీజర్ రిలీజ్

రాయ్‌లక్ష్మి లేటెస్ట్ బాలీవుడ్ ఫిల్మ్ జూలీ2. షూటింగ్ ఫినిష్ కావడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరిదశలో ఉన్నాయి. నేపథ్యంలో 40 సెకన్ల నిడివిగల టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ముఖ్యంగా రాయ్‌లక్ష్మి అందాలపైనే పోకస్ చేస్తూ కట్ చేసిన ఈ టీజర్ యూత్‌ని విపరీతంగా ఎట్రాక్ట్ చేసుకుంటోంది. ఓ రేంజ్‌లో అందాలను ఆరబోసింది ఈ అమ్మడు. గతంలో వచ్చిన జూలికి సీక్వెల్‌గా దీన్ని తెరకెక్కించాడు దర్శక నిర్మాత శివదాసాని. ఈ మూవీ తర్వాత బాలీవుడ్ నుంచి మరిన్ని ఆఫర్లు వస్తాయని భావిస్తోంది రాయ్‌లక్ష్మి.

నిర్మాతగా మరో సినిమా!



చిన్న సినిమాలతో తన నట ప్రయాణాన్ని మొదలుపెట్టిన నాని, అంచలం చెలుగా ఎదుగుతూ వస్తున్నాడు. కథానాయకుడిగా ఆయన అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక నిర్మాతగానూ రాణించాలనేది ఆయన కోరిక. ఈ కారణంగానే గతంలో డి ఫర్ దోపిడి అనే సినిమాకి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించాడు. మరోసారి నిర్మాతగా ట్రై చేయడానికి ఆయన రెడీ అవుతున్నాడనేది తాజా సమా చారం.నూతన దర్శకుడు ప్రశాంత్ వర్మ వినిపించిన కథ నచ్చడంతో, నిర్మాతగా నాని ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. కథకి అవసరమైన నటీనటులతో ఆయన మాటా ్లడుతున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే ఆయన కొంతమందిని ఒప్పించినట్టు చెబుతున్నారు. అయితే ఈ విషయంపై నాని క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన మిడిల్ క్లాస్ అబ్బాయి...కృష్ణార్జున యుద్ధం చిత్రాలు చేసో ్తన్న సంగతి తెలిసిందే.

మళ్లీ వచ్చిందా! ఫస్ట్‌లుక్

సి.వి.ఫిలింస్ పతాకంపై కిరణ్, దివ్య జంటగా నటిస్తున్న చిత్రం మళ్లీ వచ్చిందా. కె.నరేంద్రబాబు దర్శకుడు. వెంకటేశ.సి నిర్మాత. చిత్రీకరణ, నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాఇ. మంగళవారం ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసన్నకుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ఎప్పుడూ క్రేజ్ ఉంది. ఈ మధ్యకాలంలో కూడా గంగా, రాజుగారిగది, ఆనందోబ్రహ్మ చిత్రాలను ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకునానయి. ఇది కూడా ఆ తరహా



కథే. తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతుంది అని అన్నారు.దర్శకడు నరేంద్రబాబు మాట్లాడుతూ దెయ్యానికి పగలు, రాత్రి అని ఏమీ ఉండదు. మనిషి నుంచి మనిషికి వెళ్లగలదు. ఇప్పఇవరకూ ఇలాంటి కథలు చాలా చూశాం. ఓ దెయ్యం ఫోన నుండి ఫోనకి కూడా వెళ్లి మనుషుల్ని భయపెట్టగలదని తెలిసే సినిమా ఇది. ఆద్యంతం ఉత్కంగా సాగుతుంది. కథ వినగానే నిర్మాతలకు నచ్చి షూటింగ్ మొదలుపెట్టారు. హైదరాబాద్, బెంగళూరు, మున్నార్ వంటి ప్రాంతాల్లో చిత్రీకరణ చేశాం. కన్నలో ఏడు సినిమాలు తీస్తేఅందులో నాలుగు సినిమాలు సూపర్‌హిట్ అయ్యాయి. తెలుగులో మంచి దర్శకడిగా స్థిపడాలని తొలి ప్రయత్నం చేశాను. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని భావిస్తున్నా అన్నారు.నిర్మాత మాట్లాడుతూ హారర్ కథకు యాప్ట్ అయినా టైటిల్ ఇది. పూర్ణ కె.కెమెరా పనితనం సినిమాకు ప్లస్ అవుతుంది. గిరిధర్ దివా అద్భుతమైన బాణీలు అందించారు. సెన్సార్ పూర్తయింది. త్వరలో పాటల్ని విడుదల చేసి, సినిమాను ప్రేక్షకుల ముందుకి తీసుకొస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణ, హీర కిరణ్, హీరోయిన్ దివ్యరావు తదితరులు పాల్గొన్నారు

శరవేగంగా

ఆకతాయి వంటి మోడరేట్ హిట్ అనంతరం వికెవి ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ తన ద్వితీయ చిత్రంగా నిర్మిస్తున్న చిత్రం ఇగో. విజయ్ కరణ్– కౌసల్ కరణ్– అనిల్ కరణ్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఆశిష్ రాజ్ – సిమ్రాన్ లు జంటగా తెరకెక్కుతున్న ఈ నవతరం ప్రేమకథకు సుబ్రమణ్యం దర్శకత్వం వహిస్తున్నారు.ఇటీవలే రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకొన్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ కోసం గోదావరి పరిసర ప్రాంతాలకు వెళ్లనున్నారు.ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ రోమాంటిక్ సెస్పెన్స్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఇగో రెండు షెడ్యూల్స్ పూర్తయ్యాయి. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కథానాయకుడి క్యారెక్టరైజేషన్ సరికొత్తగా ఉంటుంది. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. అనుకొన్నదానికంటే ముందుగానే షూటింగ్ పూర్తిచేసి, పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఎక్కడా రాజీపడకుడా ప్రేక్షకులకు క్వాలిటీ ఔట్ పుట్ ఇచ్చేందుకు సర్వ సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌ను విడుదల చేయనున్నాం అన్నారు.ఆశిష్‌రాజ్, సిమ్రాన్, దీక్షాపంత్, రావురమేష్, పోసాని కృష్ణమురళి, పృధి ్వ, గౌతంరాజు, షకలక శంకర్, చంద్ర, వేణు, శివన్నారాయణ, భద్రం, రైజింగ్ రాజు, గుండు మురళిలు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, సినిమాటోగ్రాఫీ: ప్రసాద్ జి.కె.



కుమారికి క్రేజీ ఆఫర్



టాలీవుడ్ కుమారి హెబ్బా పటేల్ కెరీర్ ఇప్పుడు ఏమంత గొప్పగా లేదు. మిస్టర్ డిజాస్టార్ ఎఫెక్ట్ ఆమె మీద బాగానే పడింది. అందుకే హెబ్బా లీడ్ రోల్ చేసిన ఏంజెల్ మూవీ రిలీజ్ కావడానికి కషాటలు పడుతోంది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే...హెబ్బాకి కోలీవుడ్ నుండి క్రేజీ ఆఫర్ వచ్చిందట. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ న్యూ మూవీలో హెబ్బా హీరోయిన్‌గా చేయనుందనే టాక్ వినిపిస్తోంది.విజయ్–మురుగదాస్ కాంబోలో ఇంతకుముందు తుపాకీ లాంటి హిట్స్ వచ్చాయి. ఇప్పుఉ ఈ కాంబోలో మరో మూవీ రానుందట. ఈ మూవీలో ముగ్గురు హీరోయిన్లు ఉంటారట. అందులో ఓ హీరోయిన్ హెబ్బాని ఒకే చేసేశారని వార్తలొస్తు న్నాయి. అదే నిజమైతే హెబ్బాకి జాక్‌పాట్ తగిలినట్టే. అయితే ఈ విషయంలో ఫుల్ క్లారిటీ రావాల్సి ఉంది.

హచిసన్ హోల్డింగ్స్‌పై జరిమానా

రూ.32,390 కోట్లు చెల్లించాలని వొడాఫోన్‌కు నోటీస్

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఆదాయపు పన్నుశాఖ పన్నుల వసూళ్లలో భాగంగా సికె హచిసన్ హోల్డింగ్స్ సంస్థ బిలియనీర్ లైకాషింగ్‌కు రూ.7900 కోట్లు జరిమానా విధించింది. భారత్‌లోని తన మొబైల్ ఫోన్ బిజినెస్‌ను వొడాఫోన్‌గ్రూప్ పిఎల్‌సికి విక్రయించిన సందర్భంగా పన్నులు చెల్లించలేదని తేలింది. హాంకాంగ్ స్టాక్ ఎక్ఛేంజికి దాఖలుచేసిన నివేదికలో కంపెనీ హచిసన్ టెలికమ్యూనికేషన్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ గత ఏడాది పన్ను డిమాండ్ నోటీస్ రూ.7900 కోట్లకు అందుకున్నట్లు వెల్లడించింది. ఆగస్టు తొమ్మిదవ తేదీ వచ్చిన ఈనోటస్ పెనాల్టీగా అంతే మొత్తం చెల్లించాలని ఉన్నట్లు వెల్లడించింది. సికెహచిసన్ యూనిట్ ఈ పన్నువివాదంపై పన్నులశాఖలతో సంప్రదింపులు చేయాలని చూస్తోంది. హచిసన్ టెలికామ్ భారతీయపన్నులశాఖల నుంచి 2007లో కూడా వొడాఫోన్ఇదే పన్ను డిమాండ్ అందుకున్నది. భారతీయ పన్నులశాఖ అధికారుల నుంచి గత ఏడాది నవంబరు 24వ తేదీనే అనుచిత లబ్ధిపొందినట్లు నోటీసులు జారీ చేసింది. వొడాఫోన్‌తో జరిగిన డీల్‌లో ఈ లబ్ధి జరిగిందని అంచనా. ప్రస్తుతం పన్నుశాఖ ఈ ఏడాది జూలై 3వ తేదీ జరిమానా సుమారు రూ.7900 కోట్లు విధిస్తూమరోనోటీస్ పంపించింది. తమ సంస్థపై విధించిన పన్నులు ఏకపక్షంగా ఉన్నాయంటూ సంస్థ వాదించింది. పాత చట్టాల అమలున ఎపరిగణనలోకి తీసుకుని సుప్రీం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లేనని కంపనీ వాదించింది. కంపెనీ కొనుగోళ్లు భారత్‌లో పన్నులు వర్తించవని అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని వెల్లడించింది. హచిసన్ వాంపోవాలో 67శాతం వాటాను వొడాఫోన్ 2007లోనే కొనుగోలుచేసింది. ఆదాయపు పన్ను అధికారులు రూ.32,320 కోట్లు పన్ను డిమాండ్ ఉందని ప్రకటించింది. భారత్ మొబైల్ బిజినెస్ యూనిట్‌ను యుకె వొడాఫోన్‌గ్రూప్‌కు 2007లో విక్రయించినందుకుగాను నోటీసులు జారీచేసింది. హాకాంగ్ స్టాక్ఎక్ఛేంజికి ఇచ్చిన నివేదికల ప్రకారంచూస్తే బిలియనీర్ లైకాషింగ్‌కకు చెందిన సికెహచిసన్ హోల్డింగ్స్ ఈ లావాదవేఈలో రూ.7900 కోట్లు పన్ను, రూ.16,430 కోట్లు వడ్డీ అదనంగా రూ.7900 కోట్లు జరిమానాగా చెల్లించాలని ఐటిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ప్రాథమికంగా వొడాఫోన్‌పై రూ.7990 కోట్లు పన్ను డిమాండ్ జారీచేసింది. తదనంతరం ఈ బకాయి వడ్డీ, జరిమానా మొత్తం కలిపి 20వేల కోట్ల రూపాయలకు చేరింది. ఈ ఉత్తర్వులను భారత్‌సుప్రీంకోర్టులో కంపెనీ సవాల్‌చేసింది. అయితే 2012 జనవరిలో కంపెనీ ఎలాంటి పన్నులు భారత్‌కు చెల్లించనవసరంలేదని, హచిసన్ కొనుగోలుపై పన్నులు కట్టాల్సిన పనిలేదని తీర్పునిచ్చింది. తర్వాతప్రభుత్వం 2012 మేనెలలో పన్ను చట్టాలను సవరించి పాత తేదీలనుంచి పన్నులు వసూలు చేసేవిధంగా చట్టాలు తెచ్చింది. ఈవివాదం అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ప్యానెల్‌కు సైతం వెళ్లింది. వొడాఫోన్‌తోపాటు అనువర్తన పన్నువిధానం ప్రిన్సిపల్ ట్యాక్స్ బాధ్యత 10,247 కోట్లు బ్రిటిష్ కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కెయిర్న్ ఎనర్జీపై కూడా ఇదే విధానం అమలుచేస్తే ఈరెండు కంపెనీలు కూడాప్రస్తుతం అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ప్యానెల్‌లో కొనసాగుతున్నాయి. హెచ్‌టిఐఎల్ కంపెనీ పరోక్షంగా సికెహచిసన్ హోల్డింగ్స్ కంపనీకి వ్యవహారిస్తోంది. పన్ను శాఖ ముసాయిదా అసెస్‌మెంట్‌లో పన్నుజారీచేసింది. 67శాతం వాటాలను వొడాఫోన్ బిజినెస్‌యూనిట్‌కు విక్రయించింది. హెచ్‌టిఐఎల్ 2017ఫిబ్రవరి 13వతేదీ పన్నుల శాఖ నుంచి రూ.7900 కోట్లు మూలధన లబ్ధికి పన్ను చెల్లించాలని, 2007 డీల్‌కు సంబంధించి పన్ను, వడ్డీ మొత్తంగా 16,430 కోట్ల వరకూ ఉందని వెల్లడించింది. మొత్తంగా పన్నులు, వడ్డీలు జరిమానాలు మొత్తంగాచూస్తే రూ.37,400కోట్లు చెల్లించాల్సి ఉంటుందని, వొడాఫోన్‌కు ఆదేశాలు జారీచేసింది.



భారత్‌లో బిజినెస్ సానుకూలత అంతంత మాత్రమే!

నీతిఆయోగ్, ఐడిఎఫ్‌సి సర్వే

న్యూఢిల్లీ, ఆగస్టు 29: భారత్‌లో బిజినెస సానుకూలత అంతంతమాత్రంగానే ఉంది. భారత్ రాష్ట్రాల్లోని వివిధ పరిశ్రమలు ఉత్పత్తిరంగసంస్థలను నీటిఆయోగ్, ఐడిఎఫ్‌సి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో కేంద్రం, రాష్ట్రాలు మరింతగా కృషి చేయాల్సిన అవరం ఎంతో ఉందని నివేదిక వెలువరించాయి. మొత్తం 3200 కంపెనీలు అన్నిరాష్ట్రాలకు సంబంధించిన వాటిని దేశవ్యాప్తంగా సర్వేచేస్తే అసమతుల్యంగా అభిప్రాయాలుఅందాయి. కేంద్ర రాష్ట్రాలు మరింతగా సరళీకృత విధానాలు అమలుచేయాలని, ప్రస్తుతం తరుణంలో డిజిటైజే షన్, జిఎస్‌టి వంటివి సవాళ్లుగా నిలుస్తాయని నివేదిక ప్రకటించింది. ప్రస్తుతం ప్రభుత్వపరంగా సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మరింత బూస్ట్ ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. భారత్‌రంగా ప్రపంచంలోనే బిజినెస్ సానుకూలతలో 50వ స్థానంలోనిలుపుతామని ప్రధానిమోడీ మూడేళ్లక్రితమే ప్రకటించారు. అయితే ఇప్పటికీ ప్రపంచ సూచీలో మన దేశం 130వ స్థానంలోనే నిలిచింది. క్షేత్రస్థాయి అధికార గణం నుంచి ఇప్పటికీ వేధింపులు ఎదురవుతున్నాయని చిన్న పరిశ్రమల సంఘాలూ రోపిస్తున్నాయి. అందువల్లనే నీటిఆయోగ్ నుంచి నిష్క్రమించిన వైస్‌ఛైర్మన్ అరవింద్ పనగారియా ఈ నివేదికపై కొన్ని ప్రశంసలు కూడా పొందారు. మొత్తం 3200 కంపెనీల నుంచి సమాచారాన్ని సేకరించారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల లైసెన్సుల జారీకి ఏకగవాక్ష విధానం అమలు చేస్తున్నాయని. అయితే 20శాతం కంపెనీలు మాత్రమే ఈ వ్యవస్థను అందుకోగలుగుతున్నాయి. 68 శాతం మంది భయపడుతున్నట్లు తేలింది. మరో 12శాతం మంది ఈ సింగిల్ విండో అంటేనే తెలియదన్నట్లుగా ఉన్నారు. తమిళనాడులో లైసెన్సుల మంజూరుకు 63 రోజులు, కేరళ అస్సామ్‌లలో 200 రోజులు పడుతోంది. సగటున 118 రోజులలోపు క్లెయిందు రాబట్టలేకోతున్నాయి. ఇక భూమి, నిర్మాణం వంటివి కంపెనీలకు పెద్ద సమస్యగా నిలిచింది. 156రోజులలోపు భూమిని కేటాయించాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో 30రోజులలోపే అందిస్తోంది. నిర్మాణ అనుమతులు, ఎన్‌ఒసిలు కూడా వేగంగా వస్తున్నాయి. 112రోజులు, 75 రోజులకే అనుమతులు వచ్చేస్తున్నాయి. ఇతరత్రా అలాలేవు. సర్వేలో టెక్స్‌టైల్స్, ఆహార ఉత్పత్తులు, నాన్‌మెటా లిక్ ఖనిజవనరుల ఉత్పత్తులు రంగాలకు చెందిన 1846 కంపెనీలున్నాయి. ఇక కార్మిక సంబంధిత శాఖలు కూడా స్వయ దృవీకరణ విధానాన్ని వినియోగించుకోవడంలేదు. కనీస వేతనాలు, వేతన చెల్లింపుల చట్టాలను అమలు కావడంలేదు. 33శాతం కాంట్రాక్టు నియామకాలే జరుగుతున్నాయి. 14శాతం మంది ఉద్యోగులను తొలగిం చడమే పెద్ద సమస్యగా పేర్కొంటున్నట్లు సర్వే ఉటంకించింది. ఇక రుణపరపతి సాధించుకోవడం కష్టతరంగానే ఉంది. 46శాతం సంస్థలు ఇప్పటికీ ఫైనాన్స్ సమస్యతో నడుస్తున్నాయి.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
రిలయన్స్ఇన్‌ఫ్రా	497.70	2.98
ఎంఅండ్ఎం	1381.40	0.25
డిఎల్ఎఫ్	182.00	1.25
గ్లాస్కో	2413.00	0.10
టెక్‌మహీంద్ర	431.50	0.88
విప్రో	290.95	0.02
నాట్కోఫార్మా	719.05	0.68
జెకె టైర్స్	143.65	0.03
హత్‌వే	32.95	0.30
డిష్‌టివి	78.75	0.70
జెఎస్‌డబ్ల్యు స్టీల్	247.05	0.98

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

జెట్ఎయిర్‌వేస్	546.10	-4.79
హిండాల్కో	227.80	-2.27
జిందాల్‌స్టీల్	131.35	-3.21
ఒఎన్‌జిసి	157.25	-2.09
గ్లెన్‌మార్క్	615.00	-1.93
టైటాన్	601.65	-1.77
అంబుజాసిమెంట్స్	275.10	-1.77
ఎస్‌బ్యాంకు	1719.70	-1.77
మదర్‌సన్‌సుమి	303.95	-2.64
హెచ్‌సిఎల్	852.25	-1.74
ఐడియా	87.50	-2.56

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	84
డ్రెస్డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	139
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (30 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	360	New Delhi
కోల్‌కతా	394	Kolkata
బెంగళూరు	382	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	29 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29820	29610
22 క్యారెట్లు (10గ్రా)99.5	27940	27730
వెండి .999 (కేజి)	42219	41641
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29800	28590
22 క్యారెట్లు (10గ్రా)99.5	27920	27710
వెండి .999 (కేజి)	42212	41635
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29830	29600
22 క్యారెట్లు	27990	27720
వెండి బార్ (కేజి)	42233	41628
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29870	29630
22 క్యారెట్లు (10గ్రా)	27750	27750
వెండి (కేజి)	42255	41661
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29830	29600
22 క్యారెట్లు (10గ్రా)99.5	27950	27720
వెండి .999 (కేజి)	42219	41641
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29830	29600
22 క్యారెట్లు	27950	27720
వెండి బార్ (కేజి)	42219	41641

ఉత్తరకొరియా ఉద్రిక్తతలు

ఒడిదుడుకులకు లోనయిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,ఆగస్టు 29: ఉత్తరకొరియా ఉద్రిక్తతలో దేశీయస్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనయ్యాయి. సెన్సెక్స్ నిఫ్టీ రెండూ కూడా నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ 9800 దిగువన ముగిసింది. జపాన్‌పై ఉత్తరకొరియా అణుక్షిపణిప్రయోగించడం, ఆగస్టునెల టీను ఆవహించిందని జియోజిత్ ఆర్థికసేవల సంస్థ అధిపతి ఆనంద్‌జేమ్స్ ఎఫ్అండ్ఒ కాలపరిమితి ముగియడం వంటివి కొంత సెంటిమెంట్‌ను దెబ్బ వెల్లడించారు. ఇన్వెస్టర్లు కొన్ని రంగాల్లో లాభాల స్వీకరణకే మొగ్గు చూపించారు. తీశాయి. వీటికే మార్కెట్లపరంగా అమెరికా స్టాక్ ఫ్యూచర్లు, ఆసియా షేర్ చిన్నట్లు టెలికమ్‌టెట్‌టింగ్ తీరుతెన్నులు వెల్లడిస్తున్నాయి. ఎస్అండ్‌పి 500 మార్కెట్లు ఉత్తరకొరియా ఉద్రిక్తతలతో కొంతమేర దెబ్బతిన్నాయి. జపాన్ డౌజోన్ ముందురోజు స్వల్పంగా మారింది. విద్యుత్, బ్యాంకుషేర్లు కొంత యెన్ నాలుగునెలల గరిష్టానికి చేరింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1717షేర్లు దిగ మేర భారీ తుపాను కారణంగా టెక్సాస్‌లో దెబ్బతిన్నాయి. లాగే టెక్ హెల్త్ జారితే 841 కంపెనీలు మాత్రమే పెరిగాయి. మొత్తం 142 కంపెనీలు పెరిగాయి. కేర్ రంగాలు కొంతమేర నాస్‌డాక్‌కు బూస్ట్ ఇచ్చాయి. డౌజోన్స్ పారిశ్రామిక స్థిరంగా నిలిచాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ మిడ్‌క్యాప్ సూచీలు 0.8శాతం, 1శాతం చొప్పున దిగజారాయి. మొత్తం మీద సెన్సెక్స్ 362 పాయింట్లు దిగజారి 31,388వద్ద స్థిరపడితే నిఫ్టీ 50సూచి 9796 పాయింట్లవద్దకు చేరింది. 116 పాయింట్లు దిగజారింది. ఇక ఉత్తరకొరియా ఉద్రిక్తతలు మరింత పెరగడంతో యూరో చెలామణి డాలరుతో పోలిస్తే మరింత పెరిగింది. ఒక యూరోకు 1.20 డాలర్లుగా చెలామణి అయింది. బిఎస్ఇలో అన్ని సూచీలు కూడా ప్రతికూలంగానే ముగిసాయి. మొత్తంగాచూస్తే నాలుగుశాతం దిగజారింది. ఎన్‌టిపిసిలో ప్రభుత్వం ఐదుశాతం వాటాను విక్రయించాలని నిర్ణయం చడం కొంత సంస్థకు ప్రతికూలంగా మారింది. ఇక ఇన్ఫోసిస్ షేర్లు కడాలు ఒకటిశాతం దిగజారాయి. లాభాల స్వీకరణకు ఎక్కువ ఆసక్తి కనిపించింది. గడచినెలాలుగు ట్రేడింగ్‌లో 8శాతం స్టాక్ పెరిగింది. స్టాక్ ముదుపరులు గడచిన ట్రేడింగ్‌లో లాభపడింది. ఎసిసి, బ్యాంక్ ఆఫ్ బరోడా, టాటాపవర్ కంపెనీల షేర్లు నిఫ్టీసూచి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన వెంటనే దిగజారాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా 7.7శాతం పెరిగింది. పునరుత్పత్తి విద్యుత్ సంస్థ గ్రీన్‌కో కంపెనీముంబై విద్యుత్ బిజినెస్‌ను కొనుగోలుచేసింది. ఇక విదేశీ మార్కెట్లపరంగాచూస్తే దేశీయమార్కెట్లు ఎఫ్అండ్ఒ కాంట్రాక్టులు ముగుస్తున్నందున అప్రమత్తంగా ఇన్వెస్టర్లు వ్యవహరించారు. ప్రారంభంలో ఆసియా మార్కెట్లకు ఉత్తరకొరియాద్వారా వచ్చిన ఉద్రిక్తత ప్రతికూలత దేశీయ మార్కెట్ సగటు 5.27 పాయింట్లు దిగజారి 21,808.4 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్అండ్‌పి 500 సూచి 1.19పాయింట్లు లాభపడి 2444.24 పాయింట్ల వద్ద స్థిరపడింది. నాస్‌డాక్ కాంపెజిట్ 17.37పాయింట్లు లాభపడింది. 6283.02 పాయింట్ల వద్ద స్థిరపడింది. యాపిల్‌గిలీడ్ సైన్సెస్ మద్దతునిచ్చాయి.



స్టాక్ మార్కెట్లు కుదేలయినా 10 స్మాల్‌క్యాప్స్ జూమ్!

ముంబయి,ఆగస్టు 29: సెన్సెక్స్ 250 పాయింట్లు దిగజారినప్పటికీ 10 స్మాల్‌క్యాప్ స్టాక్స్ 20శాతం వరకూ లాభపడాయి. ఉత్తరకొరియా, జపాన్‌దేశాల మధ్య ఉన్న అణుక్షిపణి ప్రయోగం ఉద్రిక్తతలతో మార్కెట్లు కుదేలయ్యాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 390 పాయింట్లు దిగజారి రోజువారి కనిష్టస్థాయిని నమోదుచేసింది. మొత్తం 31 సూచీల్లో 30 సూచీలు ప్రతికూలంగానే ముగిసాయి. భారీ కంపెనీలైన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు మరికొంత సెన్సెక్స్‌ను దిగజార్చాయి. అయితే పది స్మాల్‌క్యాప్స్ స్టాక్స్ మాత్రం 20శాతం భారీ లాభాలు తెచ్చాయి. బిఎస్ లిమిటెడ్ కంపెనీ 20శాతం పెరిగింది. 1.38శాతానికి చేరింది. ఈస్టర్ ఇండస్ట్రీస్ 19.04శాతం పెరిగి 38.75 రూపాయలకు చేరింది. షెమారూ ఎంటర్‌టైన్‌మెంట్ 16.39శాతం పెరిగి గురువారం 387.7రూపాయలకు చేరింది. పిన్‌కాన్ స్పిరిట్స్ 9.97శాతం పెరిగి రూ.57.9వద్ద నిలిచింది. ఇతరత్రా బిఎస్ఇ స్మాల్‌క్యాప్ సూచీ ఆంధ్రాసిమెంట్స్ 6.48శాతం మెర్కాటర్‌లిమిటెడ్ 7.42శాతం, జడ్ఎఫ్ స్టీరింగ్ గేర్ ఇండియా 6.74శాతం, జినస్ పవర్‌ఇన్‌ఫ్రా 6.11శాతం, న్యూట్రాప్లస్ ఇండియా 4.95శాతం ఇండోసోలార్ 4.88 శాతం పెరిగాయి. భారతీయస్టాక్ మార్కెట్లు సహజంగానే నీరసించిన ధోరణులు కనిపించాయి. ఐదు శాతం వాటాను విక్రయించేందుకు నిర్ణయించడం ఏడువేల కోట్లు నిధుల సమీకరణకు నిర్ణయించడంతో ఒక్కసారిగా స్టాక్స్ ఒత్తిడికిలోనయ్యాయి. అలాగే ఉత్తరకొరియా ఉద్రిక్తతలకారణంగా సెన్సెక్స్1.14 దిగువన 31,388.6 పాయింట్ల దిగువన ముగిస్తే నిఫ్టీ 1.18శాతందిగున 9796 పాయింట్లవద్దకు చేరింది.



ఎన్‌టిపిసి 5శాతం వాటా విక్రయం నేడే!

న్యూఢిల్లీ, ఆగస్టు 29: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగంలోని ఎన్‌టిపిసిలో ఐదుశాతం వాటాను స్టాక్ మార్కెట్ వేలంద్వారా విక్రయించి నిధులు సమీకరిస్తోంది. సుమారు 2.20బిలియన్ డాల ర్ల నిధులు అందుతాయని అంచనా. ఈ వారం లోనే వాటాల విక్రయం ఉంటుందని అంచనా. ప్రభుత్వపరంగా ఆర్థికలోటును 3.2శాతానికి తీసురావడం, జిడిపిని మరింత వృద్ధిచేసే లక్ష్యంతో ప్రభుత్వం లాభదాయక సంస్థల్లో వాటాలను విక్రయిస్తోంది. ఎన్‌టిపిసిలో ప్రభుత్వానికి 70శాతం వాటాలున్నాయి. మార్కెట్‌ధర ఒక్కొక్క వాటాకు రూ.168గా నిర్ణయించింది. మంగళ, బుధవారాల్లో వేలం జరుగుతుంది. మొత్తంగాచూస్తే 412.27 మిలియన్ వాటాలను విక్రయించేందుకు నిర్ణయించింది. ప్రభుత్వం 11.4 బిలియన్ డాలర్లు అంటే 72,500 కోట్లు ప్రభుత్వ వాటాల విక్రయం ద్వారా సమీకరించే లక్ష్యంతో ఉంది. ఎన్‌టిపిసి వాటా విక్రయంలో రిటైల్ ఇన్వెస్టర్లు సైతం పాల్గొనే అవకాశంఉంది. రిటైల్‌ఇన్వెస్టర్లకు ఐదుశాతం డిస్కౌంట్‌కు వాటాలిస్తామని ప్రకటించింది.



బ్లూస్టార్ నుంచి ప్రీమియం వాటర్‌ప్యూరిఫయర్లు

హైదరాబాద్, ఆగస్టు 29: ఎయిర్ కండిషనర్లలో అగ్రగామిగా నిలిచిన బ్లూస్టార్ కంపెనీ తాజాగా విభిన్న కేటగిరీల నీటి సంరక్షణ యంత్రాలను ప్రవేశపెట్టింది. తొలిదశగా దేశంలోని 100 నగరాల్లో ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. దేశంలో నీటిసంరక్షణ యంత్రాల బిజినెస్ టర్నోవర్‌రూ.4వేల కోట్లుగా ఉందని, వార్షిక పద్ధతిలో 22శాతంగా పెరుగుతూ వస్తోందని కంపెనీ వెల్లడించింది. ఆర్, యువి, ఆర్ఒప్లస్, యువి ఇతరవేరియంట్లలో లభిస్తున్నాయి. అధిక ధరల కారణంగా ఇవి అంతగా చొచ్చుకుపోలేకపోతున్నాయి. 80శాతం మార్కెట్‌లో తక్కువ ధరలతోనే ప్యూరిఫయర్లు లభిస్తున్నాయి. ప్రస్తుతం బ్లూస్టార్ ఇందుకోసం రూ.7900లనుంచి రూ.44,900ల ధరల్లో వాటర్‌ప్యూరిఫయర్లను అందిస్తోంది. స్టెల్లా, ఎడ్జ్ ప్రిస్మా, ఇంపీరియా, మెజెస్టో, ప్రిస్టినా వంటి బ్రాండ్లు లభిస్తున్నాయి ఇప్పటికే బ్లూస్టార్ వాటర్ ప్యూరిఫయర్లు 80 పట్టణాల్లో ఉన్నాయి. 135కిపైగా పంపిణీదారులు వీటిని మార్కెట్‌చేస్తున్నట్లు వివరించింది. అలాగే మరో 1000కిపైగా రిటైల్ పాయింట్లలో కూడా లభిస్తాయి. వచ్చే ఆరునెలల్లో పదివేలయూనిట్లకుపైగా విక్రయించే లక్ష్యంతో ఉన్నట్లు బ్లూస్టార్ వెల్లడించింది. కంపెనీ మార్కెటింగ్ ప్రెసిడెంట్ సిపి ముకుందన్ మీనన్ మాట్లాడుతూ నివాసిత నీటి సంరక్షణ యంత్రాల ఉత్పత్తిరంగంలోకి వచ్చినతర్వాత మంచి మార్కెట్ సాధించామన్నారు. వచ్చే ఏడాది కంపెనీ ప్లాటినమ్ జూబ్లి జరుపుకుంటున్నదని బ్లూస్టార్‌పరంగా నాణ్యతాప్రమాణాల్లో రాజీలేదన్నారు.



విశాల్ సిక్కా భార్య రాజీనామా

బెంగళూరు, ఆగస్టు 29: ఇన్ఫోసిస్ మాజీ సిఇఒ విశాల్‌సిక్కా భార్య వందనాసిక్కా ఐటిసేవల ధాతృత్వ సంస్థ ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను వీడారు. కంపెనీకి అందించిన ఈమెయిల్‌ద్వారా ఈ సమాచారం ఇచ్చారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ యుఎస్ఎ ఛైర్ పర్సన్‌గాతనపాత్ర నుంచి వైదొలగలాని నిర్ణయించుకున్నట్లు ఆమె వివరించారు. అలాగే తన రాజీనామాలంశాన్ని బ్లాగ్‌లోను, ట్విట్టర్‌లో కూడా పేర్కొన్నారు. కంపెనీసిఎండిగా విశాల్ సిక్కా రాజీనామా చేయడంతో ఆయన భార్య కూడా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ పదవికి గుడ్‌బై చెప్పారు. రెండున్నర సంవత్సరాలు ఇన్ఫో ఫౌండేషన్‌కు ఆమె పనిచేసారు. కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీనికల్గిఉంది. ఫౌండేషన్‌లోచేరక ముందు స్టార్టప్ కంపనీ ప్రారంభించాలని యోచించారు.



జుకర్‌బెర్గ్ దంపతులకు పుత్రికోత్సాహం

శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 29: ఫేస్‌బుక్ వ్యవస్థాపకులు మార్క్ జుకర్‌బెర్గ్‌కు పుత్రికోత్సాహం పెరిగింది ఆయన సతీమణి ప్రిసిల్లా చాన్ సోమవారం పండంటి పాపకు జన్మనిచ్చింది. జుకర్ దంపతులు ఆ పాపకు ఆగస్ట్ అనిపేరుపెట్టారు. ఈ ఆనందకర విషయాన్ని జుకర్ తన ఫేస్‌బుక్ పేజ్‌ద్వారా పంచుకున్నారు. చిన్నా ఆగస్ట్‌కు ప్రేమ్‌తో జుకర్ లేఖరాసారు. అందమైన ప్రపంచంలోనికి నిన్ను ఆహ్వానిస్తున్నాను. 2015లో నీ అక్క మాగ్జిమా పుట్టినపుడు కూడా ఇదే ఆనంతం కలిగింది. నీరాకతో మంచి విద్య, తక్కువ వ్యాధులు, బలమైన సమాజాలు, సమానత్వం ఉన్నప్రపంచంలో పెరగబోతున్నారన్నారు. బాల్యం జీవితంలో ఒక్కసారే వస్తుంది.కనుక భవిష్యత్తుగురించి బెంగలేకుండా హాయిగా జీవించమని దీవించారు. అందుకే పెరగడం గురించికాకుండా బాల్యం గురించి మాట్లాడాలనుకుంటున్నాము. ప్రపంచం చాలాప్రమాదకరమైన స్థలంగా ఉంది. అందుకే బయిటికి వచ్చి హాయిగా ఆడుకోవాలి. దానికి సమయం కేటాయించడం చాలాముఖ్యం. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో మంచి మెరుగైన జీవితం గడపాలని జుకర్ దంపతులు ఆకాక్షించారు. బుజ్జి పాపాయి హాయిగా ప్రశాంతంగా బొజ్జోవాలని ఆశిస్తున్నట్లు బెర్గ్ ఏర్కొన్నారు. కాగా మార్క్స్ పుట్టిన దగ్గరి నుంచి పాపతో తాను గడిపిన విలువైన సమయం ఆమె ఎదుగుదల, పస్ట్‌స్విమ్ లాంటి ఫొటోలను తరచూ సోషల్ మీడియాలో పోస్టలతో సందడి చేసిన సంగతి తెలిసిందే. బహుశా ఈసారి ఇదే ధోరణి కొనసాగించనున్నట్లు కనిపిస్తోంది.

మరో 40 మంది బకాయిల జాబితా

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారులకు షాకిచ్చేదిశగా కేంద్ర బ్యాంకు ఆర్‌బిఐ వేగంగా కదులుతోంది. కార్పొరేట్ల నుంచి మొండిబకాయిలను రాబట్టుకునే ప్రక్రియలో భాగంగా ఆర్‌బిఐ మరో జాబితాను సిద్ధంచేసింది. దాదాపు30-40 కంపెనీలతో కూడిన రెండోజాబితాను త్వరలోనే విడుదలచేస్తామని వెల్లడించింది. వీటన్నింటిపైనా నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్‌లో కేసులు దాఖలుచేస్తోంది. ఆర్‌బిఐ సెప్టెంబరులో రెండో జాబితావిడుదలచేస్తుందని అంచనా. మౌలికవనరులు, విద్యుత్‌రంగం కంపెనీలు ఎక్కువ ఉన్నాయి. ఉత్తమ్‌గాల్వా, వీడియోకాన్, విసా స్టీల్, కాస్టెక్స్ టెక్నాలజీస్, జెఎస్‌పిఎల్ కంపెనీలు ఆజాబితాలో ఉంటాయి

దేనాబ్యాంకు రూ.67కోట్ల రుణమేళా

హైదరాబాద్, ఆగస్టు 29: ప్రభుత్వరంగంలోని దేనాబ్యాంకు జోనల్ కార్యాలయంలో మెగా రుణపరపతి జాతా నిర్వహించారు. బ్యాంకు ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ రమేష్ ఎస్ షింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొత్తం రూ.67కోట్ల విలువైన రుణాలను పంపిణీచేసారు. ప్రాధాన్యతా రంగానికి రూ.60 కోట్లు కేటాయించామని వీటిలో వ్యవసాయరంగం, స్వయం సహాయక బృందాలు, ప్రభుత్వప్రయోజితపథకాలువంటివి ఉన్నాయి. ఇక ముద్రాస్కీం కింద విద్యారుణాలు, ఎంఎస్ఎంఇ రుణాలు, గృహరుణాలు కూడా అందించినట్లు తెలిపారు. జోనల్ మేనేజర్ అశ్విన్ హెచ్ దలాల్, డిప్యూటి జోనల్ మేనేజర్ పవిఆర్ఎస్‌ప్రకాశరావు, ఇతర ఎపి తెలంగాణ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు. 1938లో స్థాపించిన తమ బ్యాంకు కస్టమర్ల అవసరాలకు తగినట్లుగా మరింతగా సేవలందిస్తోందని బ్యాంకు జోనల్ మేనేజర్ వివరించారు. రుణపరపతి మేళాలో మహిళలు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన లబ్ధిదారులు ఎక్కువగా పాల్గొన్నారు.



హైటెక్స్‌లో కీన్స్ అగ్రిటెక్‌షో

హైదరాబాద్, ఆగస్టు 29: అంతర్జాతీయంగా వ్యవసాయ ఎగ్జిబిషన్లు నిర్వహించడంలో పేరుపొందిన కీన్స్ ఎగ్జిబిషన్స్ ఐదో ఎడిషన్‌ఋ వచ్చేనెల ఏడవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీవరకూ హైటెక్స్ ఆవరణలో నిర్వహిస్తోంది జాన్‌డీర్, ఇక్రిసాత్, కెప్టెయన్‌ట్రాక్టర్లు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవనశాఖలు, తెలంగాణలోని ఆహార శుద్ధి సొసైటీలు, యుకె, ఇటలీ సైప్రస్.జపాన్‌కు చెందిన కంపెనీలు పాల్గొంటున్నట్లు కీన్స్ వెల్లడించింది. మూడురోజులపాటు జరిగితే ఈ ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ, ఉద్యానవనశాఖ, ఆక్వా, ఆహారశుద్ధి, డెయిరీ రంగాలకు చెందిన పలువురుప్రముఖులు, సంస్థలు పాల్గొంటాయి. ఇజ్రాయిల్, పెరూలలో ఇదేతరహా సంస్థలు నిర్వహించినవి విజయవంతం అయినట్లు సంస్థ ప్రకటించింది. క్రిడా, రాష్ట్రపశుసంవర్ధకశాఖ, ఎన్ఎఫ్‌డిబి, మేనేజ్, తెలంగాణ విత్తన ధృవీకరణసంస్థ, ఆగ్రిటెక్ ఈస్ట్ యుకెలు పాల్గొంటాయి. సదస్సులోప్రధానంగా ఇంజినీరింగ్, సీడ్ టెక్ జలసంరక్షణ విధానం, పశుబ్రీడ్ అభివృద్ధి, పాల ఉత్పత్తులపెంపు, సాంకేతిక అభివృద్ధి, ఆక్వాకల్చర్, విద్యుత్ ఆదా టెక్నాలజీస్, శీతల గిడ్డంగులు, జలసంరక్షణ విధానాలు వంటి వాటిపై ఎక్కువ చర్చలుంటాయి.


గ్జూమ్ నగదుబదిలీ సేవల సంస్థ 10వేల డాలర్ల వరకూ అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 29: పేపాల్‌సంస్థ డిజిటల్ నగదు బదిలీ సేవల సంస్థ గ్జూమ్ మరింతమెరుగైన మార్పిడిరేట్లతో ఇతర దేశాలనుంచి భారత్‌కు నగదు బదిలీలుచేస్తోంది. నగదు బదిలీలపై పరిమితులను సైతం పెంచింది. పదివేల డాలర్లపై మంచిమార్పిడి రేటు, వేగంగా బదిలీ జరిగేందుకు వీలువుందని అంచనా. గ్జూమ్‌లో ఎంతెక్కువ మొత్తం పంపితే అంత ఎక్కువ మార్పిడిరేట్లు పొందగలుగుతారని కంపనీ ప్రకటించింది. సంస్థ ఉపాధ్యక్షుడు జులియన్‌కింగ్ మాట్లాడుతూ ఒక్కో లావాదేవీపై పంపే మొత్తం పరిమితిని పెంచడం మెరుగైన ఎక్ఛేంజి రేట్లు వేగవంతమైన బ్యాంక్ డిపాజిట్ల జమ ద్వారా భారతీయ ఖాతాదారులకోసం ప్రతి టచ్ పాయింట్‌ను గ్జూమ్ మెరుగుపరిచిందని ఆయనఅన్నారు. 2015లో సుమారు 12 బిలియన్‌డాలర్లు భారత్ కు జమలరూపంలో అందాయి దక్షిణాసియా మార్కెటింగ్ మేనేజర్ నాజర్ ఆగ్‌బోత్‌వాలా మాట్లాడుతూ దేశానికి డబ్బుపంపించే ఖాతాదారులకు అధికపరిమితి చక్కటి ఎక్ఛేంజి రేట్ల సమ్మేళనం ఎంతో ముఖ్యమైనదనే అంశాన్ని అర్థం చేసుకునానమని అందకే ఈ రెండు సేవలపైనే దృష్టిపెట్టామన్నారు. ఒక్కో లావాదేవీపైనా పదివేల అమెరికన్ డాలర్లు పంపించుకోవచ్చని అన్నారు. మొబైల్‌ఫోన్ లేదా ట్యాబ్‌పిసి, కంప్యూటర్ వినియోగించి కస్టమర్లు డబ్బులు పంపించేందుకు బిల్లులు చెల్లించేందుకు ప్రపంచ వ్యాప్తంగా కుటుంబాలకు స్నేహితులకు మొబైల్ రీలోడ్స్ పంపేందుకు భద్రతాపూర్వకమైన తక్కువ ఖర్చుతో కూడిన డిజిటల్‌లావాదేవీల సంస్థ అని గ్జూమ్ ఉపాధ్యక్షుడు వెల్లడించారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకేంద్రంగాకంపెనీ పనిచేస్తోంది.




ఉబేర్‌తో ఐసిఐసిఐలాంబార్డ్ టైఅప్

హైదరాబాద్, ఆగస్టు 29: ఉబేర్ రవాణా సేవల సంస్థ తమ డ్రైవర్లకోసం ఐసిఐసిఐలాంబార్డ్‌బీమాసంస్థతో ఒప్పందం చేసుకుంది. డ్రైవర్లకు నాలుగు చక్రాల వాహనాలకు ఉచిత ప్రమాదబీమా అందిస్తుందని ఉబేర్ వెల్లడించింది. మృతి, అంగవైకల్యం, వైద్యం, ఔట్ పేషెంట్ మెడికల్‌ట్రీట్ మెంట్ వంటి సేవలు అందిస్తుంది. ఈప్రోగ్రాం కింద బీమా కవరేజి సెప్టెంబరు ఒకటవ తేదీనుంచి అమలవుతుంది. రూ.5లక్షలు మృతి చెందితే చెల్లిస్తుంది. శాశ్వతఅంగవైకల్యం ఉన్నా ఐదులక్షలు, ఆసుపత్రి ఖర్చులకు రెండులక్షలు, ఔట్‌పేషెంట్ ట్రీట్‌మెంట్‌కు రూ.50వేలు చెల్లిస్తుంది.



ఎంఆర్ఎఫ్ నుంచి ప్రీమియం టైర్లు

హైదరాబాద్, ఆగస్టు 29: దేశంలో అతిపెద్ద టైర్ల ఉత్పత్తి కంపెనీ ఎంఆర్ఎఫ్ ప్రీమియం బ్రాండ్‌పెర్‌ఫింజాను విడుదల చేసింది. విలాసవంతమైన, ప్రీమియం రేంజి టైర్లలో పెర్‌ఫింజాశ్రేణి తిరుగులేనిదని కంపెనీ చెపుతోంది. కంపెనీగ్లోబల్ అంబాసిడర్ ఎబి డివిల్లియర్స్‌తోపాటు ఉన్నత యాజమాన్యం పాల్గొన్నది. పరిశోధన అభివృద్ధి రంగాలపరంగా ఎంఆర్ఎఫ్ నిరంతర పెట్టుబడులు, తొమ్మిది ఉత్పాదక ప్రదేశాల ద్వారా ఇది సాధ్యంఅయింది. ఈ కొత్త బ్రాండ్‌కు క్రికెట్ సూపర్‌స్టార్ డివిల్లియర్స్ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఎంఆర్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు కోషి కె వర్గీస్ మాట్లాడుతూ ఆర్అండ్‌డి ఇంజినీర్లు ఈ టైర్లను రూపకల్పన చేసేటపుడు సమగ్ర విధానంలో అంచనా వేస్తారన్నారు. డ్రైవింగ్‌లో మంచి అనుభూతులిస్తుందని అన్నారు.



ఆటలాడుతూ లక్ష్యాలు సాధించండి

జాతీయ క్రీడా దినోత్సవాలలో యువతకు ప్రధాని పిలుపు

హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్‌కు నివాళులు

క్రీడాకారుల కోసం ఇండియా స్పోర్ట్స్ పోర్టల్ ప్రారంభం



జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా పోర్టల్‌ను ప్రారంభించిన అనంతరం ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : యువతీ యువకులు తమ ఆకాంక్షలు నెరవేర్చుకోవటానికి ఆటల్ని నేర్చుకుని వాటిలో రాణించాలని సూచించారు ప్రధాని నరేంద్ర మోడీ. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విఖ్యాత భారతీయ హాకీక్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌కు ఆయన నివాళులర్పించిన అనంతరం క్రీడలు అమిత ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని అందిస్తాయని, గ్రామీణ వికాసంలో అత్యంత ప్రాధాన్యత ఉన్నది కూడా క్రీడలేనని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ క్రీడలను, వాటిపై అభిరుచి ఉన్న క్రీడా కారులను మరింత ప్రోత్సహించేందుకు వీలుగా క్రీడా మంత్రిత్వశాఖ నేతృత్వంలో ఇండియా స్పోర్ట్స్ పోర్టల్‌ని ప్రారంభించారు. క్రీడలలో రాణించే యవుతీ యువకులకు అనేక రకాల మద్దతును ప్రభుత్వం అందింస్తుందని, వీరికి అవసరమైన దిశానిర్దేశాన్ని కూడా ది నేషనల్ స్పోర్ట్స్ టాలెంట్ సెర్చ్ పోర్టల్ సూచించడంతో పాటు అవసరమైన శిక్షణను అందించే ఏర్పాటు చేస్తుందని ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. భవిష్యత తరాలులో శారీరిక ధృఢత్వాన్ని, మానసిక అప్రమత్తతను, వ్యక్తిత్వ వికాసాన్ని అందించడంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, జాతీయ క్రీడాదినాన్ని పురస్కరించుకుని దేశీయ క్రీడాకారులకు తమ ప్రభుత్వం అందిస్తున్న మరో అవకాశమని అన్నారు ప్రధాని. దేశంలో వివిధ క్రీడాలల్లో రాణిస్తున్న వారికి, ఔత్సాహిక క్రీడాకారులకు తన శుభాకాంక్షలు అందించిన ప్రధాని, అంతర్జాతీయ స్థాయి పోటీలకు తగిన విధంగా భారత క్రీడా కారులు ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు.

రహదారులే ఉపాధికి మార్గాలు

ఉదయ్‌పూర్ ఎన్‌డిఏ ర్యాలీలో ప్రధాని మోడీ

15 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన జాతీయ రహదారులు జాతికి అంకితం

11 ఏళ్లుగా కాంగ్రెస్ చేయని అభివృద్ధి మూడేళ్లలో చేసిచూపాం: ప్రధాని

ఉదయ్‌పూర్, ఆగస్టు 29 : రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా మేలైన సౌకర్యాలను, ఉపాధికల్పనలకు ఉన్నత అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు ప్రధాని నరేంద్రమోడీ. మంగళవారం రాజస్థాన్‌లోని 15 వేల కోట్ల రూపాయల విలువైన పలు జాతీయ రహదారి ప్రాజెక్టులను జాతికి అంకితమిచ్చిన అనంతరం ఖేల్‌గావ్ నుంచి ఉదయ్‌పూర్ వరకు ఎన్‌డిఏ పక్షాలు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ వరదలలోనూ ప్రారంభోత్సవ వేడుకలు జరుపుకోవటం ఆనందంగా ఉందని, వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పార్టీ యువరాజు లౌకికవాదం అంటూ అనేక ప్రశ్నలు సంధించాడని, తమ కుటుంబ నాటకాన్ని ప్రజల మధ్య ప్రదర్శించడానికి ప్రయత్నించాడంటూ పరోక్షంగా రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. వాస్తవానికి ఆ యువరాజు మాట్లాడే మాటలు కాంగ్రెస్‌పార్టీ నేతలకు కూడా అర్థం కాని తీరుగా ఉంటాయని ఎద్దేవాచేసారు. రాజస్థాన్‌లో అన్యాయం జరిగిపోతోందని, ప్రభుత్వాన్ని విశ్వసించలమంటూ విపక్షం రాష్ట్ర గవర్నర్, న్యాయ వ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మైనారిటీ కమిషన్‌తో పాటు అనేకవిధాలుగా కేసులు పెట్టినా ఆ పార్టీపై ప్రజల ఆగ్రహం తగ్గలేదని గుర్తించాని వ్యాఖ్యానించారు. గత కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివద్ధి వివరించలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రాజస్థాన్‌లో మంచినీటి కొరతని తీర్చేందుకు ముఖ్యమంత్రి వసుంధరారాజే ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారో, ఎంతలా ఆలోచించి చర్యలుతీసుకున్నారో తనకుతెలుసని, ఈ క్రమంలోనే రాజస్థాన్‌లో తాగు, సాగునీటి సమస్యని పరిష్కరించడంతో పాటు విద్యుత్ మిగులు రాష్ట్రంగానూ తీర్చి దిద్దగలిగారని ప్రశంసలు కురిపించారు ప్రధాని.

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు అభివృద్ధిని వేగవంతం చేస్తూ, పనులు పూర్తి



చేసేలా వాటి స్థాయిని పరిధిని పెంచి ముందుకు సాగించేందుకు తెగువ, ధైర్యం కావాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వానికి రాజకీయాల కన్నా దశ అభివృద్ధే ముఖ్యమని, ఈ కోణంలోనే గత కాంగ్రెస్ ప్రభుత్వాలు కోటాలో వంతెన నిర్మాణాన్ని 11 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయటం, ఇక్కడి అభివృద్ధిని పట్టించుకోక పోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే 15 వేల కోట్ల రూపాయలతో 873 కిలో మీటర్ల పొడవు ఉన్న జాతీయరహదారిని ఆరులేన్ రహదారులుగా విస్తరణ పనులు ప్రారంభించి కోటాలోని చంబల్‌నదిపై కాంగ్రెస్ పార్ధి అర్ధంతరంగా వదిలి వేసిన వంతెనలు పూర్తి చేసేందుకునిర్ణయించామన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రాజస్థాన్‌లో నిలచిపోయిన జాతీయ రహదారుల పనులు పూర్తికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటంతో పాటు భారీగా నిధులను కేటాయించి, పనులను మరింత వేగవంతం చేయించమని చెప్పారు ప్రధాని. ఇదే గత కాంగ్రెస్ ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసమని వ్యాఖ్యానించారు. 15వేల కోట్ల విలువైన అభివృద్ధి పనుల ప్రారంభం ద్వారా రహదారి సౌకర్యాలు అందుబాటులోనికి రావటం ద్వారా రవాణా పెరుగుతుందని, తద్వారా వ్యవసాయం, పర్యాటకం, పారిశ్రామికంగానూ రాజస్థాన్ మరింత అభివృద్ధి సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేసారు ప్రధానిమోడీ. రాజస్థాన్‌లో ఇప్పుడు విశాలమైన రోడ్లు అందుబాటులోనికి వచ్చినందున పూల వ్యాపారుల నుంచి తేయాకు విక్రేతల వరకు అందరికీ మంచి ఆదాయం లభించడం ఖాయమని అన్నారు.

త్వరలోనే వరదసాయం

రాజస్థాన్‌లో ఇటీవలి కాలంలో వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించేలా చూస్తుందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన సానుభూతి ప్రకటిస్తూ, ఇప్పటికేరాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం వరదల కారణంగా జరిగిన నష్టాలపై నివేదిక అందించిందని, కేంద్ర కమిటీ కూడా వరద ప్రభావ ప్రాంతాలలో పర్యటించి, నివేదిక అందించిందన్నారు. ఈ నివేదికల ఆధారంగా రాజస్థాన్‌కు భారీ సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు చెప్పారు ప్రధాని మోడీ.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వసుందరారాజె మాట్లాడుతూ, సాధారణ ప్రజల కలలు, భవిష్యత్‌ని, వారి ఉద్యోగ అవకాశాలను, చివరికి అందించే ఆహారానికి సైతం అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయాన్ని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ప్రజలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన కాంగ్రెస్,, గాంధీ కుటుంబాలకు విజయాలు లేకుండా చూసేందుకు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారామె. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ గవర్నర్ కళ్యాణ్ సింగ్, కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కారీ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన ముంబై

మరో 48 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం

రోడ్లపై మోకాలి లోతున నిలచిన నీళ్లు

రైళ్లు, బస్సులు, విమాన సర్వీసుల రద్దు



ముంబై, ఆగస్టు 29 : దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబై మహానగరం పూర్తిగా నీటమునిగింది. రాబోయే 48 గంటల పాటు మరిన్ని వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించడంతో 2005లో వచ్చిన భారీ వరదలు మించి ప్రస్తుతం వరదలు ఉండవచ్చని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. సముద్రంలో భారీ అలసలు ఎగుస్తుండటంతో చేపల వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ మత్సకారులను హెచ్చరించింది. మరోవైపు మంగళవారం ఉదయం నుంచి ఏకథాటిగా వర్షం కురుస్తుండటంతో అంధేరీ ఈస్ట్‌తో సహా అనేక ప్రాంతాలు పూర్తిగా చలమయమయ్యాయి. వీధులు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, రైల్వే స్టేషన్లలో సైతం నడుం లోతు నీళ్లు చేరటంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించింది. మరోవైపు థానే నగరంలోనూ వర్షాలు అతలాకుతం చేస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వరదనీరు వచ్చి చేరుతుండటం వల్ల వైద్యమందక రోగులు ఇబ్బంది పడుతున్నారని అధికారులు చెప్పారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున అవసరం ఉన్నప్పుడు మాత్రమే బైటకు రావాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలతో రోడ్లన్నీ జలాశయాలుగా మారిపోవటంతో వాహనాలు చెల్లా చెదురుగా నీటిలో తేలియాడుతూ కనిపిస్తున్నాయి. లోకల్ రైళ్లన్ని రద్దు కావటం, బస్సులు నడిచే పరిస్థితి లేక పోవటంతో ప్రయాణీకులతో పాటు ఉద్యోగులు ఇంటికి చేరేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా నిత్యావసరాలు దొరక్క సమాన్యులు సైతం ఇబ్బంది పడాల్సి వస్తోందని స్థానికులు చెప్పారు. రోడ్లపై నిలచిపోయిన నీటిని బైటకుపంపి, పరిస్థితిని చక్కదిద్దేందుకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) అధికారులు, విపత్తు నిర్వహణ విభాగంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖల అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు ముంబై విమానాశ్రయంలోనూ నీరు వచ్చి చేరుతుండటంతో అనేక సర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానయాన అధికారులు చెప్పారు.

ముంబైని ఆదుకుంటాం

ముంబై మహానగరం భారీ వర్షాలతో నీట మునిగిపోవటం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ఆందోళన వ్యక్తం చేసారు. మంగళవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ముంబైలో కురుస్తున్న నిరంతర వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితిపై ఫడ్నవీస్ ఈ సందర్భంగా వివరించారు. ఆర్థిక రాజధానిని అన్ని విధాలా ఆదుకునేందుకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని ప్రధాని మోడీ దేవేంద్ర ఫడ్నవిస్‌కి హామీ ఇచ్చారు.

విద్యా సంస్థలకు సెలవు

మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ముంబైలోని రోడ్లు పూర్తిగా నీట మునగటం, రవాణా వ్యవస్థ స్థంభించిన నేపథ్యంలో ముంబైలోని అన్ని విద్యా సంస్థలకు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తెలిపారు. గత 48 గంటలలో 100 మిల్లీ మీటర్లకు పైబడి వర్షం కురిసిందని, థానే, నవీ ముంబై, తూర్పు పశ్చిమ ఎక్స్‌ప్రెస రహదారులు, సియోన్-పన్వేల్ హైవేతో సహా అన్ని రహదారులు పూర్తిగా నీట మునిగిపోయాయని, ప్రధాన రహదారులన్నీ ట్రాఫిక్‌జామ్‌తో నిండి ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితితో తప్ప ఇంట్లోంచి బైటకు రావద్దని విన్నవించారు. ప్రజలకు నిత్యవసరాలతో పాటు పాలు, కూరగాయలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారాయన. ముంబైలోని అనేక ఇళ్లలో నీరు చేరుతుండటాన్ని సిసి కెమేరాల ద్వారా తాను గమనించానని, ప్రజలు పోలీసుల సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన సూచించారు.

శరద్‌యాదవ్‌కు మద్దతుగా దేశవ్యాప్త పర్యటన: అరుణ్ శ్రీవాత్సవ

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రస్తుతం దేశంలో జరుగుతున్న జాతీయ రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని జనతాదళ్ (యు) పార్టీ అధినేత శరద్‌యాదవ్‌కు మద్దతు కూడగట్టడానికి దేశవ్యాప్తంగా ముఖ్యమైన నగరాల్లో పర్యటిస్తున్నామని ఆ పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి అరుణ్ శ్రీవాత్సవ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన హైదరాబాద్ నగరానికి విచ్చేసి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాత్రికేయులతో ముచ్చడించారు. సెప్టెంబరు 17,18 తేదీలలో న్యూఢిల్లీలో జనతాదళ్ (యు)పార్టీ సర్వసభ్య సమావేశం, జాతీయకార్యవర్గం సమావేశం జరుగుతుందని, ఈ సమావేశాల్లో శరద్‌యాదవ్‌కు అందరు మద్దతు ప్రకటించనున్నారని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతన్న వారిని సస్పెండ్ చేస్తారని చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ బిజెపితో చేతులుకలిపి పదవిని కాపాడుకున్నారని ఆయన ఆరోపించారు. నితీష్‌కుమార్‌నుకూడా పార్టీనుంచి సస్పెండ్ చేస్తారా? అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉండవచ్చుకాని మీరే అర్థం చేసుకోవాలని శ్రీవాత్సవ చెప్పారు. 1969 తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్రంలో సరైన గుర్తింపు లేదని, అందువల్ల రాష్ట్రంలోని ఆనాటి విద్యార్థి ఉద్యమకారులందరని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి ఒక రాజకీయపార్టీతో కలిసి పనిచేయాలనే ఆలోచనలో ఉన్నామని తెలంగాణ ఉద్యమ నాయకుడు డి.శంకర్ తెలిపారు.

అమెరికా రాయబార కార్యాలయమే లక్ష్యంగా

కాబూల్‌లో పేలిన కారుబాంబు

ఐదుగురు మృతి, పలువురుకి తీవ్ర గాయాలు

తాలిబాన్ల పనేనన్న అఫ్ఘాన్ రక్షణ శాఖాధికారులు

కాబూల్, ఆగస్టు 29 : అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని అమెరికా రాయబార కార్యాలయం లక్ష్యంగా కారు బాంబు పేలినట్లు కాబూల్ హోంశాఖ అధికార ప్రతినిధి నజీబ్ డానిష్ మీడియాకు వివరించారు. మంగళవారం అమెరికా దౌత్య కార్యాలయంకు కేవలం 500 మీటర్ల సమీపంలో జరిగిన ఈ ఘటనలో కనీసం ఐదుగురు చనిపోగా అనేక మంది తీవ్రగాయాల పాలయ్యారని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కాబూల్ పోలీస్ చీఫ్ కమిషనర్ బాసిర్ ముజాహిద్ ఈ విషయమై మాట్లాడుతూ, దౌత్య కార్యాలయం సమీపంలో దాడి జరిగినా ఉగ్రవాదులు అక్కడే ఉన్నకాబూల్ బ్యాంకును దోచుకునేందుకు చేసిన యత్నాలలో భాగమే ఈ కారుబాంబు పేలుడుగా అభిప్రాయ పడ్డారు. అయితే అత్యంత బిజిగాఉండే ఈ వాణిజ్య ప్రాంతంలో ఉగ్రవాదుల పథకం పారక పోవటంతో జనంలో కల్సి పరారై ఉంటారని చెప్పారు. కాగా ఈ బాంబు పేలుడు విధానాన్ని పరిశీలిస్తే, ఇది తాలిబాన్ ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడేనని స్థానిక మీడియా వెల్లడించింది. కాబూల్ బ్యాంక్ బ్రాంచి ప్రవేశ ద్వారం వద్ద ఉంచిన కారు ఒకటి ఆకస్మాత్‌గా పేలిందని, అందులో ఓ వ్యక్తిని చూసినట్లు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. పేలుడు జరిగిన ప్రదేశంలో అనేక వ్యాపారుల షాపులు బాగా దెబ్బతిన్నాయని చెప్పారు. పేలుడు ధాటికి ఓ వ్యాపార సంస్థ ముందు ఉన్న మోటరు సైకిల్ ఎగిరి ప్రక్కనే ఉన్న ఇళ్లపై పడిందని వారు చెప్పారు. అయితే గతంలో పలు పర్యాయాలు విదేశీ రాయబార కార్యాలయాపైనా తాలిబాన్లు దాడి చేసిన ఘటనలతో తాజా ఘటన సరిపోలుస్తూ, అమెరికా సేనలు ఆఫ్గన్‌లో చేస్తున్న దాడులకు సహకరిస్తున్నందునే ఉగ్రవాదులు ఈ ఆత్మాహుతి



మంగళవారం ఉదయం ఆఫ్గనిస్తాన్ రాజధాని కాబూల్‌లో అమెరికా రాయబార కార్యాలయ సమీపంలో పేలిన కారుబాంబుని పరిశీలిస్తున్న భద్రతాదళ అధికారులు

దాడి జరిపినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడిలో అమెరికా రాయబార కార్యాలయానికి కానీ, అందలి సిబ్బందికి కానీ ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదని స్థానికి పోలీసు అధికారి ఒకరు మీడియాకు చెప్పారు.

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

3 వేల కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించగలదని వెల్లడి


ఆందోళనలో జపాన్, రష్యా, దక్షిణ కొరియాలు

ఐరాస ఆదేశాలు ధిక్కరిస్తోందని మండిపాటు

టోక్యో, ఆగస్టు 29 : అమెరికాతో పాటు ప్రపంచ దేశాలు హెచ్చరిస్తున్నా ఉత్తర కొరియా మాత్రం తను అనుకున్న లక్ష్యం వైపే పయనిస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం మరోమారు ప్రయోగించిన బాలిస్టిక్‌క్షిపణి జపాన్ మీదుగా హుక్కాడో వైపు ప్రయాణించి ఫసిఫిక్ సము ద్రంలో మూడు విభాగాలుగా విడిపోయి పడింది. ప్రస్తుతం ఉపయోగించిన క్షిపణి హ్వాసాంగ్-12తో 3 వేల కిలో మీటర్లలోని లక్ష్యాలను సైతం అందుకోగల మధ్యంతర క్షిపణి గా ఉత్తర కొరియా సైనిక అధికారి ఒకరు చెప్పారు. అవసరమైతే అమెరికా భూభాగంలో ఉన్న గువామ్ ప్రాంతానికి కూడా ఈ క్షిపణిని శరవేగంతో పంపగలమని అంచనా వేస్తున్నట్లు వివరించారు.

ఈ ప్రయోగంపై జపాన్ ప్రధాని షింజో అబే తీవ్రంగా మండి పడ్డారు. ఉత్తర కొరియా ఉద్దేశ పూర్వకంగా తమను రెచ్చగొట్టేందుకు యత్నిస్తోందని, ఆ దేశ చర్యల కారణంగా జపాన్ ప్రజలలో ఆందోళనలు మిన్నంటుతున్నట్లు అబే మంగళవారం మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలును ఉల్లంఘిస్తూ ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాలు చేస్తోందని, దీన్ని ప్రపంచ దేశాలన్నీ ఖండించాలని పిలుపునిచ్చారాయన. ఈ విషయమై చర్చించేందుకు తక్షణం ఐరాస సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఉత్తర కొరియా చేపట్టిన క్షిపణి ప్రయోగం దేశంలోనికి దూసుకు వస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ప్రజలను ఇళ్లలోనే ఉండాలంటూ జపాన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అక్కడి వారిని భయాందోళనలకు గురిచేసింది.

ప్రపంచమంతా ఆందోళన: మరోవైపు రష్యాసైతం కొరియా క్షిపణి ప్రయోగంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉత్తర కొరియా చేస్తున్న వ్యవహారాల



మంగళవారం ఉత్తరకొరియా ప్రయోగించిన క్షిపణి జపాన్ మీదుగా వెళ్తుండడాన్ని పరిశీలిస్తున్న పౌరులు

వల్ల ప్రపంచదేశాలన్నింటిలోనూ ఆందోళన నెలకొంటోందని, ఇదే కొనసాగితే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే ఆస్కారం ఉందని రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి సెర్గెర్యాబ్కో చెప్పారు.

మేమూ సత్తా చూపిస్తాం : తమ దేశ సైనిక శక్తి సంపదని ఉత్తర కొరియా తక్కువ అంచనా వేస్తున్నట్లుందని దక్షిణకొరియా ప్రకటించింది. ఉత్తర కొరియా చేసిన క్షిపణి ప్రయోగ విషయాన్ని తమ నిఘావర్గాలకు ముందుగనే సమాచారం ఉందని దక్షిణ కొరియా అధ్యక్ష భవనం ఓ ప్రకటనలో తెలిపింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిం జాంగ్ ఉన్ తన పద్దతి మార్చుకోకుంటే తమ సత్తా చూపిస్తామని తేల్చి చెప్పింది. ఇప్పటికే తమ దేశాధ్యక్షుడు మూన్ జె ఇన్ ఆదేశాలు జారీ చేసారని, ఎఫ్ 15 కే యుద్ధ విమానాల ద్వారా ఉత్తర కొరియా సరిహద్దుల్లో ఎంపిక చేసిన ఎనిమిది చోట్ల బాంబులు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

అక్రమంగా మందులు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: వైద్యుల అనుమతి లేకుండా వారి సిఫార్సు లేకుండా ఎవరికి పడితే వారికి మందులు అమ్ముతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓ వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి పెద్ద ఎత్తున మందులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి దీనికి సంబంధించిన వివ రాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆసిఫ్‌నగర్‌లోని మురాద్‌నగర్ ప్రాంతంలో గల శ్రీరాంనగర్ కాలనీకి చెందిన మహమ్మద్ సర్ఫ రాజ్ ఖాన్ (52) కొన్నేళ్లుగా అక్రమంగా ఎస్‌ఎస్ మెడికల్స్ పేరిట మెడికల్ షాపును నిర్వహిస్తున్నాడు. మెడికల్ షాప్‌ను నిర్వహించేందుకు ఇత నికి ఎలాంటి అనుమతి లేదు. అయితే తనకున్న కొద్దిపాటి పరిజ్ఞానం ఆధారంగా ఇతను మెడికల్ షాపును నడుపుతూ వైద్యుల సిఫార్సు లేకుండా దగ్గు మందు, ఇతర ఔషధాలను అమ్మసాగాడు. ఇతను అమ్మే మందుల్లో ఎక్కువగా నార్కోటిక్ విభాగం అనుమతి లేకుండా వున్న కొన్ని రకాల ఔషధాలున్నాయి. దీనపై నారక్కోటిక్ అధి కారుల ఫిర్యాదు మేరకు ఆ విభాగం అధికారుల సహకారంతో పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు.

ఈ సందర్భంగా కోడిన్ అనే దగ్గు సిరప్, మానసిక రోగులు వాడే ప్రమాకరమైన అరోజోలం, అనస్తీష్తీయా వైద్యులు వాడే స్పాస్మో మందులను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి ని అరెస్టు చేసి ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

ఉద్యోగం పేరిట వితంతువుపై అఘాయిత్యం - కామాంధుడి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: గల్ఫ్‌లోని సౌదీ అరేబియాలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఓ వితంతువుపై అత్యాచారానికి యత్నించిన కామాంధుడిని నిర్భయ చట్టం కింద చార్మినార్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం జిల్లా గుంతకల్‌కు చెందిన 35 ఏళ్ల వితంతువు కుటుంబ పోషణ కోసం గల్ఫ్ దేశాల్లో ఎక్కడైనా ఉద్యోగం చేయాలని నిర్ణయించుకుని చార్మినార్‌లోని మహమ్మద్ కరీముద్దీన్ (42) అనే దళారిని సంప్రదించింది. ఇందుకు సరేనన్న అతను ఆ మహిళ పాస్‌పోర్టును పదిహేను రోజుల క్రితం తీసుకున్నాడు. అనంతరం ఆమె నుంచి కొంత నగదు తీసుకుని ఉద్యోగ వీసా ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు.

దీని తరువాత ఈ నెల 18వ తేదీన కరీముద్దీన్ ఆ మహిళకు ఫోన్ చేసి హైదరాబాద్‌కు రావాలని వీసా వచ్చిందని నమ్మించాడు. మనసులో చెడు భావన పెట్టుకున్న కరీమ్ అమెకు కలవమని కబురు పంపాడు. అమాయకంగా ఇతని మాటలు నమ్మి ఒంటరిగా చార్మినార్‌కు వచ్చిన ఆ మహిళ కరీముద్దీన్‌ను కలిసింది. అనంతరం కరీముద్దీన్ ఆ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి తన వాంఛను తీర్చాలని కోరాడు. ఇందుకు ఆమె నిరాకరించగా ఆ మహిళను కిడ్నాప్ చేసి ఓ గదిలో బంధించాడు. అతని నుంచి ఎలాగోలా తప్పించుకున్న బాధితురాలు దీనిపై చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు కరీముద్దీన్‌పై నిర్భయ కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పలు ప్రత్యేక రైళ్లు.. కొన్ని రైళ్ల రద్దు

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: వేలంకణి ఉత్సవాల నేపథ్యంలో దక్షిణ మధ్య ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. వెలంకణి నుంచి పాన్‌వెల్ వరకు ఈ రైలు కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించారు.

వెలంకణి - పాన్‌వెల్: వెలంకణి - పాన్‌వెల్ (06095) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 8న శుక్రవారం వెలంకణిలో 21:45 గంటలకు బయలుదేరి రెండవ రోజు ఆదివారం 8:45 గంటలకు పాన్‌వెల్ చేరుకుంటుంది. ఎసీ టు టయర్, స్లీపర్ క్లాస్, సెకండ్ క్లాస్ బోగీలతో నాగపట్నం, తిరువరూర్, మైలదూత్‌రాయ్, విల్లుపురం, వెల్లూరు, కట్‌పాడి, రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, ముద్దనూరు, తాడిపత్రి, గుత్తి, గుంతకల్, ఆ దోని, రాయ్‌చూర్, యాద్గిరి, వాడి, గుల్బర్గా, సోలాపూర్, పూణే మీదుగా బయలుదేరుతుంది.

కన్యాకుమారి - సంత్రగచ్ఛి

ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విజయవాడ మీదుగా కన్యాకుమారినుంచి సంత్రగచ్ఛి వరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారు. 06905 నెంబర్ గల ట్రైన్ ఆగస్టు31న గురువారం కన్యాకుమారిలో 23 గం.లకు బయలుదేరి రెండవ రోజు శనివారం 21:15 గంటలకు సంత్రగచ్ఛి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 06906 నెంబర్‌తో సెప్టెంబర్ 4న సోమవారం సంత్రగచ్ఛిలో 11:15 గంటలకు బయలు దేరి రెండవ రోజు బుధవారం 9:50 గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. ఎసీ టు టయర్, ఎసీ త్రి టయర్, స్లీపర్‌క్లాస్, జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్‌లతో ఖరగ్‌పూర్, హిజ్జి, బాలసోరి, భద్రఖ్, కుట్టక్, భువనేశ్వర్, కుర్ధారోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, ఎలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కట్‌పాడి, జోలార్‌పేటయ్, సీలం, ఎర్రోడ, తిరుపూర్, కొయంబత్తూర్, పల్‌ఘాట్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనూర్, కొల్లం, తిరువనంతపురంసెంట్రల్, నాగర్‌కోయల్‌మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

ఓనం ప్రత్యేక రైళ్లల్లో ఖాళీ బెర్తులు

ఓనం ఉత్సవాల సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసిన పలు ప్రత్యేక రైళ్ళల్లో బెర్తులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. బెర్తుల వివరాలను మంగళవారం విడుదల చేశారు. ప్రధానంగా సెప్టెంబర్ 1న బయలుదేరే సికింద్రాబాద్ - కొచ్చివేలు(07119) ప్రత్యేక రైలు స్లీపర్ క్లాస్‌లో 226, ఎసీ టు టయర్ 34 బెర్తులు, సెప్టెంబర్ 6న తిరుగు ప్రయాణంలో వచ్చే కొచ్చివేలు-సికింద్రాబాద్ (07120) ప్రత్యేక రైలులో స్లీపర్ క్లాస్ 737, ఎసీ టు టయర్ 70బెర్తులు, సెప్టెంబర్1న బయలుదేరే హెచ్‌ఎస్. నాందేడ్-ఎర్నాకులం (07505) ప్రత్యేకరైలులో స్లీపర్ క్లాస్ 285, ఎసీ టు టయర్ 13, ఎసీత్రి టయర్ 16 బెర్తులు, తిరుగు ప్రయాణంలో సెప్టెంబర్ 4న వచ్చే ఎర్నాకులం - హెచ్‌ఎస్.నాందేడ్ (07504) ప్రత్యేక రైలులో స్లీపర్ క్లాస్ 509, ఎసీ టయర్ 29, ఎసీ త్రి టయర్23బెర్తులు ఖాళీఉన్నాయని అధికారులు వెల్లడించారు.

భారీ వర్షాల కారణంగా పలు రైళ్ల రద్దు

భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లు తుండంతో దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేసింది. వరదలతో బ్రిడ్జీలపై నుంచి నీరు పారుతుండడంతో రైళ్లను రద్దుచేసినట్లు అధికారులు వివరిం చారు. ఇందులో ప్రధా నంగా ఈ నెల 30 బయలుదేరాల్సిన చెన్నయ్ సెంట్రల్ - న్యూ జల్పాయ్‌గురి (22611), హెచ్‌ఎస్. నాందేడ్-అమృత్‌సర్ (12421) ఎక్స్‌ప్రెస్, ముంబాయ్ సీఎస్ఎంటీ - హెచ్‌ఎస్.నాందేడ్ (17617) తపోవన్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

మధ్యప్రదేశ్‌లో మిషన్ భగీరథ!

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: మిషన్ భగీరథ కాస్ట్లీ ప్రాజెక్టు కాదు, హ్యాండ్‌సమ్ ప్రాజెక్టు అని మధ్యప్రదేశ్ తాగునీటి శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ అశీష్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. ప్రజారోగ్యం కోసం ఎన్నికోట్ల రూపాయలు ఖర్చు చేసినా తక్కువేనని ఆయన పేర్కొన్నారు. భగీరథ ప్రాజెక్టు పనులను పరిశీలించడానికి మూడు రోజు పర్యటనకు వచ్చిన మధ్యప్రదేశ్ తాగునీటి అధికారుల బృందం తొలిరోజు మంగళవారం ఎర్రమంజిల్ ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో అధికారులను కలిసారు. ఈ సందర్భంగా భగీరథ ప్రాజెక్టు స్వరూపం, లక్ష్యాలను ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వారికి వివరించారు. టెండర్ పద్ధతులతో పాటు అంచనాల తయారీలో అనుసరించాల్సిన విధానాలను తెలిపారు. అనంతరం మధ్యప్రదేశ్ తాగునీటి శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ అశీష్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించాలన్న సంకల్పం చాలా గొప్పదన్నారు. అందుకే దేశం మొత్తం మిషన్ భగీరథ ప్రాజెక్టును ఆసక్తిగా గమనిస్తుందన్నారు. భగీరథ ప్రాజెక్టు పనుల నభూతో అన్నరీతిలో సాగుతున్నాయన్నారు. భగీరథ పనులను చూసి రావాలని కేంద్ర ప్రభుత్వమే తమకు సూచించిందన్నారు. బుధవారం, గురువారం పనులను స్వయంగా పరిశీలించనున్నట్లు, త్వరలోనే తమ రాష్ట్రంలోనూ భగీరథ లాంటి ప్రాజెక్టును ప్రారంభించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఇక్కడ అనుభవనాలను అందుకోసం ఉపయోగించుకుంటామన్నారు. జనరల్ మేనేజర్ పికె రఘువన్షి మాట్లాడుతూ మిషన్ భగీరథ మొత్తం దేశానికే మోడల్ ప్రాజెక్టు అన్నారు. ధృడమైన రాజకీయ సంకల్పంతోనే మిషన్ భగీరథ పనులు ఈ స్థాయిలో జరుగుతున్నారు. ముఖ్యమంత్రే స్వయంగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించడం అరుదైన విషయం అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లే ప్రాజెక్టు డిజైన్, టెండర్ల విధి విధానాలను ఖరారుచేయడం తమను ఆకర్శించిందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు 80శాతం పూర్తయినట్లు ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి ప్రతి గ్రామానికి రక్షిత నీటిని అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతోటే అటవీ, రైల్వే, నేషనల్ హైవేల అనుమతులు త్వరగా వచ్చాయన్నారు. ఫలితంగానే ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. ఇటీవల మిషన్ భగీరథపై సిఎం సమావేశం నిర్వహించారన్నారు. సిఎం సలహాల ప్రకారం పనిచేసి వచ్చే జూన్ నాటికి ఇంట్రా పనులు కూడా పూర్తిచేస్తామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు భగీరథ ప్రాజెక్టుపై ఆసక్తి చూపడం పనుల్లోని పారదర్శకతే కారణమన్నారు. కెసిఆర్ మార్గ నిర్ధేశనం, అధికారులు, వర్క్ ఏజెన్సీల అంకితభావంతోటే ఈ ప్రాజెక్టు గురించి అందుకు మాట్లాడుతుందన్నారు. త్వరలోనే హర్యానా నుంచి ఒక బృందం భగీరథ పనులను పరిశీలించడానికి వస్తుందన్నారు. బుధవారం మెదక్-సింగూర్, గురువారం మహబూబ్‌నగర్ సెగ్మెంట్‌లలో జరుగుతున్న పనులను మధ్యప్రదేశ్ బృందం పనిశీలించనుంది. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్లు విజయపాల్‌రెడ్డి, విజయప్రకాష్, ఓఎస్‌డి సత్యపాల్‌రెడ్డి, కన్సల్టెంట్‌లు నర్సింగరావు, బాబురావు, ఈఈ విజయకుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

- ❖ మూడు రోజుల పర్యటనకు వచ్చిన ఇంజినీర్ల బృందం
- ❖ మిషన్ భగీరథ కాస్ట్లీ ప్రాజెక్టు కాదు, హ్యాండ్‌సమ్ ప్రాజెక్టు
- ❖ సురక్షితమైన తాగునీటికోసం ఎన్ని కోట్లు ఖర్చు చేసినా తక్కువే
- ❖ మధ్యప్రదేశ్ తాగునీటి శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ అశీష్ కుమార్ శ్రీవాత్సవ
- ❖ మిషన్ భగీరథపై దేశ మొత్తం ఆసక్తి చూపుతోంది: ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి



మంగళవారం హైదరాబాద్‌లో మధ్యప్రదేశ్ ఇంజినీర్ల బృందంతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి

కొత్త కలెక్టరేట్ల నిర్మాణ జాప్యం - అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో నూతన కలెక్టరేట్లు సహా నిర్మాణం జరగాల్సిన పలు గెస్ట్‌హౌస్‌లు, ఎమ్మెల్యేల వసతి గృహాలు తదితర నిర్మాణ పనులు ప్రారంభం కాక పోవటం కనీసం భూసేకరణ కూడా జరగక పోవటంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ 26 జిల్లాల కలెక్టరేట్‌ల ఏర్పాటుకు కాంట్రాక్టు అగ్రిమెంటు కూడా పూర్తయి భూసేకరణ జరిగినా నిర్మాణాలు ప్రారంభం కాకపోవటమేంటని అధికారులను నిలదీసారు. భూసేకరణ జరిగినా నిర్మాణాలకు అనువుగా లేని ప్రాంతాలపై ఇంకా భూసేకరణ జరగాల్సిన వాటిపై తీసుకున్న చర్యలు వివరించాలిన అధికారుల సంజాయిషీ కోరారు 16 జిల్లాల్లో రూ.36.20 కోట్ల వ్యయంతో ఐబి బంగళాల నిర్మాణం రూ.119 కోట్ల వ్యయంతో ఎమ్మెల్యేల కార్యాలయ-నివాస గృహాల నిర్మాణం నిధులున్నా జరుగుతున్న జాప్యంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక జాతీయ రహదారుల అభివృద్ధికి (ఎన్‌హెచ్‌డిపి) కేంద్ర గ్రాంటు కింద 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.2398.31 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం లభించగా.. ఎన్‌హెచ్-63ని ఎన్‌హెచ్‌ఏఐకి బదలాయించి ఆధునీకరరిస్తామన్నారు. ఆరంగడ్ నుంచి శంషాబాద్ వరకు 6 లైన్ల రోడ్ల అభివృద్ధికి రూ.290 కోట్ల ప్రతిపాదనలకు, హైదరాబాద్-నరసాపూర్-మెదక్ 765-డి ఎన్‌హెచ్‌ను 2/4లైన్ల అభివృద్ధికి రూ.400 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం వచ్చిందని అయితే ఈ పనులకు డిపిఆర్‌ల తయారీ ఆలస్యం తో విలువైన కాలాన్ని కోల్పోతున్నామని మంత్రి అధికారులపై మండిపడ్డారు. కేంద్రీయ రహదారి నిధి (సిఆర్‌ఎఫ్)లో రాష్ట్రానికి మంజూరైన 1020 కోట్ల పనులు,తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి' పథకంలో వచ్చిన రూ.1290 కోట్ల పనులపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గతేడాది ఎన్‌హెచ్ అభివృద్ధి సంస్థకు బదిలీ చేసిన 5 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి రూ.8 వేల కోట్లకు కేంద్రం అనుమతులిచ్చినా ఇంకా పనులు సాగక పోవటంపై మంత్రి మండిపడ్డారు. ఈ విషయంపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఫోన్‌లో మాట్లాడుతూ రోడ్ల నిర్మణాలు పూర్తయ్యేలా కలెక్టర్ల త్వరితగతిన భూసేకరణ చేసి సహకరించాలని సూచించారు. ఎక్కడైనా రోడ్ల ఎలైన్మెంట్లకు సవరణలు చేయాల్సి వస్తే ఆయా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులని సమావేశ పరచి ఇబ్బందులను అధిగమించాలని మంత్రి తుమ్మల సూచించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి, అరుణలు అడ్డు తగులుతున్నారు!: టిఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి, డికే.అరుణ అడ్డుతగులుతున్నారనీ..అధికారం కోల్పోగానే వారికి పాలమూరు జిల్లా ప్రజల మీద ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చిందని టిఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. జైపాల్‌రెడ్డి 1969లో సమైక్యవాదినన్నాడని.. మొన్నటి తెలంగాణ ఉద్యమంలోజాతీయ వాదినన్నాడని..తెలంగాణ గురించి మాట్లాడామంటే తాను దేశానికి మంత్రిని అన్నాడని ఆయన గుర్తు చేశారు. కేంద్రమంత్రిగా పాలమూరు పట్టణానికి 14 రోజులకోసారి మంచినీరు తాగించిన గొప్ప ఘనత జైపాల్‌రెడ్డిదేనని ఆయన విమర్శించారు. ఎక్కడ విజయావకాశాలు ఉంటే ఆనియోజకవర్గానికి మారిన చరిత్ర జైపాల్‌దని..రాయలసీమకు అక్రమంగా నీళ్లు తరలించుకుపోతుంటే జైపాల్, అరుణలు అధికారంలో ఉండగా ఎందుకు మాట్లాడలేకపోయారని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో నలుదిక్కులా సాగునీటి ప్రాజెక్టుల పనులు జోరుగా సాగుతుండటమే కాంగ్రెస్ నేతలకు కడుపు మంట అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కాంట్రాక్టర్లకు ఉపయోగపడే ప్రాజెక్టులే వేగంగా జరిగేవని..ఇపుడు ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులు వేగంగా మారుతున్నాయన్నారు. పొరుగు రాష్ట్రం నీటి అక్రమాలపై ఇపుడు కూడా కాంగ్రెస్ నేతలు నోరుమెదపరేమిటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు కమిషన్ల ప్రభుత్వాలుగా పనిచేశాయని ఆయన విమర్శించారు. ల్యాండ్ మాఫియాలను ప్రోత్సహించేందుకు భూసర్వేలంటూ కాంగ్రెస్ నేతలు అన్యాయమైన ఆరోపణలు చేస్తున్నారనీ, గతంలో జరిగిన భూదందాలు బంద్ చేయడానికే భూరికార్డుల ప్రక్షాళన అని శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌నేతల పాపాలను తాము కడుగుతున్నామనీ.. ప్రజలు కూడా మావెంటే ఉన్నారన్నారు. టిఆర్ఎస్, బిజెపి సంబంధాలపై జైపాల్‌రెడ్డి వ్యాఖ్యలు దురార్గమని..అమిత్ షా అబద్దాలు చెబితే..కేసిఆర్ కడిగి పారేసింది ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. పేదల్లు బాగుపడటం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని..ఇకనైనా కాంగ్రెస్ నేతలు తమ ప్రవర్తనను మార్చుకోవాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

గడువుకు ముందే ఎంఆర్ వ్యాక్సినేషన్

హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధుల బారి నుంచి పిల్లలను కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్య క్రమం నిర్ణీత గడువుకు ముందే లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఈనెల 17న ప్రారంభించి నాలుగు వారాల పాటు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని, బడి బయట ఉన్న వీధి బాలలకు కలిపి 9 నుంచి 15 ఏళ్ల వయసు ఉన్న పిల్లలకు మొత్తం 90 లక్షల మందికి వేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రెండు వారాలకే సిబ్బంది దాదాపు 50 లక్షల మంది చిన్నారులకు టీకాలు వేయడం ద్వారా ఇప్పటికే సగం లక్ష్యాన్ని సాధించినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఎంఆర్ వ్యాక్సిన్ వేసిన జిల్లాల విషయానికి వస్తే ఇప్పటి వరకూ కామారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో 2,46,550 మంది పిల్లలకు టీకాలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, ఇప్పటి వరకు 77.54 శాతం టీకాల కార్యక్రమం ఈ జిల్లాలో పూర్తయింది. కామారెడ్డి జిల్లాతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 73.89, జనగామలో 72.93, భద్రాద్రి కొత్తగూడెంలో 71.19, నాగర్‌కర్నూలు 69.89, జయశంకర్ భూపాలపల్లి 68.63, మహబూబాబాద్ 66.04, వరంగల్ అర్బన్ 65.74, పెద్దపలి65.39, వరంగల్ రూరల 63.10, నల్లగొండ 61.75, జగిత్యాల 61.44, మంచిర్యాల 61.30, సంగారెడ్డి 60.56, మెదక 59.85, కుమ్రం భీం జిల్లాలలో 59.00 తరువాతి స్థానాలలో ఉన్నాయి.

ప్రై'వేటు'పై హెల్త్ వర్సిటీల పోటు

- ❑ కఠిన నిబంధనలు, సీటు రద్దు చేసుకుంటే తెలంగాణలో రూ.3లక్షలు, ఏపిలో రూ.లక్ష చెల్లింపు
- ❑ ఇతర వర్సిటీల్లోనూ జాయిన్ అయితే 3ఏళ్ల వరకు వైద్యవిద్యకు అనర్హత
- ❑ భారత వైద్యమండలికి వారి జాబితా

హైదరాబాద్ ఆగస్టు 29, ప్రభాతవార్త: ఎంబిబిఎస్ ప్రవేశాల్లో ఏ కేటగిరి సీట్లను కూడా మేనేజ్‌మెంట్ కోటాలోకి మార్చుకోవాలనుకునే ప్రైవేటు కళాశాలల ప్రయత్నాలపై వర్సిటీలు పోటు వేశాయి. వీటిని నిరోధించి అర్హులైన వారికి అవి దక్కేలా కఠిన నిబంధనలు విధించాయి. ఏ కేటగిరిలో సీట్ల భర్తీకి జరుగుతున్న కౌన్సిలింగ్‌లో మొదటి రెండు విడతలు ముగిసే సరికి సీట్లు పొందిన వారి జాబితాలను పరిశీలిస్తే ఈ కుట్ర జరుగుతున్నట్లు కొందరు అభ్యర్థుల తల్లిదండ్రులు గుర్తించి వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే వాటిని పరిశీలించడమే కాకుండా మూడో విడత కౌన్సిలింగ్‌కు ఆప్షన్స్ ఇచ్చుకున్న వారిని క్షున్నంగా పరిశీలించారు. దీంతో ప్రైవేటు వారు చేస్తున్న ఈ తతంగంపై వర్సిటీ అధికారులకు అనుమానాలు బలపడ్డాయి. ప్రైవేటు వారికి ఇలా చేయాల్సిన అవసరం ఏంటన్నదానిని పరిశీలిస్తే.. ఏ కేటగిరిలో సీటు వస్తే కేవలం ఏడాదికి రూ.60వేలు మాత్రమే ట్యూషన్ ఫీజు వస్తుంది. ఇదే సీటును మేనేజ్‌మెంట్ కోటాలోకి మార్చుకోగలిగితే ఒక్కో సీటును కనీసం రూ.కోటికి అమ్ముకోవచ్చు. అందుకే ఏపి, తెలంగాణలో నీట్‌లో మంచి ర్యాంకులు సాధించిన కొందరు విద్యార్థులను తమ వైపుకు తిప్పుకుని వారి ద్వారా ఏ కేటగిరి సీట్లను కొన్నింటినైనా మేనేజ్‌మెంట్‌కు మార్చుకోవాలన్న ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం. తెలంగాణ, ఏపిలు రెండు రాష్ట్రాలుగా విడిపోయి ఎవరి అడ్మిషన్లు వారు చేసుకుంటుండడంతో ప్రైవేటు వారికి కొత్తగా ఈ సువర్ణావకాశం లభించింది. తెలంగాణ వారికి ఏపిలో, ఆంధ్రప్రదేశ్ వారికి తెలంగాణలో అన్‌రిజర్వ్‌డ్ కోటా (15శాతం) కింద అడ్మిషన్లు పొందవచ్చు. మంచి ర్యాంకు వచ్చిన వారిలో కొందరితో అక్కడా ఇక్కడా ఆప్షన్స్ పెట్టించి రెండు చోట్ల ఎంబిబిఎస్‌లో జాయిన్ చేయిస్తున్నారు. వీరంతా మంచి ర్యాంకర్లు కావడంతో ఎన్ని విడతల కౌన్సిలింగ్‌ల్లో అయినా స్లైడింగ్‌లతో సీటు లభిస్తూనే ఉంటుంది. ఇలా ఆఖరు విడత వరకు అక్కడా, ఇక్కడా తమ అడ్మిషన్లను కొనసాగిస్తారు. ఇక చివరి విడత(తుది విడత)లో వారి చే ఒప్పందం కుదుర్చుకున్న కళాశాలను వదిలేసి మరో దానిలో అడ్మిషన్‌ను కొనసాగిస్తారు. నిబంధనల ప్రకారం చివరి వరకు భర్తీ కాని సీట్లు ఏకేటగిరికి చెందిన వైనా మేనేజ్‌మెంట్ కోటా(యాజమాన్యం తమ ఇష్టానుసారం భర్తీ చేసుకునే)కు బదిలీ అవుతాయి. ఇలా అటు ఏపిలోనూ, ఇటు తెలంగాణలోనూ కొన్ని ప్రైవేటు కళాశాలల వారు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.



మంగళవారం డేరా బాబా ప్రధాన కార్యాలయంలో పోలీసులు జరిపిన సోదాలలో విముక్తి పొందిన బాలురు

డేరాలో సాగుతున్న పోలీసు సోదాలు

- ● నిర్బంధించిన 18 మంది బాలికలకు విముక్తి
- ● మరో 34 మంది బాలురకూ స్వేచ్ఛ-అనాథాశ్రమానికి తరలింపు
- ● ఆశ్రమం నుంచి 6500 అనుచరులని ఇళ్లకి పంపేసినట్లు వెల్లడి

రోహతక్, ఆగస్టు 29: సాధ్వీలపై అత్యాచారం, లైంగిక వేధింపుల కేసుల డేరా సచ్చా సౌదా ఛీఫ్ బాబా గుర్మిత్ రాం రహీం సింగ్‌కు ఇరవై ఏళ్ల జైలు శిక్ష పడటంతో ఆశ్రమంలోని వారిని బైటకు పంపేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం సిర్సా డిప్యూటీ కమిషనర్ ప్రభ్ జ్యోతి సింగ్ నేతృత్వంలో ఆశ్రమ ప్రధాన కేంద్రానికి తనిఖీ నిమిత్తం వెళ్లిన పోలీసులకు ఓ గదిలో 18 మంది వరకు బాలికలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు గది తాళాలను పగుల గొట్టి వారిని బైటకు తీసుకువచ్చి, ప్రత్యేక వాహనంలో వీరందరినీ వైద్య పరిక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డిసి జ్యోతి సింగ్ మాట్లాడుతూ, ఆశ్రమంలో బాలికలతో పాటు 34 మంది వరకు బాలురు కూన్నారని, వీరు ఎక్కడి నుంచి వచ్చారన్న విషయమై ఆరాలు తీస్తున్నామని చెప్పారు. వీరిలో కొందరు అనాథలు ఉన్నట్లు తెలిసిందని వీరిని స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చేర్పించే ఏర్పాటు చేసామని చెప్పారు. పలువురు తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు అంగీకరించడంతో వారిని పంపామని చెప్పారు. డేరా నిర్వాహకులు తనిఖీలపై తొలుత అభ్యంతర పెట్టినా తదుపరి సహకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు డేరా ఆశ్రమం నుంచి 6500 మందికి పైగా అనుచరులను బైటకు తీసుకువచ్చి, వారి వారి ప్రాంతాలకు పంపేసినట్లు చెప్పారాయన. అలాగే పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీల నుంచి వచ్చి డేరా ఆశ్రమంలో ఉద్యోగులుగా ఉన్నవారి విషయమై ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత తరుణంలో తమని ఇక్కడి నుంచి పంపిస్తే, ఉపాధి కరువవుతుందన్న వారి వినతిని ముఖ్యమంత్రికి కూడా తెలిపినట్లు జ్యోతిసింగ్ మీడియాకు చెప్పారు.

సిఎం కెసిఆర్‌కు బిసి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు 29: తెలంగాణలో బీసీ భవనాల నిర్మాణం కోసం ప్రతి జిల్లాలో ఎకరం స్థలం కేటాయించాలని కోరుతూ టిడిపి ఎంపీ దేవేందర్‌గౌడ్ నేతృత్వంలోని బిసి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు లేఖ రాసింది. తన పార్లమెంట్ సభ్యత్వ నిధి నుంచి జిల్లాకు కోటీ రూపాయలు వెచ్చించి బీసీ భవన నిర్మాణం చేపడుతామని దేవేందర్‌గౌడ్ 2015 ఫిబ్రవరి 20న లేఖ రాయగా, దానికి అరు నెలల తర్వాత సిఎం కార్యాలయ అసిస్టెంట్ కార్యదర్శి టి. శేఖర్ సదరు విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శికి పంపిస్తున్నట్లుగా లేఖ ద్వారా సమాచారం అందింది. గత ఏడాది రవీంద్రభారతిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకు ప్రతి జిల్లాకు 5 ఎకరాల స్థలం చొప్పున స్థలం కేటాయింపుతో సహా రూ.4 కోట్ల చొప్పున నిధులు ఇస్తామని ప్రకటించారని కానీ ఇంత వరకు ప్రభుత్వ పరంగా సంబంధిత శాఖల ద్వారాగానీ ఎటువంటి స్పందన లేదని తెలిపింది. ఇప్పటికైనా స్పందించాలని కోరింది.

అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు కార్యక్రమానికి కెసిఆర్ వెళ్లరా?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు 29: సెప్టెంబర్ 5న ఢిల్లీలో జరిగే అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017 అవార్డు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెళ్లరా? అనే ప్రశ్న వస్తోంది. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకుగాను ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అవార్డును ప్రకటించారు. పాలసీ లీడర్‌షిప్ కేటగిరీ కింద కెసిఆర్‌కు ఈ అవార్డు వచ్చింది. ఈ అవార్డు కోసం సిఎం కెసిఆర్ పేరును ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రతిపాదించింది. భారత ఆహార వ్యవసాయ మండలి ఈ అవార్డును ఆయనకు అందజేయనుంది. కానీ కెసిఆర్ ఢిల్లీకి వెళ్లకపోవచ్చని తెలుస్తోంది. ప్రభుత్వం తరఫున కాకుండా ప్రైవేటు సంస్థ ఏదైనా అవార్డు ఇస్తానంటే ముందు దానిని సిఎంఓ అధికారులు పరిశీలించాలి. తర్వాత సిఎంకు తెలియజేయాలి. అలా చేయకుండా వెంటనే ఒకే చెప్పారని, కానీ పునరాలోచన చేస్తున్నారని తెలుస్తోంది.

విస్తారంగా వర్షాలు - ప్రాజెక్టుల్లోకి నీళ్లు

మరో రెండు మూడు రోజులు వర్షాలే

హైదరాబాద్ ఆగస్టు 29, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మంగళవారం చాలా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసాయి. గోదావరి, కృష్ణా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుల్లోకి స్వల్పంగా నీరు వచ్చి చేరుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయి. కోస్తా మీదుగా తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో మరో రెండు రోజులు తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఉత్తర కోస్తాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాయలసీమలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఏపి, తెలంగాణల్లోని ప్రధాన జలాశయాల్లో నీటి మట్టాలను పరిశీలిస్తే..శ్రీరాంసాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ 90.31టిఎంసీలు కాగా ప్రస్తుతం 29.27టిఎంసీలు ఉంది. ఇన్‌ఫ్లో 11573క్యూసెక్కులు ఉంది. సింగూరు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29.91టిఎంసీలు కాగా 21.11టిఎంసీలు, జూరాల 9.66టిఎంసీలకు 6.19, శ్రీశైలం 215.80కు 22.31, నాగార్జునసాగర్ 312.045కు 115.31టిఎంసీలు ఉంది. అలాగే నిజాంసాగర్ 17.80టిఎంసీలకు 2.57టిఎంసీలు, ఎల్లంపల్లి 20.18కి 14.54, కడెం 7.60కు 7.20టిఎంసీలు ఉంది. ఎగువ రాష్ట్రాల్లోని వాటిలో అల్మట్టి 129.72టిఎంసీలకు 124.56టిఎంసీలు, నారాయణపూర్ 37.64టిఎంసీలకు 33.73టిఎంసీలు, తుంగభద్ర 100.86కు 61.74టిఎంసీలు ఉంది. కృష్ణా ఎగువన ప్రవాహాలు స్వల్పంగా పెరిగాయి. అల్మట్టిలోకి 20,803క్యూసెక్కులు, నారాయణపూర్‌లోకి 11076క్యూసెక్కులు. ఉజ్జయినిలోకి 42,874క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది.

ప్రయాణికుల ముంగిట వజ్ర బస్సులు: ఆర్టీసీ ఎండి రమణారావు

హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రయాణీకుల ముంగిట్లోకి సర్వీస్ 'ప్రాతిపదికన కాలనీల లోపలికి సులువుగా వెళ్లేందుకు పరిమితమైన సీట్లు, వేగవంతమైన ప్రయాణం కొరకు మొదటి దశలో వజ్ర ఎసి బస్సులను హైదరాబాద్‌లోని వివిధ కాలనీల నుండి వరంగల్, నిజామాబాద్ పట్టణాల్లోని కాలనీలకు మొదటి దశలో ప్రవేశపెట్టామిని ఇప్పుడు..రెండోదశలో హైదరాబాద్ నుండి కరీంనగర్, గోదావరిఖని పట్టణాల్లోని కాలనీలకు ఈబస్సులను త్వరలో ప్రవేపెట్టనున్నట్లు టిఎస్ఆర్టీసీ ఎండి. జీవి. రమణారావు మంగళవారం ప్రకటించారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని మూడు ప్రధాన ప్రదేశాల నుండి వజ్ర బస్సులు నడుపుతున్నామన్నారు. దిల్‌కుష్‌నగర్ నుండి కరీంనగర్, కేపిహెచ్‌బి నుంచి కరీంనగర్‌కు మియాపూర్ నుంచి గోదావరిఖనికి నడుపుతున్నామన్నారు. ఈబస్సులు కరీంనగర్, గోదావరిఖనిల్లో ఈ ప్రదేశాలో నుంచి హైదరాబాద్‌కు నడుపబడునన్నారు.

మరో 1500 కొత్త బస్సులు!: తెలంగాణ ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులకు బదులు మరో 1500 కొత్త బస్సుల కొనుగోలుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అందజేసేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారుల నివేదిక తయారు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 డిపోల్లో 480 కోట్ల రూపాయల నష్టాలు వస్తున్నాయనీ, సిఎం కేసిఆర్ 2 వేల కోట్లను అందించడంతో సంస్థ పరిస్థితి మెరుగైందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 27 డిపోలు లాభాల్లో ఉండగా 56 డిపోలు గరిష్టంగా నష్టాలను తగ్గించాయని త్వరలో ఇవి లాభాల్లో వస్తాయని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్, రంగారెడ్డి రీజియన్‌లు లాభాల్లో ఉండగా, మహబూబ్‌నగర్, మెదక్ రీజియన్లు భారీ నష్టాల్లో ఉన్నాయనీ వీటిని తగ్గించాలని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలోఏసదరు అధికారులను ఆదేశంచారు. ఇందులో సంస్థ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, రవాణా శాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ సునీల్‌శర్మ, ఎండి రమణారావు, ఈడిలు రవిందర్, వేణు, స్వర్ణా శంకరన్‌లు కూడా పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడా అవార్డుల ప్రదానం

క్రీడాకారులకు పురస్కారాలు అందించిన రాష్ట్రపతి







రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి అవార్డులు అందుకుంటున్న హర్మన్ ప్రీత్, నీతా అంబానీ

న్యూఢిల్లీ: భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సత్తాచాటిన క్రీడాకారులకు ఇచ్చే ప్రతిష్ఠాత్మక అర్జున, ఖేల్‌రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. క్రీడాకారులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పురస్కారాలను ప్రదానం చేశారు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో అత్యున్నత క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న అవార్డుని హాకీ జట్టు మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్, పారా అథ్లెట్ దేవేంద్ర జజారియా అందుకున్నారు. అనంతరం ద్రోణాచార్య అవార్డును హీరానంద్ (కబడ్డీ), జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ (బ్యాడ్మింటన్), భూషన్ మొహంతి (బాక్సింగ్), రాఫెల్ (హాకీ), సంజయ్ చక్రవర్తి (షూటింగ్), రోషన్ లాల్ (రెజ్లింగ్) అందుకోగా అథ్లెట్ ఆర్.గాంధీకి మరణానంతరం ఈ అవార్డుని ప్రకటించడంతో అతని కుటుంబ సభ్యులకి అందజేశారు. అర్జున అవార్డులను తెలుగుక్రీడాకారులు సురేఖ (ఆర్చరీ), సాకేత్ మైనేని (టెన్నిస్)తో పాటు ఖుష్బీర్ కౌర్ (అథ్లెట్), ఆరోకియా రాజీవ్ (అథ్లెట్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్ బాల్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), హర్మన్ ప్రీత్ కౌర్ (క్రికెటర్), బెంబెం దేవి (ఫుట్‌బాల్), చక్రా సియా (గోల్ఫ్), ఎస్‌వి సునీల్ (హాకీ), జస్వీర్ సింగ్ (కబడ్డీ), ప్రకాశ్ (షూటింగ్), అమ్లరాజ్ (టేబుల్ టెన్నిస్), సత్యవర్త్ (రెజ్లింగ్), మరియప్పన్ (పారా అథ్లెట్), వరుణ్ సింగ్ భాటి (పారా అథ్లెట్) అందుకున్నారు. చివర్లో ధ్యాన్‌చంద్ అవార్డుని భూపేందర్ సింగ్ (అథ్లెట్), సయ్యద్ షాహిద్ హకీం (ఫుట్‌బాల్), సుమరియా టేకే (హాకీ) అందుకున్నారు. ఇంగ్లాండ్‌లో కౌంటీ మ్యాచ్‌లు ఆడుతుండటంతో అర్జున అవార్డును అందుకునేందుకు ఛతేశ్వర్ పుజారా ఈ కార్యక్రమానికి రాలేకపోయాడు. రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహ అవార్డును రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ గెలుచుకుంది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా నీతా అంబానీ ఈ అవార్డుని అందుకున్నారు.

సింధు, సైనాలకు అపూర్వ స్వాగతం

సింధు స్వర్ణం సాధిస్తుందని అందరం ఎదురు చూశాం : గోపీచంద్ -భవిష్యత్తులో స్వర్ణం సాధిస్తా : సింధు

హైదరాబాద్: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రజత, కాంస్య పతకాలు సాధించిన సింధు, సైనా నెహ్వాల్ కోచ్ గోపిచందల్‌లు మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో వారికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గోపిచంద్ అకాడెమీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సింధు, గోపిచంద్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ సుదీర్ఘంగా సాగిన ఫైనల్లో సింధు స్వర్ణం సాధిస్తుందని అందరం ఎదురుచూశామని అన్నారు. సింధు స్వర్ణం సాధించకపోయినా తన అద్భుతమైన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకుందని, ఆమె ఆడిన అత్యుత్తమ మ్యాచుల్లో ఇదొకటని గోపిచంద్ పేర్కొన్నారు. సింధు భవిష్యత్తులో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తప్పకుండా స్వర్ణం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో శ్రీకాంత్ పతకానికి సమీపంగా వచ్చాడని తెలిపారు. అందరూ బాగా ఆడారని, ప్రస్తుతం సైనా, సింధు, శ్రీకాంత్, కశ్యప్, సాయి ప్రణీత్ అందరూ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నారని వెల్లడించారు. 2011 నుంచి వరుసగా పతకాలు సాధిస్తూనే ఉన్నామని ఇప్పుడు ఒకే టోర్న





మెంట్‌లో 2పతకాలు సాధించామని అన్నారు. క్రీడలకు ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని గోపీచంద్ తెలిపారు. సింధు మాట్లాడుతూ ఫైనల్స్‌లో స్వర్ణం చేజారడంతో కొంచెం నిరాశ చెందానని చెప్పింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటివరకు మూడు పతకాలు గెలిచానని వెల్లడించారు. తల్లిదండ్రులు, కోచ్ ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. జపాన్ క్రీడాకారణి ఒకుహరతో జరిగిన ఫైనల్ పోరు చాలా కఠినంగా సాగిందని సింధు పేర్కొంది. ఇక, ఫైనల్స్ మ్యాచ్ బాగా సాగిందని చెప్పుకొచ్చింది. హోరాహోరీగా జరిగిన పోరులో తృటిలో స్వర్ణాన్ని కోల్పోయా, అయినా నా ప్రదర్శన పట్ల చాలా సంతృప్తిగా ఉన్నా. ప్రేక్షకుల నుంచి లభించిన మద్దతు మరువలేనిది. ఏదో ఒక రోజు నేను ఫైనల్ మ్యాచ్ గెలిచి స్వర్ణ పతకం సాదిస్తానని తెలిపింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మహిళా క్రీడాకారులకు మంచి సహకారం లభిస్తోంది. ఇకపై వచ్చే టోర్నీలన్నీ నాకు చాలా ముఖ్యం. వాటిలోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయతి స్తా. ప్రపంచ నంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించడమే లక్ష్యం అని సింధు తెలిపింది. ప్రస్తుతం ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ ్లలో సింధు నాలుగో ర్యాంకులో కొనసాగుతోంది.

చెత్త షెడ్యూల్ వల్లే సైనా ఓటమి : విమల్ కుమార్

గ్లాస్గో వేదికగా జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీలో మ్యాచ్ షెడ్యూల్ సరిగా ఉంటే భారత అభిమానులు కోరుకున్నట్లు సైనా, సింధు ఫైనల్లో తలపడే అవకాశం ఉండేది. క్వార్టర్ ఫైనల్ ముగిసిన గంటల వ్యవధిలోనే సెమీస్ బరిలోకి దిగడం సైనా ఆటతీరుపై తీవ్ర ప్రభావం చూపిందని ఆమె కోచ్ విమల్ కుమార్ అన్నారు. అర్ధ రాత్రి జరిగిన క్వార్టర్ ఫైనల్ తర్వాత సెమీస్‌కు సమాయత్తమయ్యేందుకు సైనాకు తగిన సమయం దొరకలేదని పేర్కొన్నాడు. సెమీస్‌లో సైనా ఓటమికి చెత్త షెడ్యూలే కారణమని ఆయన ఆరోపించాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, ఒలింపిక్ లాంటి పెద్ద ఈవెంట్లలో అయినా కచ్చితమైన షెడ్యూల్ ఉండాలని కోరాడు. సైనాకు ఇలా జరగడం దురదృష్టకరం. అర్ధరాత్రి వరకు క్వార్టర్ ఫైనల్ ఆడిన సైనా, ఉదయాన్నే సెమీస్‌లో తలపడాల్సి వచ్చింది. నేనైతే మొత్తం షెడ్యూలింగ్‌లోనే లోపం ఉందని భావిస్తున్నానని పేర్కొన్నాడు. టివి ప్రసారాలు, షెడ్యూల్‌న ప్రభావితం చేయకూడదని ఆయన స్పష్టం చేశాడు. దీనికి పూర్తి బాధ్యత టెక్నికల్ అధికారులదే. రెండు మ్యాచ్‌ల మధ్య ఆటగాళ్లకు తగిన సమయం ఉండేలా చూడాల్సింది వారే. చెన్‌లాంగ్, శ్రీకాంత్ కూడా అర్ధరాత్రి మ్యాచ్‌లు ఆడి మళ్లీ ఉదయాన్నే బరిలోకి దిగాల్సి వచ్చిందని విమల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. సైనాపై విజయం సాధించిన జపాన్ ప్లేయర్ ఒకుహరపై విమల్ ప్రశంసల వర్షం కురిపించాడు.

ఒకుహరపై సైనాకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. తొలి గేమ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ముఖ్యంగా నెమ్మది పరిస్థితుల్లో ఆమె రాణించిన తీరు అద్భుతం. ప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగిన తనదైన శైలిలో మట్టికరిపిస్తుందని విమల్ పేర్కొన్నాడు.

పివి సింధుకు గవర్నర్ అభినందనలు

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రజతం సాధించిన పివి సింధుకు గవర్నర్ నరసింహన్ అభినందనలు తెలియజేశారు.

సింధు భవిష్యత్తులోనూ అనేక పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. గవర్నర్‌తో పాటు సింధుకు పలువురు అభినందనలు చెప్పారు.



తప్పనాది కాదు

అధ్యక్ష పదవికి రాజీనామా చెయ్యను : టి. సుమతిపాల



కొలంబో: శ్రీలంక క్రికెట్ జట్టు చెత్త ప్రదర్శనకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ దేశ క్రికెట్ బోర్డు (ఎస్‌ఎల్‌సి)అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలంటూ మాజీ దిగ్గజ క్రికెటర్ అర్జున్‌రణతుంగ చేసిన డిమాండ్‌ను తిల గా సుమతిపాల తోసి పుచ్చారు. జట్టు వైఫల్యానికి క్రికెట్ పరిపాలన విభాగం తప్పిదం లేదనే విషయాన్ని తెలుసుకోవాలని రణతుంగకు సూచించారు. నేను రాజీనామా చేయాల్సిన అవసరంలేదు. జట్టు ఆటక పోతే అది మా సమస్య కాదు. మైదానంలో ఆడేజట్టు సరైన ప్రదర్శన చేయకపోతే క్రికెట్ పరిపాలన విభాగం ఏం చేస్తుంది, మా వైపు నుంచి ఎటువంటి తప్పిదంలేదు అని సుమతిపాల అన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ క్రికెట్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనని సుమతిపాల తేల్చిచెప్పారు. ప్రస్తుతం శ్రీలంక పెట్రోలియం మంత్రిగా ఉన్న అర్జున రణతుంగ తమ దేశక్రికెట్‌ను తిరిగి గాడిలోపెట్టాలంటూ దేశాధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన, ప్రధాని రణిల్ విక్రమసింఘేకు లేఖలు రాసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత శ్రీలంక క్రికెట్‌బోర్డును రద్దుచేసి తాత్కాలికంగా కమిటీ ఏర్పాటు చేయాలని వారికి రణతుంగ ఆ లేఖలో విన్నవించారు. ఈనేపథ్యంలో శ్రీలంక క్రికెట్ బోర్డు అవలంభిస్తున్న తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. శ్రీలంక క్రికెట్ పరిపాలనలో అసహ్యకర వాతావరణం నెలకొందంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం శ్రీలంక, టీమిండియాతో ఐదు వన్డేలు, ఒక టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్‌కు ముందు జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో 0-3తో వైట్ వాష్ గురైంది. ఇక, ప్రస్తుతం జరుగుతున్న ఐదువన్డేల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. ఈ సిరీస్‌లో ఇంకా రెండు వన్డేలు మిగిలున్నాయి.

ధ్యాన్‌చంద్‌కి సెహ్వాగ్ నివాళి



న్యూఢిల్లీ: భారత హాకీ దిగ్గజం, మేజర్ ధ్యాన్‌చంద్‌కి టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ నివాళి అర్పించాడు. ఆగస్టు 29న ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్భంగా మంగళవారం సెహ్వాగ్ ట్విట్టర్‌లో ఆల్‌టైం గ్రేట్ హాకీ ప్లేయర్, భారత గొప్ప క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్‌చంద్‌కి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నా ఘనమైన నివాళి అని రాసుకొచ్చాడు. సెహ్వాగ్‌తో పాటు భారత ప్రధాని నరేంద్ర మోడీ, స్పిన్నర్ హర్భజన్ సింగ్ తదితరులు ధ్యాన్‌చంద్‌కు నివాళుర్పించారు. 1905 ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించిన ధ్యాన్‌చంద్ హాకీలో సరికొత్త చరిత్ర సృష్టించాడు. మ్యాచ్‌లో ధ్యాన్‌చంద్ చేసే డ్రిబ్లింగ్ చాతుర్యం, పాసింగ్ విధానానికి అప్పట్లో అభిమానులు మంత్రముగ్ధులయ్యారు. ప్రత్యర్థులకి కొరకరాని కొయ్యగా, హాకీ మాంత్రికుడిగా మారి భారత్‌కు ఎన్నో చిరస్మరణీయమైన విజయాలనుధ్యాన్‌చంద్ అందించారు. 1936లో ధ్యాన్‌చంద్ ఆటకి ఫిదాఅయిపోయిన హిట్లర్ తమ దేశంలో కల్నల్ హోదా ఇస్తామని ఆశ చూపినా మాతృదేశాన్ని వీడి రాలేనని చెప్పి క్రీడాస్ఫూర్తి చాటిన దేశభక్తుడు.

భారత ప్రేక్షకుల్లా మీరూ చేస్తే ఎలా?

శ్రీలంక మాజీ సారథి రణతుంగ వివాదాస్పద వ్యాఖ్యలు

క్యాండీ: శ్రీలంక మాజీసారథి అర్జున రణతుంగ చేసిన వ్యాఖ్యాలు వివాదాస్పదంగా మారాయి. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య ఆదివారం మూడో వన్డే జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. తమ జట్టు ఓటమి అంచుల్లో ఉన్న సమయంలో శ్రీలంక అభిమానులు ఆగ్రహంతో మైదానంలోకి బాటిళ్లు విసరడంతో సుమారు 35నిమిషాల పాటు అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఈ ఘటనపై మాజీ క్రికెటర్, మంత్రి అర్జున రణతుంగ స్పందించారు. క్యాండీలో భారత్- శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులు వాటర్ బాటిల్స్ విసిరి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. లంక అభిమానులు కాస్త ఓర్పుతో ఉండాలి. సంయమనం పాటించాలి. ఇలాంటి ఘటనలను పురావృతం చేయవద్దు. లంక ప్రజలు క్రికెట్‌ను ప్రేమిస్తారు. మేము మ్యాచ్ ఓడిపోయినప్పుడు వారెంతో బాధకు గురవుతారు. క్రికెట్ కోసం ఎన్నో వదులుకున్నాం. వరుస ఓటములతో జట్టులోని ప్రతి ఒక్క ఆటగాడు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానుల్ని ఒకటే కోరుతున్నాను. దయచేసి భారత ప్రేక్షకుల్లా ప్రవర్తించొద్దు. మనకంటూ మంచి చరిత్ర, సంస్కృతి ఉంది. ఇలాంటి ప్రవర్తనను మన చరిత్ర, సంస్కృతి ఒప్పుకోదు అని రణతుంగ అన్నారు. 1996 ప్రపంచకప్ సెమీస్‌లో ఈడెన్‌గార్డెన్‌లో భారత్-లంక జట్లు తలపడ్డాయి. భారత్ వరుస వికెట్లు కోల్పోవడంతో అభిమానులు వాటర్ బాటిల్స్ విసిరి, ప్లకార్డులు తగలపెట్టి గొడవ చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రణతుంగ పైవిధంగా వ్యాఖ్యలు చేశారు.

నాలుగో వన్డేకి శ్రీలంక కెప్టెన్‌గా మలింగ?

కొలంబో: భారత్‌లో సుదీర్ఘ సిరీస్‌లో గెలుపు రుచి ఎరుగని శ్రీలంక జట్టుని గాయాల బెడద ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నిషేధం కారణంగా ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ ఉపుల్ తరంగ ఇప్పటికే రెండు వన్డేలకు దూరం అవగా...తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న చమీర కపుగెదర కూడా వెన్నునొప్పితో గురువారం జగరనున్న నాలుగో వన్డేకి దూరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కపుగెదర ఆడటంపై బుధవారం తుది నిర్ణయం తీసుకుంటామని శ్రీలంక జట్టు మేనేజర్ గురుసిన్హా వెల్లడించారు. ఒక వేళ అతను ఆడలేకపోతే...అతని స్థానంలో సీనియర్ బౌలర్ లసిత్ మలింగ నాలుగో వన్డేకి కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. కపుగెదర వెన్నునొప్పి గురించి జట్టు ఫిజియోతో మంగళవారం నేను మాట్లాడాను. అతను ఇంకా తుది నిర్ణయం వెల్లడించలేదు. జట్టులోని ఆరుమంది మాత్రమే మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌కి హాజరయ్యారు. ఆదివారం నుంచే కపుగెదరకు విశ్రాంతినిచ్చాం. బుధవారం మధ్యాహ్నం ట్రైనింగ్ సెషన్‌లో ఒకసారి అతడి ఫిట్‌నెస్‌ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు అతను జట్టులో ఉన్నట్లేనని జట్టు మేనేజర్ గురుసిన్హా వెల్లడించారు.

శ్రీలంక జట్టులో సెలెక్టర్లు రాజీనామా

కొలంబో: శ్రీలంక క్రికెట్‌లో భారీ కుదుపు భారత్ చేతిలో టెస్టు, వన్డే సిరీస్ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ జట్టు సెలెక్టర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య అధ్యక్షుడిగా ఉన్న సెలెక్షన్ కమిటీలో నలుగురు సభ్యులుండగా అందరూ తమ రాజీనామా పత్రాన్ని ఆదేశ క్రీడల మంత్రి దయసిరి జయశేఖరకి మంగళవారం పంపించారు. గత ఆదివారం పల్లెకెలె వేదికగా ముగిసిన మూడో వన్డేలో శ్రీలంక జట్టు ఓటమిని జీర్ణించుకోలేక అభిమానులు పెద్దఎత్తున స్టేడియంలో నిరసన తెలిపి మైదానంలోకి వాటర్ బాటిల్స్ విసురుతూ మ్యాచ్‌కి అంతరాయం కలిగించిన విషయం తెలిసిందే. అంతకు ముందు తొలివన్డే సమయంలో కూడా శ్రీలంక క్రికెటర్లు ప్రయాణిస్తున్న బస్సును అభిమానులు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈచర్యలు ఆటగాళ్ల భద్రతని ప్రశ్నించే విధంగా ఉందని లంక బోర్డు భద్రతపై హామీ ఇవ్వాలంటూ ఐసిసి కూడా ఘాటుగా లేఖ రాసింది. సుదీర్ఘ సిరీస్ మొదట్లోనే మూడు టెస్టుల క్లీన్‌స్వీప్‌కి గురైన శ్రీలంక ఐదు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే 3-0తో చేజార్చుకుంది. దీంతో ఇంటా,బయటా శ్రీలంక జట్టు ఆటతీరుపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. ఈ ఓటములకి నైతిక బాధ్యత వహిస్తూ సెలెక్టర్లు తప్పుకున్నారు.

పాకిస్థాన్ ఓపెనర్లపై నిషేధం వేటు?

లాహోర్: స్పాట్ ఫిక్సింగ్‌కి పాల్పడిన పాకిస్తాన్ సీనియర్ ఓపెనర్లు షర్జీల్ ఖాన్, ఖలీద్ లతీఫ్‌లపై నిషేధం వేటు దగ్గర్లో పడనుందా? అంటే అవుననే సమాధానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఐపిఎల్ తరహాలో పాక్ నిర్వహించే పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఈ ఇద్దరు ఓపెనర్లు స్పాట్ ఫిక్సింగ్‌కి పాల్పడినట్లు యాంటీ కరప్షన్ ట్రిబ్యునల్ తేల్చింది. అప్పట్లో దాదాపు ఐదు మంది ప్రధాన క్రికెటర్లపై ఆరోపణలు రాగా ప్రస్తుతం ఈ ఓపెనర్ల చుట్టూ భారీగా ఉచ్చు బిగిసింది. షర్జీల్ ఖాన్, ఖలీద్ లతీఫ్‌లపై నిషేధం వేటు తప్పదు. వారి భవితవ్యం త్వరలోనే తేలిపోతుంది. అని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. ఈ ఇద్దరు క్రికెటర్లకి కనీసం 2-5 ఏళ్లలోపు నిషేధం వేటు తప్పదని, దీంతో పాటు అదనంగా రూ.20లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని మాజీ జడ్జి ఒకరు వెల్లడించారు. టోర్నీ ఆరంభంలోనే ఫిక్సింగ్ పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో వేగంగా ఆధారాలు సేకరించిన పాక్ బోర్డు, వెంటనే ఈ ఇద్దరు క్రికెటర్లను దుబాయ్ నుంచి స్వదేశానికి పంపించేసింది.

యుఎస్ ఓపెన్ అదరగొట్టిన షరపోవా

లేచి నిలబడిన అభిమానులు



న్యూయార్క్: యుఎస్ ఓపెన్‌లో మాజీ ప్రపంచ నంబర్ వన్ క్రీడా కారిణి మరియా షరపోవా తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. డోపింగ్ టెస్టులో పట్టుబడి 15 నెలల పాటు నిషేదానికి గురైన అనంతరం తాను ఆడిన మేజర్ టోర్నీలో అదరగొట్టింది. యుఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లో రెండో సీడ్ సిమోనా హాలెప్‌ను ఓడించింది. మంగళవారం తెల్లవారుజామున సర్ ఆర్థర్ ఆపే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో షరపోవా ఆద్యంతం మెరుగైనఆటతీరును ప్రదర్శించింది. సుమారు 3గంటల పాటు సాగిన పోరులో మరియా షరపోవా 6-4, 4-6, 6-3 తేడాతో సిమోనా హాలెప్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ని 24వే మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ తీవ్ర ఒత్తిడికి లోనైన హాలెప్ మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. దీంతో మరియా షరపోవా గెలుపును నమోదు చేసుకుంది. ప్రస్తుతం షరపోవా ర్యాంక్ 146. అయితే వైల్డ్ కార్డ్ ద్వారా ఆమె మెయిన్ డ్రాలో చోటు సంపాదించింది. మ్యాచ్ అనంతరం షరపోవా మాట్లాడుతూ గెలవాలనే పట్టుదలతోనే బరిలోకి దిగానని అంచనాలకు మించి రాణించాననే ఆనందరం లభించిందని తెలిపింది. ఇదే యుఎస్ ఓపెన్‌ని 2006లో షరపోవా కైవసం చేసుకుంది. 2014 తర్వాత ఈ వేదికపై షరపోవా ఆడటంతో ఆమె మ్యాచ్‌ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున టెన్నిస్ అభిమానులు తరలివచ్చారు. షరపోవా విజయానంతరం ప్రేక్షకులు ఒక్కసారిగా లేచి నిలబడి చప్పట్లతో ఆమెకు అభినందనలు తెలిపారు. రెండో రౌండ్‌లో ప్రపంచ నంబర్ 59 ప్లేయర్ టిమి బాబోస్‌తో షరపోవా తలపడనుంది.

వరల్డ్ నంబర్ వన్ స్థానమే లక్ష్యం: పివి సింధు



మంగళవారం కోచ్ గోపిచంద్‌తో కలిసి రజత పతకాన్ని చూపిస్తున్న పివి.సింధు

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రజతం సాధించిన పివి.సింధు మంగళవారం నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా కోచ్ గోపిచంద్‌తో కలిసి గచ్చిబౌలిలోని పుల్లెల గోపిచంద్ బాడ్మింటన్ ఆకాడమీలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ఆమె పాల్గొంది. ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి.సింధు రజతం గెలుచుకున్న విషయం తెలిసిందే. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో అద్భుత ఆటతీరు కనబర్చినా జపాన్ క్రీడాకారిణి ఒకుహార చేతిలో ఓటమి పాలైంది. పోరాడి ఓడిన సింధు రజతం గెలుచుకోవడం పట్ల దేశ వ్యాప్తంగా అభి నందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం నగరానికి చేరుకున్న పివి.సింధు కోచ్ గోపిచంద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలువడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ ఛాంపి యన్‌షిప్‌లో తన ప్రదర్శన పట్ల సంత ృప్తిగా ఉన్నానని, వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకును సొంతం చేసుకోవడమే తన లక్ష్యమన్నారు. తన ఈప్రదర్శనకు కోచ్, తల్లిదండ్రుల క ృషి కారణమన్నారు. ఫైనల్ మ్యాచ్ చాలా కఠినంగా సాగిందని, హోరాహోరీగా సాగిన ఫైనల్‌పోరులో తృటిలో స్వర్ణాన్ని కోల్పోయానన్నారు. అయినా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తన ప్రదర్శన పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానని, ప్రేక్షకుల నుంచి లభించిన మద్దతు మరువలేనిదన్నారు. గతంలో కాంస్యం సాధించిన తాను ఈ సారి మరింత మెరుగైన ఫలితం సాధిం చాలని భావించానని, వరల్డ్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు ముందు ప్రాక్టీస్ కోసం మంచి సమయం లభించడం లాభించిందన్నారు.

సింధు స్వర్ణం గెలుస్తుంది: కోచ్ గోపిచంద్

ప్రపంచ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి.సింధు స్వర్ణం తప్పకుండా గెలు స్తుందని, ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయినా సింధు అద్భుతంగా ఆడిందన్నారు. సుదీర్ఘంగా సాగిన ఫైనల్ పోరులో సింధు గెలువాలని అందరూ ఎదురుచూశారని తెలిపారు. స్వర్ణం సాధించకపోయినా తన ఆటతీరుతో సింధు అందరినీ ఆకట్టుకుందన్నారు.

సింధు ఆడిన అత్యుత్తమ మ్యాచ్‌ల్లో బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఒకటని పేర్కొ న్నారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో రజతం సాధించిన సింధు, కాంస్యం సాధించిన సైనా నెహ్వాల్‌లతో పాటు శ్రీకాంత్ సైతం అద్భుతంగా రాణించి పతకం సమీపంలోకి వచ్చాడన్నారు. ప్రస్తుతం బాడ్మింటన్ క్రీడాకారులు సింధు, సైనా, శ్రీకాంత్, కశ్యాప్, సాయిప్రణీత్, ప్రణవ్‌లు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నారని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.